ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
20-5-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 110 పేజీలు: 12 వెల: 6.50

సింగపూర్‌లో మళ్లీ కరోనా ఉధృతి

సన్యాసులంతా బిజెపికి పనిచేస్తున్నారు: మమత

5లో

# సిట్ దర్యాప్తు ముమ్మరం

పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో అల్లర్లపై విస్తృతంగా విచారణలు

వివిధపార్టీల నేతలు, ప్రజలను ప్రశ్నించిన సిట్

ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొన్న నేతలు

అధికారుల నివేదికలు పరిశీలించి డిజిపికి పూర్తిస్థాయి నివేదిక ఇవ్వనున్న బ్రిజ్‌లాల్



ఆదివారం కూచివారిపల్లిలో విచారణ జరుపుతున్న సిట్ అధికారులు

**విజయవాడ మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన హింసాత్మక సంఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన సిట్ దర్యాప్తు కొనసాగుతోంది. తిరుపతి అనంతపురంలో, సిట్ బృందంలో దర్యాప్తుని ముమ్మరంచేసింది. ఆయా రాజకీయ పార్టీల నాయకులను ప్రత్యేకంగా విచారించింది. ఈ సందర్భంగా సిట్ బృందానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంట్లో పోలీస్ వ్యవహరించిన తీరుపై వైఎస్సార్సీ లీగల్ సెల్ నాయకులు ఫిర్యాదు చేశారు. నర్సారావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. >>2

## కారు, ఇల్లు కాల్చిందెవరో తెలుసా?

కూచివారిపల్లిలో సిట్ బృందం విచారణ

**చంద్రగిరి, మే 19 ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజున మీ గ్రామంలో ఏం జరిగిందో చెప్పండమ్మా అంటూ సిట్ బృందం అధికారి (డిఎస్పీ) రవిమనోహర్ ఆచ్చారి కూచివారిపల్లి గ్రామస్తులను అడిగారు. ఈ నెల 13 పోలింగ్ రోజు రాత్రి రామిరెడ్డిపల్లి పంచాయతీ, కూచివారిపల్లి గ్రామంలో చెలరేగిన అల్లర్లు,కారు, గృహ దహనా >>2



# భారీ వర్షాలు!

ఆవరించిన ఉపరితల ద్రోణి

40 నుంచి 50 కి.మీ వేగంతో గాలులు

దక్షిణ అండమాన్‌ను తాకిన నైరుతి పవనాలు

**విజయవాడ మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:** వాతావరణ శాఖ ఎపి ప్రజలకు చల్లని కబురు చెప్పింది. ఈ నెల 22న నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడుతుందని, మే 24 నాటికి అది బలపడి వాయుగుండంగా మారుతుందని, కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో ఉపరితల ద్రోణి ఆవరించి ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తనం తమిళనాడు ఉత్తర ప్రాంతం వరకు విస్తరించి ఉండగా, మే 23 వరకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణతోపాటు కోస్తాంధ్రలో కొన్నిచోట్ల భారీ నుంచి అతిభారీ >>2

అనవసర అజ్ఞాతం ఇంకెన్నాళ్లు?

3లో



## ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ
# ఆచూకీ గల్లంతు

ఆయన ఎక్కిన హెలికాప్టర్ అజర్‌బైజాన్ సరిహద్దుల్లో కూలిపోయిందని అనుమానం

**టెహ్రాన్,మే 19:** ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీంరైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ సంక్లిష్టపరిస్థితుల్లో ల్యాండ్ అయిందని ఇరాన్ ప్రభుత్వం ధృవీకరించింది. తూర్పు అజెర్‌బైజాన్‌ప్రాంతంలో ఒక డ్యామ్ ప్రారంభించేందుకు వెళ్లిన రైసీ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ వాతావరణం అధ్వాన్నంగా మారడంతో ఎక్కడో ఒకచోట క్లిష్టపరిస్థితుల్లో ల్యాండ్ అయిందని చెపుతున్నారు. కొందరు స్థానిక అధికారులయితే హెలికాప్టర్ క్రాష్‌ల్యాండింగ్ అంటే కూలిపోయిందని కూడా చెపుతున్నారు. కూలిందన్న వార్తలు ప్రభుత్వం అధికారికంగా ధృవీకరించడం లేదు. సహాయక బృందాలు సంఘటనాప్రాంతం జోల్ఫా ప్రాంతానికి వెళుతున్నాయని ఈదురు గాలులు, భారీ వర్షాల కారణంగా సహాయకబృందాలకు కొంత అంతరాయం కలుగుతున్నట్లు ఇరాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి అహ్మద్ వాహిది చెప్పారు. 63 ఏళ్ల రైసీ 2021లో రెండోసారి ఇరాన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. వచ్చీరావడం తోనే ఇరాన్‌లో నైతికవిలువలకు సంబంధించిన చట్టాలను మరింత కఠినంచేసారు. ప్రభుత్వ వ్యతిరేకనిరసనలపైనా, అణుచర్చలపైనా, ప్రపంచంలోని అగ్రరాజ్యాలపట్లకూడా ఇరాన్ పరంగా కఠిన వైఖరిని అవలతంభించారు. ఒకవిధంగా చెప్పాలంటే రైసీ ఇరాన్‌సుప్రీం నేత ఆయుతుల్లా ఖొమైనీ వారసుడని చెపుతారు. ఖొమైనీ మరణానంతరం లేదా ఆయన పదవినుంచి రాజీనామాచేస్తే వెంటనే రైసీ ఆ పదవిలోకి వెళతారన్న ప్రచారం బలంగా ఉంది. కాగా ఆదివారం ఉదయమే అజర్‌బైజాన్, ఇరాన్ దేశాలు సంయుక్తంగా నిర్మించిన ఒక డ్యామ్ ప్రారంభోత్సవం కోసం అద్యక్షుడు రైసీ హెలికాప్టర్‌లో ఆప్రాంతానికి వెళ్లారు. ఆయనతోపాటు ఇరాన్ విదేశాంగమంత్రి హోస్సేన్ అమిరాబ్దోల్లా హియన్, తూర్పు అజర్‌బైజాన్‌ప్రావిన్స్ గవర్నర్ ఇతర అధికారులు, బాడీగార్డులు ఉన్నారు. మరో రెండు హెలికాప్టర్లలో కొందరు మంత్రులు ఇతర ఉన్నతాధికారులు కూడా పయనిస్తున్నారు. కాగా ఈసంఘటన ఇరాన్ రాజధాని టెహ్రాన్‌కు వాయవ్యంగా 600 కిలోమీటర్ల దూరంలోని జోల్ఫా ప్రాంతం వద్ద జరిగిందని చెపుతున్నారు. ఆదివారం ఉదయమే రైసీ అజర్‌బైజాన్ అధ్యక్షుడు ఇల్‌హామ్ అలియేవ్‌తో కలిసి ఒక డ్యామ్‌ను ప్రారంభించేందుకువెళ్లారు. రెండుదేశాలు కలిసి ఆరాస్ నదిపై నిర్మించినమూడో వంతెన కావడం గమనార్హం. కూలినట్లుగా అనుమానాలు వ్యక్తం చేస్తున్న అధ్యక్షుడు ప్రయాణించిన హెలికాప్టర్ ఆచూకీ తెలుసుకునేందుకు సహాయక బృందంతో ప్రత్యేక హెలికాప్టర్ బయలుదేరింది. అయితే ఆప్రాంతంలో వాతావరణం అధ్వాన్నంగా మారడంతో ల్యాండింగ్‌కు వీలు చిక్కలేదు. రోడ్డు మార్గంలో అనేక ఎస్‌యువీలు అటవీప్రాంతంలోకి వెళ్లడాన్ని ఇరాన్ అధికారిక వార్తాసంస్థ ఇర్నా ధృవీకరించింది. అయితే రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి.

2023లోనే టెహ్రాన్‌లో ఉన్న అజర్‌బైజాన్ ఎంబసీపై దాడి సంఘటన తర్వాత సంబంధాలు క్షీణించాయి. దీనికితోడు అజర్‌బైజాన్ ఇజ్రాయిల్‌తో దౌత్యసంబంధాలు పెంపొందించుకోవడం ఇరాన్‌లోని షీతే సిద్ధాంతాలకు భిన్నంగా ఉండటంతో ఇరాన్‌కు ఈప్రాంతంలో అజర్‌బైజాన్‌శత్రుదేశంగా మారిపోయింది.

ఇరాన్ వైమానిక వ్యవస్థలో అనేకరకాల హెలికాప్టర్లు ఉన్నాయి. అయితే అంతర్జాతీయంగా ఇరాన్‌పై ఉన్న ఆంక్షల కారణంగా వాటి మరమ్మతులకు విడిభాగాలు లభించడంలేదు. ఇరాన్‌మిలిటరీ వైమానిక సంపద కూడా 1979కి ముందుకాలం నాటివి. ఇస్లామిక్ విప్లవానికి ముందు సమకూర్చుకున్నవి కావడంతో కొన్నింటికి కాలం చెల్లిపోవడం కూడా జరిగింది. కాలంచెల్లిన హెలికాప్టర్లనే వినియోగిస్తున్నట్లు అపవాదు >>2



## జగన్ రెండోసారి
# సిఎం ఖాయం
- సజ్జల రామకృష్ణా రెడ్డి

**విజయవాడ,మే19,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సిఎంగా జగన్ రెండో సారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు. అత్యధికశాతం ఓటింగ్ జరగడం, గ్రామీణ ప్రాంతాల్లో పోలింగ్ జరిగిన సరళిని బట్టి శాస్త్రీయంగా సిఎం జగన్ మా పార్టీ విజయాన్ని అంచనా వేసారన్నారు. ఆయన మాకు లభించే స్థానాలపైనా స్పెక్యులేషన్ కచ్చితంగా చేసారు. ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీతో పొత్తు చేసుకున్న జనసేన, బిజెపిలకు ఈ ఎన్నికల్లో గట్టిదెబ్బ తగులుందన్నారు. టిడిపికి విజయావకాశాలు లేనందువల్లనే మా పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడుతుందన్నారు.మా పార్టీ వారిని ఇబ్బంది పెట్టి తనకు అనుకూల మాధ్యమాల ద్వారా వాస్తవాలను తప్పుత్రోవపట్టిస్తుందన్నారు.అల్లర్లపై సిట్ వేసిన తరువాత,అందులో సభ్యులపై అభాండాలు వేస్తుందన్నారు. సిఎం జగన్ పేదల కోసం చేసిన కృషి ఫలితంగానే వారు ఉప్పెనలా ఓటు వేసేందుకు ముందుకు >>2

# నేడు ఐదో విడత

49 నియోజకవర్గాలలో పోలింగ్

బరిలో పలువురు కేంద్రమంత్రులు

రాయ్‌బరేలిలో రాహుల్ అమేథిలో స్మృతి ఇరానీ





**న్యూఢిల్లీ, మే 19:** సార్వత్రిక ఎన్నికల్లో ఐదోవిడత ఎన్నికలకు సర్వంసిద్ధం అయింది. ఎన్నికల యంత్రాంగం పూర్తిస్థాయి బందోబస్తుతో ఐదో విడత పోలింగ్ ఏర్పాట్లు పూర్తిచేసింది. ఎనిమిది రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం 49 నియోజకవర్గాల్లో ఐదో దశలో ఎన్నికలు జరుగుతున్నాయి. మొత్తం 695 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. 49 నియోజకవర్గాలకుగాను తొలుత 1586 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసారు. మే3వ తేదీతోనే నామినేషన్ల గడువు తీరిపోయింది. పరిశీలన అనంతరం మొత్తం 749 నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు అధికారులు తేల్చారు. మహారాష్ట్రలో 13 నియోజకవర్గాలకుగాను 512 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉత్తర ప్రదేశ్‌లో 14 నియోజకవర్గాలకుగాను 466 నామినేషన్లు వచ్చాయి.

జార్ఖండ్‌లోని ఛాత్రా స్థానానికి 69 నామినేషన్లు రాగా యుపిలోని లక్నో స్థానానికి 67 నామినేషన్లు అందాయి. సగటున ఒక్కో నియోజకవర్గంలో 14 మంది అభ్యర్థులుపోటీచేస్తున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. ఎన్నికలు జరుగుతున్న స్థానాల్లో బీహార్‌లో ఐదుస్థానాల్లో 80మంది, జమ్ము కాశ్మీర్‌లో ఒక్కస్థానంలో 22 మంది, జార్ఖండ్‌లోని మూడు సీట్లకుగాను 54 >>2

# అదుపులో శాంతిభద్రతలు

తాడిపత్రి కొత్త ఎస్పీ గౌతమి శాలిని



**అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా ఎస్పీగా చార్జ్ తీసుకున్న గౌతమిశాలిని తాడిపత్రి పట్టణానికి ఆదివారం వెళ్లారు. అనంతపురం రేంజ్ డిఐజి హిమాంసి కలిసి తాడిపత్రిలో జరిగిన సంఘటలపై అనంతపురం జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా స్థానిక పోలీస్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. తాడిపత్రి ప్రజలు శాంతియుతంగా ఉండాలన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. ఎవరైనా అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. ఎన్నికల కౌంటింగ్ తర్వాత జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తాడిపత్రిలో అల్లర్లు జరగకుండా ఉండేందుకు ఏపి ఎస్పీ ఫోర్స్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్, బిఎస్‌ఎఫ్ ఫోర్స్ అందుబాటులో న్నాయన్నారు. తాడిపత్రి అదనంగా ఫోర్సు రప్పించడం జరుగుతుందని ఎస్పీ తెలియ జేశారు.

# ఆరు వారాల్లో తేల్చండి..

ఎపి చెస్ అసోసియేషన్ గుర్తింపుపై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి చెస్ అసోసియేషన్‌కు అనుబంధ గుర్తింపు ఇచ్చే వ్యవహారంలో జాతీయ క్రీడల కోడ్ నిబంధనలకు లోబడి తగిన ఉత్తర్వులు జారీచేయాలని అఖిల భారత చదరంగ సమాఖ్య కార్యదర్శిని. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఎపి హైకోర్టు ఆదేశించింది. తమ అసోసియేషన్‌కు అనుబంధ గుర్తింపును రద్దు చేస్తూ అఖిల భారత చదరంగ సమాఖ్య తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఎపి చెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.సుమన్ హైకోర్టులో వ్యాజ్యం వేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు పిటిషనర్ వినతిని పరిగణనలోకి తీసుకొని గుర్తింపు విషయంలో తగిన ఉత్తర్వులు జారీచేయాలని ఆదేశించారు. అయినప్పటికి నిర్ణయం వెల్లడించకపోవడంపై న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం జారీచేసిన జాతీయ క్రీడల కోడ్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి రాష్ట్ర అసోసియేషన్‌కు అనుబంధ గుర్తింపు ఇవ్వాల్సిన చట్టబద్ధ బాధ్యత అఖిల భారత చదరంగ సమాఖ్యకు ఉందన్నారు. ఈ నేపథ్యంలో పిటిషనర్ వినతిని పరిగణనలోకి తీసుకొని ఆరు వారాల్లో తగిన ఉత్తర్వులు జారీచేయాలని స్పష్టం చేశారు.

# పోలీసులకు ఆహార కొరత!



తాడిపత్రిలో పహారా కాస్తున్న పోలీసు బలగాలు

తాడిపత్రికి భారీగా బలగాలను రప్పించిన అధికారులు

పోలీసు అధికారుల సస్పెన్షన్‌తో తీవ్రమైన సమస్య

**అనంతపురం, మే 19 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా తాడిపత్రిలో శాంతిభద్రతలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పోలీసులను ఉన్నతాధికారులు రంగంలోకి దింపారు. అడుగడుగునా పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బృందాలు డేగ కన్నుతో పరిశీలిస్తున్నాయి. అయితే ప్రత్యేక పోలీసు బృందాలు, ఇతర ప్రాంతం నుంచి బందోబస్తుకి వచ్చిన పోలీసులు ఆహారం దొరక్క, సరిగా సరఫరా చేయక అనేక తిప్పలు పడుతున్నట్లు తెలియవచ్చింది. తమ బాధను ఎవరికి చెప్పుకోలేక పోలీసులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యల వల్ల తాడిపత్రి డిఎస్పీ రంగయ్య పట్టణ సిఐ మురళీకృష్ణ సస్పెండ్ కావడంతో ఆహారం అందించేవారు ఇతర ప్రాంతాల నుంచి బందోబస్తుకు వచ్చిన పోలీస్ అధికారులు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. వైఎస్‌ఆర్‌సిపి, టిడిపి పార్టీలకు చెందిన నాయకులు కూడా తాడిపత్రి పట్టణంలో లేకపోవడంతో పోలీస్ సిబ్బందిని పరోక్షంగా ఆదుకునేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఈ పరిస్థితుల్లో తాడిపత్రిలో ఆహారం సహరైన వసతులు లేక ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు.

తాడిపత్రిలో ఎన్నికల తర్వాత జరిగిన అల్లర్లను అరికట్టుకునేందుకు రాయలసీమ జిల్లాల నుంచి పోలీసు అధికారులు సిబ్బందిని పెద్ద ఎత్తున రప్పించారు. వారితోపాటు తొమ్మిది కంపెనీల ఏపి ఎస్పీ ఫోర్స్ బిఎస్‌ఎఫ్ ఫోర్స్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు ఒక్కొక్క కంపెనీ చొప్పున తాడిపత్రికి వచ్చాయి. 2వేల మంది పోలీస్ సిబ్బంది తాడిపత్రిలో విధులు నిర్వహిస్తున్నారు. డిఎస్పీ గంగయ్య తాడిపత్రి టౌన్ సిఐ >>2

## 24లోగా రబీ పంట నష్టాన్ని లెక్కించండి

వ్యవసాయశాఖ ప్రత్యేక కమిషనర్ ఆదేశం

**విజయవాడ మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:** రబీ కరవు ప్రభావిత ప్రాంతాల్లో ఈ నెల 24లోగా పంటనష్టం గణన పూర్తి చేయాలని వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హరికిరణ్ రాజకీయ లబ్ధికి తావులేకుండా నష్టాన్ని లెక్కించాలని ఎన్నికల సంఘం ఆదేశించిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ మేరకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారులకు సూచించారు. రబిలో అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో 87 కరవు మండలాలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ మండలాల్లో 33% పైగా దెబ్బతిని, నష్టపోయిన వివరాలను పంటల వారీగా రూపొందించాలని, ఒక్కో రైతుకు అయిదెకరాలకు >>2

## కిర్గిజ్ భారతీయ
# విద్యార్థులు అప్రమత్తం

హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలి: సిఇఒ

**సచివాలయం. మే 19. ప్రభాతవార్త:** కిర్గిజ్‌స్తాన్ దేశంలోని ఒక ప్రాంతంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా భారతీయ పౌరులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే కిర్గిజ్‌స్తాన్‌లోని భారత రాయబార కార్యాలయం ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్ 0555710041 ను సంప్రదించాలని సూచిస్తూ భారత విదేశాంగశాఖ 18వ తేదీన మార్గదర్శకాలు జారీ చేసిందని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏపిఎన్ ఆర్టీఎస్ తెలిపారు. భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తుందన్నారు. విద్యార్థులు వసతి గృహాల్లోనే ఉండాలని.

భారత రాయబార కార్యాలయంతో నిత్యం అందుబాటులో ఉండాలని కేంద్ర ప్రభుత్వం సూచించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ ఏపిఎన్ఆర్టీఎస్ ఈ విషయాన్ని నిన్ననే అధికారిక వెబ్ సైట్ సామాజిక మాధ్యమాలైన ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్‌స్టా గ్రామ్‌లో పోస్ట్ చేసిందన్నారు. విదేశీ యాత్రలో ఉన్న సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏపీఎన్ఆర్టీఎస్ ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ గైడ్‌లైన్స్ అనుసరిస్తూ, పరిస్థితిని తెలుసుకుంటుందన్నారు. 18న నలుగురు తెలుగు విద్యార్థులు ఏపీఎన్ఆర్టీఎస్ హెల్ప్‌ను సంప్రదించారన్నారు. అల్లర్లు జరుగుతున్న ప్రదేశాల నుండి భారతీయ తెలుగు విద్యార్థులందరూ సురక్షిత ప్రదేశాలలో ఉన్నారని తెలిపారు. భారతీయ విద్యార్థులు మెడిసన్ చదవడానికి ఎక్కువ సంఖ్యలో కిర్గిజ్‌స్తాన్ వెళ్లారు. అందులో >>2



కారును తగులబెట్టిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న సిట్ అధికారులు

# కారు, ఇల్లు కాల్చిందెవరో తెలుసా?

>> లపై సిట్ బృందం అధికారులు ఆదివారం దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా కూచివారిపల్లె గ్రామంలో పంచాయతీ మాజీ సర్పంచ్ కుమారి, గ్రామస్తులు మాట్లాడుతూ పోలింగ్ రోజున మధ్యాహ్నం ఓ ప్రత్యేక ప్రతిభావంతుడిని తమ కుటుంబ సభ్యులు తోడుగా వెళ్ళి ఓటు వేసే క్రమంలో వైసిపి ఏజెంట్ నుండి అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిపారు. రాత్రి 8.45 గంటల ప్రాంతంలో తమ గ్రామానికి చెందిన మురళీధర్‌పై కొటాల చంద్రశేఖర్ రెడ్డి అనుచరులు పోలీసుల సమక్షంలోనే దాడిచేసి గాయపరిచినట్లు తెలిపారు. వ్యాపార పనుల నిమిత్తం బయట ప్రాంతంలో వున్న సర్పంచ్ కొటాల చంద్రశేఖర్ సుమారు 15 ఏళ్ళుగా పంచాయతీలో తమ గ్రామంలోనే వుంటున్నట్లు వివరించారు. అయితే రాజకీయ కారణాలతో తరచూ తమకు ఆయన వలన ఇబ్బం దులు వస్తుండేవన్నారు. అయినప్పటికీ సర్దుకు పోయామన్నారు. పోలింగ్ రోజున రాత్రి తమ గ్రామంలోకి పదుల సంఖ్యలో పెద్ద ఎత్తున గుర్తు తెలియని యువకులు, వ్యక్తులు చేతిలో కర్రలు తీసుకుని వచ్చి విచక్షణారహితంగా తమపై దాడులకు పాల్పడ్డారని అన్నారు. దీంతో వేసివేసిక తాము ఆత్మరక్షణకు ప్రతిదాడికి పాల్పడటంతో అంతా పారిపోయారన్నారు. రాత్రి వైఎస్సార్సీపీ ఎంఎల్ఏ అభ్యర్థి మోహిత్ రెడ్డి రావడంతో తమపై జరిగిన దాడులను ఆయనకు వివరించినట్లు తెలి పారు. ఈ క్రమంలో గ్రామానికి మరోవైపు పులివర్తి వినీల్ రావడం, మరో గంట సమయానికి పులివర్తి నాని వచ్చినట్లు తెలిపారు. అయితే అప్ప టికే తమ గ్రామంలో చోటుచేసుకున్న ఘర్షణలతో వైఎస్సార్సీపీ మూకలు, గ్రామస్తుల అరుపులు, కేక లతో పెద్ద సంఖ్యలో జనం గ్రామానికి చేరుకు న్నట్లు వివరించారు. పులివర్తి నాని సమస్యను సర్దుబాటు చేసేందుకు ప్రయత్నించారని అన్నారు.

గ్రామంలోకి పెద్ద సంఖ్యలో జనం చేరిపోవడంతో ఎవరు ఏం చేస్తున్నారో తెలుసుకునే పరిస్థితి లేక భయాందోళనకు గురై తాము ఇళ్లలోకి వెళ్లిపోయా మన్నారు. తమ గ్రామంలో టిడిపికి పనిచేసే యువకులపై తప్పుడు కేసులు పెట్టారని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వేసివేసిక కేసులతో పోలీసులకు భయపడి పారిపోయి ఎక్కడో దాక్కు న్నట్లు ఆయనకు వివరించారు. కారును గానీ, ఇంటికిగానీ ఎవరు నిప్పు పెట్టారో 2 వేల మందిలో ఎవరని చెప్పలేమని అన్నారు. గ్రామంలోని కొటాల చంద్రశేఖర్ రెడ్డి నివాసాన్ని పరిశీలించిన అధి కారులు దగ్ధ్గానికి గురయ్యారు. మెయిన్ రోడ్డులో కాకుండా కాస్త లోపలికి వున్న ఇంటిని ఎలా కాల్చారని అన్నారు. దీనికి సిట్ రామయ్య పెద్ద సంఖ్యలో వచ్చిన జనం పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లు వివరించారు. అనంతరం రామిరెడ్డిపల్లికి చేరుకున్న సిట్ అధికారులు గ్రామస్తులను విచారణ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సర్పంచ్‌గా కొటాల చంద్రశేఖర్ రెడ్డి, వద్దుజ దంప తులు పంచాయతీని అన్ని రకాలుగా అభివృద్ధి చేశా రన్నారు. గత ఎన్నికల సమయంలో వైఎస్సార్సీపీ నుండి టిడిపికి మారిన కొటాల చంద్రశేఖర్ రెడ్డి ఆ వెంటనే రెండు మూడు రోజుల్లో తిరిగి వైఎస్సార్సీపీ లోకి వచ్చేశారని అన్నారు. దీంతో వచ్చిన నుండి ఆయనపై టిడిపి వారు కక్ష పెంచుకున్నట్లు తెలిపారు. అనంతరం సిట్ అధికారి రవిమనోహర్ ఆచ్చారి విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇక్కడ జరిగిన సంఘటనలు, విచారణపద్దతులు, ఎఫ్ఐఆర్‌లు, కేసులపై విచారణ చేయడం జరిగిం దన్నారు. అయితే తాము నేరస్థలాలను పరిశీ లించి, అన్ని ప్రాంతాల నుండి దర్యాప్తు నిర్వహించి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు. వాటినినిశితంగా పరిశీలించి ఉన్నతాధికా రులు మాత్రమే క్లుప్తంగా చెప్పగలరని అన్నారు.

# సిట్ దర్యాప్తు ముమ్మరం

>> సంఘటనల స్థలాలకు వెళ్లి విచారించారు. సిట్ బృందం హింసాత్మక సంఘటనలపై ఆ రోజు రాత్రికి సిట్ కీలక అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నివేదికను అందిస్తుంది. ఆయన నివేదికను పూర్తి స్థాయిలో పరిశీలించి డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు అందజేస్తారు. తిరుపతి అనంతపురంలో, సిట్ బృందం దర్యాప్తుని ముమ్మరం చేసింది. ఆయా రాజకీయ పార్టీల నాయకులను ప్రత్యేకంగా విచారించింది. ఈ సందర్భంగా సిట్ బృందానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఇంట్లో పోలీస్ వ్యవహరించిన తీరుపై వైఎస్సార్సీపీ లీగల్ సెల్ నాయకులు ఫిర్యాదు చేశారు. నర్సారావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటనల స్థలాలకు వెళ్లి విచారించారు. సిట్ బృందం హింసాత్మక సంఘటనలపై ఆ రోజు రాత్రికి సిట్ కీలక అధికారి వినీత్ బ్రిజ్‌లాల్ నివేదికను అందిస్తుంది. ఆయన నివేదికను పూర్తి స్థాయిలో పరిశీలించి డిజిపి హరీష్ కుమార్ గుప్తాకు అం జేస్తారు. సిట్ పల్నాడులో రెండురోజులుగా నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆదివారం నరసరావు పేట పోలీసు స్టేషన్ కొందరు అనుమానితులు,

ఆరోపణలను ఎదుర్కొంటున్న వారిని విచారిం చింది. ఎసిబి అడిషనల్ ఎస్పీ సౌమ్యలత నేతృత్వంలో విచారణ నిర్వహిస్తున్న సందర్భంలో మంత్రి అంబటి రాంబాబు సిట్ బృందాన్ని కలిసి ఫిర్యాదు చేసారు. సత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలో పోలీసుల సహకారంతో తెలుగుదేశం కార్యకర్తలు దాడులు జరిపినట్లు ఆరోపించారు.ఇదే విషయాన్ని ఆయన సిట్‌కు కలిసిన తరువాత మీడియాకు వివరించారు.ఇక సిట్ అధికారులు పల్నాడులో జరిగిన అల్లర్లకు సంబంధించి వీడియోలను అధికారులు పరిశీలించారు.సిట్ అధికారులు కారంపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఘటనలపైన అక్కడి పోలీస్ స్టేషన్‌లోను దర్యాప్తు చేశారు. దాడులు,ఘర్షణలకు సంబంధించిన కేసుల రికార్డులను పరిశీలించారు. స్థానిక సిఐ నుంచి సిట్ డీఎస్పీ రామ్మూర్తి వివరాలను సేకరించారు.ఏపీలో పలు ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్లలోకి చొరబడి,ఇవిఎంలు ధ్వంసం చేసిన ఘటనలు చోటు చేసుకున్నాయి.8 పోలింగ్ స్టేషన్‌లో ఈ ఘటనలు చోటు చేసుకోగా ఇక్కడ ఇసి ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ ఇవిఎంలతో పోలింగ్ నిర్వహించారు.

# భారీ వర్షాలు!

>> వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఆంధ్ర, నైరుతి రుతుపవనాలపై వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. దక్షిణ అండమాన్ సముద్రంలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని వివరించింది. ఇవాళ నైరుతి రుతుపవనాలు బంగాళాఖాతంలోని అగ్నేయ ప్రాంతాల్లో విస్తరిస్తాయి. ఇవాళ నాటికి నైరుతి రుతుపవనాలు దక్షిణ అండమాన్ సముద్రం, అగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవుల్లోకి ప్రవేశించే అవకాశం ఉందని మరో నాలుగు రోజుల్లో నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఆ తర్వాత రెండు రోజుల్లో బలపడి మే 24 నాటికి తుపానుగా మారే అవకాశం ఉందని. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. కోస్తా ఆంధ్ర, తెలంగాణ జిల్లాల్లో పలు చోట్ల నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. రాయలసీమ, కోస్తా, యానాంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని చోట్ల ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సోమవారం 30,40 కి.మీ వేగంతో బలమైన గాలులు వీస్తాయి. కొన్ని చోట్ల తేలికపాటి నుంచి ఓ మోస్తరు

వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఉత్తర కోస్తా ఆంధ్ర, యానాంలో 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొంది. ఈ ఏడాది సకాలంలోనే రుతుపవనాలు... ముందుగానే వర్ష సూచన. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రైతులు, ప్రజలకు చల్లని కబురు చెప్పింది భారత వాతావరణ శాఖ. నైరుతి రుతుపవనాలు నాలుగు రోజులు ఆటూ ఇటూగా మే 31 నాటికి కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. ఆ తర్వాత భారతదేశ భూభాగమంతా విస్తరిస్తాయని భారత వాతావరణశాఖ విడుదల చేసిన తాజా ప్రకటనలో వెల్లడించింది. అయితే, నైరుతి రుతుపవనాలు మే 31న కేరళను తాకడం ముందస్తు కాదని, సాధారణ తేదీకి సమీపంగా ఉందని ఐఎండీ వెల్లడించింది. కాగా వ్యవసాయ ధారిత భారత ఆర్థిక వ్యవస్థకు నైరుతి రుతుపవ నాలు చాలా ముఖ్యమైనవి. నైరుతి రుతు పవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా నాలుగు నెలలపాటు వర్షాలు కురుస్తాయి. కాగా ఈ ఏడాది సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదవనుందని గత నెలలో ఐఎండీ అంచనా వేసింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1న దేశంలోకి ప్రవేశిస్తాయి. కేరళను తాకే ఆ తర్వాత దేశమంతా వ్యాపిస్తాయి. రుతుపవనాలు దేశవ్యాప్తంగా విస్తరించాలంటే దాదాపుగా నెల సమయం పడుతుంది.



మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి జయంతి సందర్భంగా చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఆచూకీ గల్లంతు

>> కూడా లేకపోలేదు. ఇదిలా ఉంటే 2021 అధ్యక్ష ఎన్నికల్లో విజేతగా నిలిచిన ఇబ్రహీం రైసీ అతితక్కువ మెజార్టీతో ఎన్నికయ్యారు. 1988 ఇరాన్ ఇరాక్ యుద్ధంలో వేలాది మంది రాజకీయ ఖైదీలనును సామూహిక మరణశిక్షలు అమలు చేసారని రైసీపై అమెరికా ఆంక్షలు ప్రకటించింది. ఇపుడు రైసీ హయాంలో ఇరాన్ ఆయుధాల స్థాయిలో అణువిల్లలను పెంపొందించుకుంటు న్నది. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఇరాన్ ఆయుధ సరఫరా కూడా చేస్తోంది. ఇజ్రాయిల్‌పై ఐటీవల డ్రోన్, క్షిపణుల దాడిని కూడా నిర్వహించింది. అంతేకాకుండా గాజాస్ట్రిప్‌లో పాలస్తీనాపై యుద్ధంచేస్తున్న ఇజ్రాయిల్‌ను ఇరాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. అంతేకాకుండా ఇరాన్‌వరంగా మధ్యప్రాచ్యంలోని సాయుధగ్రూపులకు, యెమెన్‌హౌతీ రెబెల్స్, లెబనాన్‌లోని హెజ్బొల్లా సాయుధ గ్రూపులకు ఆయుధాలు సరఫరాచేస్తున్నదన్న వాదనలతో అమెరికా ఇరాన్‌పై ఆంక్షలు ప్రకటించింది.

# విద్యార్థులు అప్రమత్తం

>> తెలుగు విద్యార్థులు కూడా ఉన్నారన్నారు. ఇప్పటి వరకు భారతీయ విద్యార్థులపై ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు నివేదిక లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రజలు, విద్యార్థులకు ఏపీఎన్ఆర్టీఎస్ 24 గంటల హెల్ప్ లైన్ నెంబర్లు 91863 2340678, 918500027678 మరియు కిర్గిజ్ స్థానంలోని భారత రాయబార కార్యాలయం హెల్ప్ లైన్ నంబర్0555710041 ను సంప్రదించాలన్నారు. ఏపీఎన్ఆర్టీఎస్ ఇమెయిల్స్ ద్వారా కూడా సంప్రదించగలరని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏపీఎన్ఆర్టీఎస్ ప్రకటనలో తెలిపారు.

# నేడు ఐదో విడత

>> మంది, లదాక్‌లో ఏకైక స్థానానికి ముగ్గురు, మహారాష్ట్రలో 264 మంది, ఒడిశాలో ఐదు సీట్లకు 40 మంది ఉత్తరప్రదేశ్‌లో 14 స్థానాలకుగాను 144 మంది, పశ్చిమబెంగాల్‌లో ఏడుస్థానాలకుగాను 88మంది పోటీలో ఉన్నారు. మొత్తం 49 స్థానాలకు 1586 నామినేషన్లు దాఖలుగా పరిశీలనలో 749 ఉన్నాయి. చివరకు ప్రస్తుతం పోటీలో ఉన్న అభ్యర్థులు 695 మంది మాత్రమే మిగిలారు. మహామహులు కొందరు ఐదోదశలో పోటీలో ఉన్నారు. కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ యుపిలోని లక్నోస్థానంనుంచి పోటీలో ఉంటే ఆయనపై సమాజ్‌వాదిపార్టీ రవిదాస్ మెహరో త్రాను అభ్యర్థిగా పోటీకి దింపింది. ప్రస్తుత లక్నో సెంట్రల్ స్థానంనుంచి ఎమ్మెల్యేగా రవిదాస్ ఉన్నారు. ఇక యుపిలోని రాయ్‌బరేలి స్థానం నుంచి ఎసిసిస మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ పోటీలో ఉంటే బిజెపి అభ్యర్థిగా దినేష్ ప్రతాప్ సింగ్‌ను పోటీకి నిలిపింది. అమేథీ నుంచి కేంద్ర మంత్రి స్మృతి ఇరానిని పోటీకి దించితే ఇక్కడే గాంధీ కుటుంబా నికి అత్యంత విధేయుడయిన కెఎల్‌శర్మను కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిపింది. ఇక బీహార్‌లోని హాజీపూర్‌స్థానంనుంచి చిరాగ్‌పాశ్వాన్ పోటీలో ఉన్నారు.

| | | | |
|---|---|---|---|
| SINGAM KUIL BLUE SUNDAY DrawDate on:19/05/24 | | ROSA DEAR SILVER SUNDAY DrawDate on:19/05/24 | |
| DAY - SINGAM SERIES Dr No:239 | DAY - KUIL SERIES Dr No:239 | DAY - ROSA SERIES Dr No:239 | DAY - DEAR SERIES Dr No:239 |
| 1st Prize Rs.100000/- 738823 | 1st Prize Rs.100000/- 959699 | 1st Prize Rs.100000/- 486938 | 1st Prize Rs.100000/- 823702 |
| 2nd Prize Rs.7000/- 37891 | 2nd Prize Rs.7000/- 48800 | 2nd Prize Rs.7000/- 84793 | 2nd Prize Rs.7000/- 57879 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10418 23257 31506 49594 58288 | 01222 07873 15453 27879 37336 | 25128 30982 39780 48738 63345 | 01770 16312 19163 21560 51738 |
| 74528 76654 83958 94013 98532 | 63576 84914 90035 90514 96745 | 78442 80250 86405 87674 94254 | 64340 65203 73483 78442 97969 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0300 0922 2396 3577 4217 4339 6181 | 0705 1008 1859 2877 5688 6718 7642 | 0028 0807 2283 3803 4088 6707 6791 | 0255 0484 1016 1649 1721 2019 2222 |
| 7036 7464 8781 | 7712 8412 9199 | 7625 8458 9388 | 6148 6790 8167 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1370 2557 3396 4022 4795 5511 5734 | 3353 3903 4314 5075 5264 5796 7241 | 0082 0473 0647 3300 3687 5573 5894 | 0353 1237 2501 4511 4917 5151 6208 |
| 6883 9482 9876 | 8826 9621 9854 | 7702 8793 8943 | 6677 6717 9943 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0079 1986 3243 4367 5662 8274 9239 | 0083 1976 3535 4867 5978 7291 8963 | 0012 0911 2487 4034 4945 6293 7856 | 0064 1319 2728 3814 6099 7094 8735 |
| 0150 2084 3356 4399 5723 8311 9260 | 0316 2003 3696 4885 6060 7370 8978 | 0093 0921 2559 4120 4957 6354 7990 | 0140 1407 2836 3947 6237 7212 8817 |
| 0164 2144 3518 4421 5796 8324 9384 | 0460 2185 3788 5024 6141 7429 9030 | 0241 0935 2754 4146 4982 6419 8028 | 0217 1409 2981 4138 6255 7419 8849 |
| 0191 2278 3533 4449 6132 8368 9407 | 0579 2502 4023 5163 6294 7568 9036 | 0285 0977 2829 4150 5064 6446 8383 | 0257 1425 2993 4504 6285 7452 9053 |
| 0427 2350 3570 4477 6489 8505 9429 | 0854 2529 4050 5208 6379 7671 9216 | 0424 1035 2951 4176 5065 6466 8686 | 0354 1445 3114 4619 6317 7521 9141 |
| 0477 2380 3737 4550 6503 8591 9443 | 0915 2578 4106 5216 6443 7757 9530 | 0487 1077 3415 4334 5113 6510 8805 | 0418 1447 3144 4769 6395 7639 9193 |
| 0542 2431 3741 4606 6844 8598 9682 | 0956 2658 4167 5237 6764 7880 9533 | 0546 1177 3436 4343 5145 6771 9055 | 0440 1471 3210 4984 6436 7650 9390 |
| 0792 2703 3790 4888 6860 8692 9703 | 0990 2865 4215 5275 6792 7993 9785 | 0624 1348 3458 4422 5159 6792 9488 | 0507 1598 3228 5014 6452 7722 9585 |
| 1472 2796 3900 4977 6993 9044 9944 | 1053 2958 4279 5290 6955 8053 9858 | 0631 1562 3468 4434 5334 6904 9661 | 0552 1978 3245 5247 6501 8036 9672 |
| 1613 2921 3976 5139 7217 9059 9945 | 1281 3003 4343 5535 6999 8077 9859 | 0646 1600 3496 4456 5376 6970 9716 | 0657 2058 3396 5362 6528 8069 9904 |
| 1616 2964 4166 5181 7248 9092 | 1312 3173 4347 5545 7000 8240 | 0684 2066 3556 4581 5378 6972 | 0968 2438 3535 5489 6565 8143 |
| 1680 3088 4299 5209 7546 9118 | 1471 3409 4383 5703 7006 8397 | 0760 2278 3601 4630 5472 7189 | 0999 2496 3685 5610 6631 8414 |
| 1744 3158 4301 5362 7700 9167 | 1795 3417 4612 5813 7014 8401 | 0814 2373 3857 4790 5892 7380 | 1212 2534 3695 5643 6638 8515 |
| 1766 3164 4342 5403 8041 9206 | 1856 3444 4677 5843 7090 8528 | 0902 2407 3873 4867 6061 7501 | 1217 2550 3743 5675 6676 8579 |
| 1824 3207 4358 5580 8163 9222 | 1939 3461 4754 5975 7268 8724 | 0908 2414 3986 4903 6081 7749 | 1287 2684 3759 5941 6774 8620 |
| THANGAM VAIRAM EFFORT SUNDAY DrawDate on:19/05/24 | | NALLANERAM MANI EFFORT SUNDAY DrawDate on:19/05/24 | |
| DAY - THANGAM SERIES Dr No:239 | DAY - VAIRAM SERIES Dr No:98 | DAY - NALLANERAM SERIES Dr No:239 | DAY - MANI SERIES Dr No:98 |
| 1st Prize Rs.100000/- 248211 | 1st Prize Rs.50000/- 351320 | 1st Prize Rs.50000/- 768177 | 1st Prize Rs.50000/- 173688 |
| 2nd Prize Rs.7000/- 81716 | 2nd Prize Rs.7000/- 78654 | 2nd Prize Rs.7000/- 71914 | 2nd Prize Rs.7000/- 39382 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14064 19144 27403 33438 44488 | 12915 16769 20777 21860 34423 | 08495 18642 22433 23372 27162 | 02186 05685 09678 24440 33433 |
| 47697 72531 90130 94566 99040 | 61512 70626 73483 80386 82826 | 31927 37386 63768 90099 96405 | 54278 81372 85332 88502 94474 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2913 3588 4356 5166 6305 6681 7617 | 0430 3697 5142 5147 5626 5809 6017 | 0568 1599 3328 4864 5807 6504 7406 | 0239 0631 0643 2900 4241 4661 5693 |
| 7948 9624 9895 | 6677 7438 9067 | 7818 9035 9816 | 6328 7246 8763 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0399 1158 3309 3836 5951 6998 7525 | 0835 1319 3275 3681 5469 5632 7101 | 1019 2439 6305 6441 6711 7880 8347 | 0953 1628 3345 5206 5527 5621 7164 |
| 9085 9601 9987 | 9461 9507 9964 | 9556 9567 9878 | 7738 8139 8330 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0092 2151 3403 4940 6339 8001 9184 | 0225 1275 3000 4109 5645 7269 8671 | 0433 2121 3367 4872 6350 7327 9177 | 0133 1495 2669 4401 5460 7180 9136 |
| 0149 2242 3516 5035 6542 8165 9241 | 0259 1292 3029 4353 5659 7380 8690 | 0751 2195 3606 4941 6447 7350 9223 | 0342 1541 2929 4446 5549 7289 9174 |
| 0615 2245 3724 5284 6693 8309 9358 | 0599 1307 3043 4618 5706 7450 8849 | 0841 2345 3622 4963 6480 7485 9370 | 0395 1623 3105 4479 5566 7328 9243 |
| 0737 2319 3763 5361 6868 8430 9371 | 0606 1367 3094 4641 5714 7515 8977 | 0978 2566 3858 5000 6525 7646 9383 | 0401 1928 3212 4506 5665 7705 9278 |
| 0983 2513 3807 5452 7019 8661 9430 | 0687 1802 3218 4647 6040 7572 9014 | 0979 2671 3928 5013 6593 7725 9401 | 0432 1970 3282 4716 5832 7713 9492 |
| 1015 2593 3818 5471 7106 8768 9658 | 0750 1904 3276 4695 6045 7785 9061 | 0983 2710 4158 5018 6615 7800 9510 | 0456 2000 3421 4740 6446 7903 9555 |
| 1116 2658 3825 5503 7127 8880 9659 | 0808 1925 3286 4707 6240 7920 9287 | 1038 2712 4195 5019 6626 7998 9801 | 0744 2022 3497 4753 6460 7962 9664 |
| 1247 2703 3945 5633 7202 8968 9788 | 0843 2074 3361 4883 6313 7970 9660 | 1080 2820 4202 5235 6630 8078 9903 | 0807 2025 3501 4864 6473 8067 9810 |
| 1335 2772 4052 5885 7337 8977 9956 | 0846 2191 3429 4956 6337 8208 9828 | 1299 2953 4301 5311 6685 8329 9935 | 0944 2056 3769 4871 6484 8123 9823 |
| 1406 2897 4083 5924 7362 8978 9992 | 0854 2204 3496 5229 6444 8240 9898 | 1545 2979 4332 5486 6800 8513 9961 | 1115 2302 3888 5044 6494 8161 9904 |
| 1486 3025 4155 6021 7409 8979 | 0965 2238 3846 5320 6455 8347 | 1562 3004 4341 5673 6926 8621 | 1133 2348 3977 5217 6530 8194 |
| 1573 3071 4321 6077 7520 9030 | 1001 2459 3879 5336 6520 8474 | 1637 3117 4376 5712 6991 8825 | 1145 2359 4152 5242 6544 8621 |
| 1865 3154 4332 6162 7798 9031 | 1026 2523 3983 5370 6721 8578 | 1909 3227 4528 5831 7184 8937 | 1351 2435 4179 5283 6801 8799 |
| 1873 3180 4348 6163 7890 9120 | 1192 2578 3987 5389 7202 8641 | 1968 3234 4568 5919 7190 9086 | 1355 2444 4195 5378 7052 8859 |
| 1998 3367 4581 6188 7983 9183 | 1248 2744 3988 5616 7246 8649 | 2021 3355 4754 6162 7244 9142 | 1363 2619 4308 5423 7116 8975 |
| KUMARAN VISHNU THUNDER SUNDAY DrawDate on:19/05/24 | | SWARNALAXMI LION RUBY SUNDAY DrawDate on:19/05/24 | |
| DAY - KUMARAN SERIES Dr No:239 | DAY - VISHNU SERIES Dr No:239 | SWARNALAXMI SERIES Dr No:239 | DAY - LION SERIES Dr No:98 |
| 1st Prize Rs.50000/- 477360 | 1st Prize Rs.50000/- 548594 | 1st Prize Rs.50000/- 728825 | 1st Prize Rs.50000/- 449203 |
| 2nd Prize Rs.7000/- 55341 | 2nd Prize Rs.7000/- 83919 | 2nd Prize Rs.7000/- 41134 | 2nd Prize Rs.7000/- 51323 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11305 14374 15589 19170 41817 | 09252 18882 31695 40640 42288 | 17698 17918 28445 39310 41599 | 16428 27523 27984 38213 38847 |
| 49321 65587 74454 89313 95493 | 51759 52865 63644 76645 90034 | 63287 74484 74670 96199 96777 | 49913 51926 62900 73342 84196 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0485 1024 2635 2666 2782 4396 5824 | 0737 0941 2145 2476 4366 4755 6753 | 0438 3036 3243 3263 3285 5787 6149 | 0739 0969 1657 2498 3606 3954 4532 |
| 7591 8975 9516 | 7129 8252 8400 | 6335 8043 9230 | 5217 7990 8653 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0726 1458 3239 4077 4122 4166 6076 | 0746 1086 2081 4162 4189 4582 4655 | 0052 2210 3572 3721 5412 6986 7785 | 2960 3102 6059 6102 6625 7110 8441 |
| 6105 7580 7626 | 7513 7557 9001 | 8514 8718 8940 | 8625 8905 8952 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0108 1789 3352 4923 6279 7286 8970 | 0033 1582 3123 4458 6042 7359 8304 | 0122 1602 2708 3898 6028 7966 9474 | 0008 1895 3094 4172 5646 7614 8949 |
| 0170 2067 3433 5032 6286 7323 9391 | 0044 1608 3166 4576 6229 7403 8408 | 0233 1617 3302 4013 6087 8038 9590 | 0119 2037 3108 4179 5804 7617 8997 |
| 0260 2114 3509 5111 6394 7368 9487 | 0200 1734 3207 4647 6293 7462 8523 | 0289 1641 3315 4020 6104 8206 9714 | 0142 2072 3165 4313 5918 7947 9246 |
| 0275 2126 3552 5288 6409 7744 9588 | 0257 1756 3272 4678 6319 7631 8636 | 0564 1642 3316 4093 6164 8233 9724 | 0315 2106 3300 4371 5985 7965 9285 |
| 0353 2263 3585 5321 6507 7791 9631 | 0273 2134 3347 4758 6377 7722 8883 | 0634 2044 3493 4211 6294 8238 9815 | 0503 2130 3419 4394 6097 7966 9387 |
| 0463 2347 3792 5454 6509 7897 9780 | 0474 2202 3403 4813 6539 7729 9161 | 0651 2234 3499 4213 6432 8250 9828 | 0550 2151 3444 4640 6292 8002 9484 |
| 0686 2703 3829 5494 6860 7931 9792 | 0516 2282 3489 4891 6628 7734 9162 | 0711 2263 3501 4293 6575 8391 9884 | 0692 2219 3496 4655 6322 8048 9532 |
| 0688 2838 3927 5517 6866 8107 9823 | 0628 2548 3491 5150 6656 7743 9850 | 1010 2269 3640 4397 6645 8497 9886 | 0961 2462 3552 4707 6791 8083 9662 |
| 0931 2940 4014 5657 6909 8116 9837 | 0854 2637 3692 5154 6677 7810 9852 | 1035 2322 3673 4582 6866 8590 9893 | 1028 2553 3624 4762 6917 8148 9826 |
| 0994 2963 4034 5659 6940 8223 9944 | 0907 2689 3695 5188 6680 7819 9974 | 1171 2376 3711 4639 7000 8657 9994 | 1036 2572 3776 4808 6952 8191 9914 |
| 1061 3197 4134 5852 6941 8519 | 1114 2751 4020 5253 6821 7858 | 1388 2387 3727 5173 7183 8690 | 1056 2634 3805 5354 7143 8426 |
| 1251 3214 4433 5859 7032 8678 | 1250 2817 4182 5366 6831 7913 | 1419 2420 3807 5202 7443 8698 | 1060 2745 3970 5389 7316 8439 |
| 1548 3344 4694 6035 7122 8716 | 1290 2819 4255 5401 6888 8048 | 1465 2446 3833 5256 7661 9017 | 1166 2770 3993 5524 7340 8485 |
| 1685 3347 4811 6096 7206 8724 | 1394 2872 4282 5493 7001 8154 | 1516 2472 3834 5385 7842 9334 | 1178 2977 4123 5614 7387 8583 |
| 1702 3351 4870 6153 7236 8872 | 1488 3063 4388 5809 7173 8203 | 1587 2505 3879 5852 7919 9335 | 1228 3054 4171 5627 7430 8880 |

# పోలీసులకు ఆహార కొరత!

>> మురళీకృష్ణపై ఎన్నికల అధికారులు సస్పెన్షన్‌వేటు వేయడంతో ఆ స్థానాల్లో ఇన్‌చార్జ్ లుగా ఇంత వరకు ఎవరిని నియమించలేదు. అధికారులు ఇరువురు సస్పెన్షన్ కాక మునుపు పట్టణ పోలీసుస్టేషన్‌లో వంట మనుషులు ఏర్పాటు చేసి సరైన సమయానికి ఆహారం అందించేవారు. ప్రస్తుతం వారు సస్పెండ్ కావడంతో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన అధికారులకు సిబ్బందికి ఆహారం ఇవ్వడంలో అధికారులు విఫలం అవుతున్నారు. తాడిపత్రి చుట్టుపక్కల ప్రాంతాలలో కొత్తవారు పట్టణంలోకి రాకుండా పోలీసులు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి బందోబస్తు ఏర్పాటు చేశారు. వారికి నీరు ఆహారం లేక పడుతున్న బాధలు వర్ణనాతీతం. మరొకవైపు అల్లర్లకు సంబంధించిన కేసులలో వైఎస్‌ఆర్‌సిపి, టిడిపి నాయకులు తమను అరెస్టు చేస్తారని ఉద్దేశ్యంతో తాడిపత్రి వదిలి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. కొంత మంది పోలీసు సిబ్బంది తమకు భోజనం పెట్టాలని ప్రజలను అడగడం చూపర్లను కలచివేస్తోంది. తాడిపత్రి ప్రాంతంలో శాంతి భద్రతలు అదుపు కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసు అధికారులు సిబ్బంది పడుతున్న అవస్థలను చూసి కొంతమంది ఆహారం అందిస్తున్నారు. తాడిపత్రిలో శాంతిబద్రతలు ఎప్పుడూ అదుపులోకి వస్తాయో తాము ఎప్పుడూ తమ ప్రాంతాలకు వెళ్తామా అని పోలీసు అధికారులు సిబ్బంది ఎదురుచూస్తున్నారు. ఆహారం కోసం ఇబ్బందులు పడుతున్నామని ఉన్నతాధికారులకు తెలిస్తే తమపై వేటు వేస్తారేమోనని కొంత మంది పోలీస్ సిబ్బంది తమ పేర్లు కానీ ఫోటులు కానీ చెప్పవద్దంటూ మీడియా ముందు వాపోయారు. ఉన్నతాధికారులు ఈ విషయంపై సీరియస్‌గా దృష్టి సారించి సిబ్బందికి ఆహార కొరత సౌకర్యాలు కల్పించాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# లెక్కించండి

>>మించకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అలా తయారు చేసిన జాబితాలను 25 నుంచి 27వ తేదీ వరకు రైతు భరోసా కేంద్రాల్లో సామాజిక తనిఖీకి ఉంచాలని, తుది జాబితాలను 31లోగా కలెక్టర్ల ద్వారా పంపాలని ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 20-05-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
ద్వాదశి మ.3.59
చిత్త పూర్తి
వర్జ్యం మ.12.05-1.51,
దు.మ.12.38-1.30
2) మ.3.14-4.06
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఊహించని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగా వుంటుంది. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కార మవుతాయి.

**కర్కాటకం :** ఉద్యోగులకు స్థాన చలనం వుంటుంది.బంధుమిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**సింహం :** స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ది పొందుతారు. బంధువుల ద్వారా శుభవార్తలు వింటారు.

**కన్య :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**తుల :** తొందరపాటు నిర్ణయాలు వద్దు. వ్యాపార లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**వృశ్చికం:** నూతన ఉద్యోగావకాశాలు కలిసి వస్తాయి. ఆస్తి వివాదాలు తీరి లబ్ది పొందుతారు.

**ధనుస్సు:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. వాహన సౌఖ్యం పొందుతారు.

**మకరం :**సన్నిహితులతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**కుంభం :** ఆరోగ్యం వాహనాల విషయంలో మెలకువ అవసరం. ఆర్థిక పరిస్థితి అనుకూలంగా వుంటుంది.

**మీనం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బస్సులో అగ్ని ప్రమాదం

## ప్రయాణికులు సురక్షితం

**రేణిగుంట, మే 19 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం వెదళ్ల చెరువు వద్ద ఆదివారం వేకువ జామున జాతీయ రహదారిపై మార్నింగ్ స్టార్ ప్రైవేటు టూరిస్టు ఎసి స్లీపర్ కోచ్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. డ్రైవర్ అప్రమత్తత వల్ల పెను ప్రమాదం తప్పింది. బస్సులోని 12 మంది ప్రయాణికులు సురక్షితంగా బయట పడ్డారు. బెంగళూరు నుంచి అనకాపల్లికి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు వెళుతుండగా బస్సు తిరుపతిదాటి రేణిగుంట మండలం వెదళ్ళచెరువు వద్ద వెనుక చక్రాలు బ్రేక్ డ్రమ్ములు పట్టేయడంతో ప్రమాదానికి గురైంది. విషయం గుర్తించిన డ్రైవర్ బస్సును ఆపి ప్రయాణికులను దింపివేశాడు. వెనుక చక్రం వద్ద వస్తున్న మంటలు ఆర్పే ప్రయత్నంలో బస్సు పూర్తిగా మంటలో చిక్కుకుని ఆహుతైంది. ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. ప్రాణం నష్టం జరగకపోయినా ప్రయాణికుల విలువైన వస్తువులు మంటల్లో కాలిబూడిద య్యాయి. రేణిగుంట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్ రెండోసారి సిఎం ఖాయం

>> వచ్చారన్నారు.సిఎం జగన్ ఈ ఎన్నికల్లో ఒక్కటే విజ్ఞప్తి చేసారు.తనపై విశ్వసనీయత ఉంటే, మీకు మంచి చేసానని అనుకుంటేనే ఓటు వేయమని అడిగారన్నారు. తనకు ప్రజలే ప్రచారకర్తలను,లబ్దిదారులే స్టార్ క్యాంపెనయిర్‌లని స్పష్టం చేసారన్నారు. అందుకే జనం తమ ప్రియతమ నాయకుడిని గెలిపించుకోవడానికి పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారని తెలిపారు. టిడిపి ఓటమి భయంతో సంది ప్రేలాపనలు చేస్తుందన్నారు.తమ ఎన్నికల ప్రణాళికను జనం విశ్వసించారన్నారు.నవరత్నాలు ప్లస్‌కు మంచి ఆదరణ ఉందన్నారు.చంద్రబాబు ఎన్నికల ప్రణాళిక ప్రజలన చేరలేదన్నారు.గెలుపుపై నమ్మకం లేనందునే రాష్ట్రంలో ఎన్డీఎ పక్షాలు నోరు మెదపటం లేదన్నారు.

మొదటి నుంచి ఎన్ని సీట్లయితే నిర్దేశిత లక్ష్యంగా పెట్టుకున్నామో ఆ దిశలో విజయాలు సాధిస్తామన్నారు. మహిళలు, వృద్ధులు అధికంగా పాల్గొన్న ఈ ఎన్నికల పోలింగ్‌లో తమ పార్టీ విజయం ఖాయమన్నారు. ఎన్నికలు అత్యంత ప్రశాంత వాతావరణంలో జరగడానికి ప్రభుత్వం ఎంతో శ్రద్దపెట్టిందన్నారు. అనేక చోట్లు టిడిపి కార్యకర్తలు తమ పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారన్నారు.ప్రజలు ఓటింగ్‌పై ముందుగానే నిర్ణయించుకున్నారన్నారు. దాదాపు మంగళవారం వేకువ జాము వరకు క్యూలైన్లల్లో నిలబడి ఓట్లు వేసారన్నారు.జగన్ వదులుకునే దిశలో ప్రజలు లేరన్నారు.అందుకే కసితో ఓట్లు వేసారన్నారు. మేము ప్రజలను నమ్ముకున్నాం, గెలుస్తున్నామన్నారు. గతంలో ఈ ట్రెండ్ ఎప్పుడు లేదని తెలిపారు.

ప్రజలు అసెంబ్లీ, పార్లమెంటు స్థానాల విషయంలో ఒకే రీతిలో స్పందించారన్నారు. సిఎం జగన్ విదేశీ పర్యటన అప్పటికప్పుడు తీసుకున్న నిర్ణయం కాదన్నారు.న్యాయస్థానం అనుమతి లభించిన తరువాతనే ఆయన లండన్ వెళ్లారన్నారు. ఆయన విదేశాలకు వెళ్లే సందర్భంలో విజయవాడ విమానాశ్రయంలో అనుమానస్పద పరిస్థితుల్లో పోలీసులు అదుపులోకి తీసుకున్న వ్యక్తి వివరాలు వారే వెల్లడిస్తారన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీకి ప్రజలు ఒకే విధమైన ఆదరణను చూపించారన్నారు.

20-5Pg3exHMNWJQE.qxd:20-5Pg3exHMNWJQE.qxd 1/1/02 5:56 AM Page 1



# ఫలితాలు వచ్చాక ముఖాలు దాచుకోవాల్సిందే..

## నారా లోకేష్ ట్వీట్లతో పప్పు అయ్యాడు

### రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



**తిరుపతి రూరల్, మే 19 ప్రభాతవార్త:** జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చాక మీ ముఖాలను ఎక్కడ దాచుకోవాలో చూసుకోండని నారా లోకేష్, దేవినేని ఉమాను ఉద్దేశించి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నారా లోకేష్, దేవినేని ఉమా తమపై కుట్ర పూరిత ఆరోపణలకు పాల్పడుతున్నట్లు దుయ్యబట్టారు. తాము విదేశాలకు పారిపోతున్నట్లు ట్వీట్లు చేయడం ద్వారా పప్పు లోకేష్ అయ్యాడంటూ ఎద్దేవా చేశారు. 2013 నుండి మాకు ఆఫ్రికాలో వ్యాపారాలు వున్నాయన్నారు. స్వర్ణమెటల్స్‌కు 100 వాహనాలు అవసరం కావడంతో మొదటి విడత 20 వాహనాలు పంపినట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడంతోనే మహిళల ఓటు శాతం పెరిగిందన్నారు. ఇదే విషయాన్ని ఐ ప్యాక్ టీమ్ వెళ్ళడించినట్లు గుర్తు చేశారు. ఇరిగేషన్ మంత్రిగా పనిచేసి కనీసం ఎంఎల్‌ఏ టిక్కెట్ తెచ్చుకోలేకపోయావంటూ దేవినేని ఉమాను ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఒత్తిడి వల్లనే రాష్ట్రంలో ఘర్షణలు చోటుచేసుకుంటున్నట్లు ఆరోపించారు. వైసిపి గత మెజార్టీని మించి ఘనవిజయం సాధించబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. తాము వ్యాపారాలు చేస్తూ రాజకీయాల్లోకి వచ్చామన్నారు. విద్యార్ధి దశ నుండే చంద్రబాబుకు పోటీగా వున్నట్లు తెలిపారు.

# అనవసర అజ్ఞాతం ఇంకెన్నాళ్లు?

## సొంతింటికి వెళ్లలేని నాయకులు, కార్యకర్తలు

### సిట్ ఏర్పాటుతో సమగ్ర దర్యాప్తు

**తాడిపత్రి, మే 19, ప్రభాతవార్త:** పోలింగ్ ముగిసిన అనంతరం తాడిపత్రిలో చెలరేగిన అల్లర్లతో సంబంధం లేని కుటుంబాలు కూడా భయం భయంగా కాలం వెల్లదీస్తున్నాయి. కళాశాల మైదానానికి అల్లరిమూకలు చేరుకోవడానికి తగినంత సమయమున్నప్పటికీ దాడులు అడ్డుకోవడంలో పోలీసుశాఖ అభాసుపాలైంది. ఆలస్యంగా అప్రమత్తమైనప్పటికీ బాధితులనే లక్ష్యంగా చేసుకొని ప్రత్యేక పోలీసుల సాయంతో దాడులు చేయడం ఆశాఖ ప్రతిష్టను మరింత దిగజార్చింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**:సొంతింటికి వెళ్లలేని నాయకులు, కార్యకర్తలు..!** తాడిపత్రిలో చోటుచేసుకున్న అల్లర్లను నియంత్రించడంలో విఫలమైన పోలీసులు కేసులు నమోదు చేసి అమాయకులను కూడా ఇబ్బందులకు గురిచేస్తుండటంతో ప్రధాన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తమ కుటుంబాలకు దూరంగా గడపాల్సి వస్తోంది. ఆ రోజు జరిగిన అల్లర్లలో పాల్గొన్న వారిని లక్ష్యంగా చేసుకొని పోలీసులు అరెస్టుల వేట సాగిస్తే ఎలాంటి ఇబ్బంది లేదు కాని అల్లర్లలో పాల్గొనని రాజకీయ పార్టీలకు చెందిన మండల, గ్రామ స్థాయి నాయకులను, సీనియర్ కార్యకర్తలను, అనుచరులను అరెస్టు చేస్తున్నారనే భయంతో వారు సొంతిళ్లకు కూడా వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. అల్లర్లతో సంబంధం లేని యాడికి మండల నాయకులిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడంతో నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తల్లో ఆందోళన మొదలైంది. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా నాయకులు, కార్యకర్తలు లేని పల్లెలే కనిపిస్తున్నాయి. గోవా, షిర్డీ, హైదరాబాద్, శ్రీశైలం వంటి సుదూర ప్రాంతాల్లోనూ గ్రామాలకు సమీపంలోని గుట్టల్లో, పుట్టల్లో, తోటల్లోనూ తలదాచుకుంటూబిక్కుబిక్కుమని కాలం వెళ్లదీస్తున్నారు.



అల్లరిమూకల ఆగడానికి వేదికగా మారిన కళాశాల మైదానం

**పోలీసు అధికారుల తీరుపై వెల్లువెత్తిన విమర్శలు** ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో విఫలమైన అధికారులను సస్పెండ్ చేసిన ఎన్నికల సంఘం సమగ్ర దర్యాప్తుకు ఆదేశించింది. తాడిపత్రి ఘటనకు సంబంధించి ఇప్పటికే ఎస్పీ అమిత్ బర్దర్, డీఎస్పీ గంగయ్య, సీఐ మురళీ కృష్ణలను సస్పెండ్ చేసిన విషయం విదితేమ. సిట్ దర్యాప్తుతో ఇం కా ఎవరిపైనైనా వేటు పడనుందా అని అధికారుల్లో కలవరం మొదలైంది. ఏఎస్పీ రామకృష్ణ ఏకపక్షంగా జేసీ ప్రభాకర్‌రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, అల్లర్ల అనంతరం పోలీసులు తన ఇంటిలోకి ప్రవేశించి నానా భీభత్సం సృష్టించారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో సిట్ దీన్ని పరిగణలోకి తీసుకుంటుందా అనే మీమాంస వ్యక్తమవుతోంది. రాజంపేట నుంచి వచ్చి జేసీ ఇంటిలో పనిమనిషి కిరణ్‌ను గాయపరచినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న డీఎస్పీ చైతన్యపై కూడా చర్యలుంటాయా అనే చర్చసాగుతోంది. ఎమ్మెల్యే ఇంటిలో పోలీసుల దుశ్చర్యలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో వీటన్నింటికీ కారణమైన ఏఎస్పీపై చర్యలు తీసుకునేంతవరకు న్యాయ పోరాటం చేస్తామని కేతిరెడ్డి పెద్దారెడ్డితో పాటు కుటుంబసభ్యులు, ఆపార్టీలీగల్‌సెల్ అంటున్నారు.

**రాగితోటపాలెమే రచ్చకు కారణం:** తాడిపత్రి పట్టణంలోని రాగితోటపాలెంలో వైకాపా ఏజెంటుగా కూర్చున్న సంజీవ అనే వ్యక్తి తోపుడు బండిని, ఇంటి తలుపులను స్థానిక తెదేపా నాయకుల అనుచరులు ధ్వంసం చేయడంతో రచ్చకు దారితీసింది. తనకు జరిగిన అన్యాయాన్ని ఎమ్మెల్యేకు తెలపడం, దీంతో పరామర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి స్థానిక తెదేపా నాయకుడు సూర్యమునిని మందలిస్తుండగానే ఇరు పార్టీల అనుచరులు రాళ్లు రువ్వుకోవడంతో గొడవ మొదలైంది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి, తెదేపా నాయకులు కాకర్ల రంగనాథ్, జగదీశ్వరరెడ్డి తదితరులు తమ అనుచరులతో సూర్యమునికి మద్దతుగా ఎమ్మెల్యే ఇంటిపైకి దాడికి తెగబడ్డారు. దీంతో పరిస్థితి రణరంగంగా మారింది. రెండు గంటలకు పైగా రాళ్లదాడులు, బాణాసంచాపేలుళ్లతో కళాశాల మైదానం బాహుబలిలో యుద్ధరంగంలా తయారైనా పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించినట్లైంది. ఎస్పీ సైతం అటు ఇటు తిరగడంమినహా ఏమీ చేయలేని నిస్సహాయతలో పడిపోయాడు. ఈఘటనలో స్థానిక అల్లరి మూకలతోపాటు తెలంగాణాకు చెందిన మూకలుకూడా పాలుపంచుకున్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. వీటన్నింటిపై సిట్ సమగ్ర దర్యాప్తు జరిపి తగిన నివేదిక సమర్పించాల్సి ఉంటుంది.

# పెళ్లి కొడుకుగా ముస్తాబై కోనకు వెళ్లిన పెనుశిల లక్ష్మీనృసింహుడు

## గొల్లబోయిన స్వామికి తొలిదర్శనమిచ్చిన శ్రీవారు

### ఇంటి అల్లుడికి నైవేద్యాలు సమర్పించిన గిరిజనులు

**పెంచలకోన(రాపూరు), మే 19 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహా స్వామి వారు బ్రహ్మోత్సవాలకు పెళ్లికొడుకుగా ముస్తాబై ఉభయ దేవేరులతో కలసి పెంచలకోన క్షేత్రానికి ఆదివారం గోనుపల్లి నుండి బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా గోనుపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామంలోనుండి బ్రహ్మోత్సవాలకు పల్లకిలో బోయిల మోతల మధ్య కాలినడకను కోనకు బయలుదేరుతున్న స్వామి వారికి గ్రామస్తులు పెద్ద ఎత్తున వారి నివాసాల ముందు పందిళ్లు ఏర్పాటు చేసి స్వాగతం పలికి స్వామి వారికి మొక్కులు చెల్లించారు. స్వామివారు గిరిజన కాలనీ వద్దకు రాగానే గిరిజనులు ఇంటి అల్లుడైన పెంచలస్వామికి గిరిజన సాంప్రదాయం ప్రకారం పుట్టతేనే, ఇంజేటి గడ్డ, ఇతర దుంపలు, ఆరినార మొల తాడు వంటి వాటిని నైవేద్యంగా సమర్పించారు. గోనుపల్లిలోని ఆలయం నుండి బయలు దేరిన స్వామి వారు గ్రామ శివార్లలో వున్న గొల్లబోయిన స్వామి వారి ఆలయం వద్దకు చేరుకోని గొల్లబోయిన స్వామికి తొలిదర్శనమిచ్చారు. ఈ సందర్భంగా గొల్లబోయిన స్వామి ఆలయంలో అర్చక స్వాములు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి సుమారు 5 కిలోమీటర్ల దూరం వరకు బోయిలు స్వామి వారిని పల్లకిలో మోస్తూ నమో పెంచలనారసింహా అంటూ పెంచలస్వామి నామ స్మరణ చేస్తూ పెంచలకోనకు తీసుకువెళ్లారు. కోన ముఖ ధ్వారం వద్దకు రాగానే ఆర్చక స్వాములు స్వామి వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. మద్యాహ్నం 12 గంటలకు స్వామి వారి ఉత్సవ మూర్తులకు పాలు, పండ్లు, తేనే, పెరుగు, నెయ్యి, పంచదార, పలు రకాలైన పండ్ల రసాలు, సుగంధ ద్రవ్యాలతో స్నపన తిరుమంజనం(అభిషేకం), నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పూల అలంకరణ, పట్టు వస్త్రాలను ఆలయ మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, అనిత దంపతులతో పాటు జిల్లా సెంట్రల్ బ్యాంక్ మాజీ ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, సంపూర్ణమ్మ, తానంచర్ల గ్రామానికి చెందిన డాక్టర్ చెన్ను క్రిష్ణ కిశోర్ రెడ్డి, శిల్పా చైతన్య, చెన్ను అశోక్ రెడ్డి, మాళవిక, రాపూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు చెన్ను బాస్కర రెడ్డి, వెంకటరత్నమ్మ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ జె.విజయ సాగర్ బాబు, ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, ఆలయ సిబ్బంది, రాపూరు సిఐ యం.సుబ్రమణ్యం, ఎస్ఐ మాల్యాద్రీలు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.





# భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీకాళహస్తీశ్వరాలయం



శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ

**శ్రీకాళహస్తి, మే 19 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం మూడు రోజుల నుంచి భక్తులతో కిట కిట లాడుతుంది. వేసవి సెలవులు ప్రకటించిన తరువాత ఆలయానికి భక్తులు సునామిలా తరలి రావటం ఈ వారమే. ఈ నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం నుంచి సునామిలా వచ్చిన భక్తులతో పట్టణం కిట కిట లాడింది. సోమవారం ఉదయం స్వామి అమ్మవార్ల అభిషేకాలకు 90 మంది హాజరయ్యారు. సాధారణంగా ఇక్కడి ఆలయంలో అభిషేకాలకు పది మందిని మాత్రమే అనుమతించాలి. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా వచ్చిన భక్తులను సంతృప్తి పరచుటకు పాలకులు అధికారులు చొరవ చూపుతున్నారు. ఈ నేపథ్యంలో వచ్చిన భక్తులకు స్వామి అమ్మవార్ల అభిషేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలు 5 వేలు దాటాయంటే ఇక రద్దీ అర్థమౌతుంది.

**ఛైర్మెన్, ఇఓ వ్యక్తిగత పర్యవేక్షణ:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీని ముందుగానే గుర్తించిన ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ఇఓ ఎస్ వి నాగేశ్వరరావు సమీక్షించుకున్నారు. విమర్శలు, ఆరోపణలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం పొద్దుపొడవక ముందే ఇద్దరు క్యూలైన్ల వద్ద దర్శనం ఇచ్చారు. క్యూలైన్లలోభక్తులు ఇబ్బంది పడకుండా కంచుగడప వద్ద నిల్చోని క్రమబద్దీకరించారు. ముఖ్యంగా ఆయన కంచుగడప వద్ద నిల్చోని 'దళారుల ఆట కట్టించారని' చెప్పవచ్చు. ఇఓ అక్కడ నిలబడటంతో సెక్యూరిటి, హోంగార్డులు ధైర్యంగా దళారులను ప్రవేశం చకుండా విధులు నిర్వహించారు.

**వేసవి సెలవులతో పెరిగిన రద్దీ:** రాష్ట్రంలో వేసవి సెలవులు రావటం, పరీక్షా ఫలితాలు వెలువడటం, కర్నాటకలో ఎన్నికల సందడి, తమిళనాడు నుంచి వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ భారత దేశం నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా భక్తులు సునామిలా వచ్చారు. అయితే క్యూలైన్లలోకి వచ్చిన వారు నిరాశ పడకుండా ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పసి బిడ్డలకు పాలు, వృద్దులు, మధ్యవయస్కులకు మజ్జిగ అందించారు. అంతేకాక వృద్దులు, గర్భిణీ మహిళలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఆ క్యూలైన్ నుంచి అనుమతించారు. శీఘ్ర దర్శనం జరిపించి ప్రశంసలందుకున్నారు. అలాగే ఆలయ సిబ్బంది సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్‌ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు, ఎస్‌పిఎస్ సిబ్బంది, సెక్యూరిటి సిబ్బంది సహకరించారు.

# లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

## ఇద్దరు ప్రయాణికులు మృతి ,పలువురికి గాయాలు

**బుచ్చి (నెల్లూరు)మే 19 ప్రభాతవార్త:** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని దామరమడుగు సమీపంలో పెట్రోల్ బంకు ఎదురుగా ఆగివున్న లారీని కనిగిరి డిపో ఆర్టీసి బస్సు ఢీకొంది. ఈ సంఘటనలో ఇద్దరు మృతి చెందగా పలువురుకి గాయాలు అయ్యాయి. కనిగిరి నుండి చెన్నై వెళుతున్న ఆర్టీసి బస్సు పంచిరై ఆగివున్న లారీని వెనుకవైపు నుండి ఢీకొంది. ఈదుర్ఘటనలో మరియమ్మ (46), గన్నవరం ప్రకాశం జిల్లా, అలాగే మేవరపు డేవిడ్ (50) కంకణంపాడు గ్రామం వెలిగొండ్ల మండలం ప్రకాశం జిల్లా వారుగా పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. సమాచారం అందినవెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వైద్యశాలకు తరలించారు. ఈ సంఘటనలో మరో పది మందికి గాయాలు అయినట్లు తెలిపారు. పోలీసులు వెంటనే క్రైన్ తెపించి లారీని ఢీకొన్న బస్సును విడదీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సంఘటన జరిగిన ప్రాంతంలో గతంలో కూడా అనేక యాక్సిడెంటెంట్లు జరిగాయి. ఇకనైనా అధికారులు స్పందించి ఆప్రాంతంలో బోర్డులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా వుంది.



# అనుమానాస్పద స్థితిలో మూడు మృతదేహాలు లభ్యం

**కర్నూలు రూరల్, మే 19, ప్రభాతవార్త:** కర్నూలు మండలంలోని గార్గేయపురం సమీపాన ఉన్న నగరవనం వెళ్ళే దారిలో గార్గేయపురం చెరువులో ఇద్దరి మహిళ మృతదేహాలు ఆదివారం ఉదయం పదిగంటల సమయంలో నీటిలో బోర్లపడి తేలుతూ కనిపించాయి. ఈ ప్రదేశానికి మరి కొంత దూరంలో దర్గదగ్గర నిర్మాణంలో ఉన్న షాదిఖానా పరిసర ప్రాంతంలో మరో మహిళా మృతదేహం కనిపించింధి. స్థానికుల గ్రామ రెవెన్యూ సహాయకుల సమాచారం అందుకున్న తాలుకా అర్బన్ పోలీసు స్టేషన్ సి.ఐ.కిరణ్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. కర్నూలు డి.ఐ.జి.విజయరామరావు, ఎస్పీ కృష్ణకాంత్ సంఘటనా స్థలానికి చేరుకొని, డాగ్ స్క్వాడ్‌క్లూస్ టీం అధికారులతో మాట్లాడారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతు చెరువులో లభ్యమైన మృతదేహాలకు దర్గాప్రాంతంలో లభ్యమైన మృతదేహాలకు పోష్టుమార్టం పూర్తి అయిన తరు వాత డాక్టర్లు ఇచ్చే సూచనల ద్వారా వీరు నీటిలో ప్రమాదవశాత్తు పడి చనిపోయారా లేక ఎవరైన హత్య చేశారా అనే కోణంలో విచారిస్తామని ఆయన తెలిపారు. పక్కనున్న నంద్యాల జిల్లా పోలీసుశాఖకు కూడా సమాచారం ఇచ్చామన్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌తో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని ఈ మృతదేహాలపైన ఉన్న అనేక సందేహాలను త్వరలోనే కనిపెడతామని ఆయన తెలిపారు.



మీడియాతో మట్లాడుతున్న డిఐజి విజయరామరావు

## తిరుమల సమాచారం



# గరుడవాహనంపై వరుడుగా వెంకన్న వేంచేపు

## కన్నులపండువగా ముగిసిన పద్మావతి పరిణయం

**తిరుమల, మే 19 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీమహావిష్ణువు కలియుగంలో వేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించిన తొలిరోజుల్లో నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన ఘట్టం నేటికీ తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు నిర్వహిస్తున్నారు. మూడురోజులు పాటు జరిగే ఈ పరిణయోత్సవాలు ఆదివారం సాయంత్రం కన్నులపండువగా ముగిశాయి. చివరిరోజు ఆదివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న మలయప్పస్వామి గరుడవాహనం అధిరోహించగా, శ్రీదేవిభూదేవి పల్లకీపై మరోవైపు నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికపైకి మంగళవాయిద్యాల నడుమ వేంచేపుచేశారు. కల్యాణవేదిక వద్ద ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల, పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చారు. ఆగమోక్తంగా కల్యాణఘట్టాన్ని జరిపించారు. కొలువు, ఎదురుకోలు, పూలబంతులాట ,నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపించడంతో భక్తులు కన్నులపండువగా వీక్షించి ముగ్ధులయ్యారు. అన్నమాచార్య కళాకారులు ఆలపించిన సంకీర్తనలు భక్తులను ఆకట్టుకున్నాయి. అక్కడ నుండి మంగళవాయిద్యాల నడుమ స్వామిఅమ్మవార్లు తిరిగి ఆలయానికి చేరుకోవడంతో పరిణయోత్సవాలు ముగిశాయి. పరిణయోత్సవ మండపాన్ని వివిధ రుచుల ఫలాలు, సువాసనలు వెదజల్లే రంగు రంగుల పుష్పాలతో అలంకరించి, శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



# క్యూలైన్లలోనే దేవుడు కనిపిస్తున్నాడు!

## వేసవిసెలవులతో వెంకన్న దర్శనానికి 30గంటలు

**తిరుమల, మే 19 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవిసెలవులు కొనసాగుతుండటం..వరుసగా రెండు రోజులు సెలవులు కావడంతో సెలవుల్లో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. భారీగా భక్తులు తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాలు, మహారాష్టనుండి తరలిరావడంతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూకాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. ఆలయం వెలుపల క్యూలైన్లు మూడు కిలోమీటర్లు వరకు ఆక్టోపస్ భవనం చేరాయి. దీంతో వెంకన్న సాధారణ సర్వదర్శనానికి (ఎలాంటి దర్శన టోకెన్లు, టిక్కెట్లు లేనివారికి) 30గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 12గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఎనిమిది గంటలు సమయం కేటాయిస్తున్నారు. పెరిగిన విపరీత రద్దీతో తిరుమలలో జోరువానను కూడా భక్తులు ఖాతరుచేయలేదు. గత మూడురోజుల నుండి తిరుమలలో విపరీతంగా భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం ఉదయానికి కొండ కిటకిటలాడుతోంది.

టిటిడి అధికారులు భక్తుల రద్దీకి తగ్గట్లు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు సిద్ధంచేసి శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 55వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.



# రాష్ట్రాన్ని వైఎస్సార్సీ నిర్వీర్యం చేసింది

## జగన్ సిఎం కావాలని దేవుడిని వేడుకున్నా..

### జగన్ మేనమామ రవీంద్రనాథ్‌రెడ్డి తిరుమలలో విరుద్ధ ప్రకటనలు

**తిరుమల, మే 19 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని వైసిపి నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యానించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మేనమామ ,కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి వెనువెంటనే మళ్ళీ జగన్ సిఎం కావాలని దేవుడ్ని వేడుకున్నానని తెలిపారు. రాష్ట్రంసుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా పడాలని కోరుకున్నానన్నారు. రైతులు, కార్మికులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. వైసిపికి 175 సీట్లు వస్తాయని, జగన్ పార్టీకి సైలెంట్ ఓటింగ్ ఉందని తెలిపారు. జూన్ 4వతేదీ మధ్యాహ్నం నుండి ఫలితాలు తెలుస్తాయన్న ఆయన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అంతగా ప్రభావం చూపించకపోవచ్చని అన్నారు. వైసిపి అధికారంలోకి వస్తుందని, కడప ఎంపిగీ అవినాష్‌రెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

కడప ఎంపిగా రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల పోటీ చేశారని, ఇంకెవరూ నిలబడ్డ గెలవలేరని చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రాన్ని అధోగతిపాలుచేసిందని విమర్శించారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి వచ్చిన ఆయన విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు శ్రీవారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కేంద్రం, ఎపిలో ప్రభుత్వం మారే అవకాశం: సిపిఐ నేత నారాయణ

**విజయవాడ మే 19, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రం, ఏపీలో ప్రభుత్వం మారే అవకాశం ఉందని సీపీఐ నేత నారాయణ అన్నారు. ఎన్డీయేకు 400 సీట్లు వస్తాయంటూ ప్రధాని మోడీ మైండ్ గేమ్ ఆడుతున్నారని. వాస్తవానికి పరిస్థితులు అందుకు పూర్తిభిన్నంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఉత్తరభారతదేశంలోనూ ఎన్డీయేకు భారీగా సీట్లు తగ్గనున్నాయని చెప్పారు. కేజ్రీవాల్‌పై కక్షపూరితంగా కేసులుపెట్టి వేధిస్తున్నారని నారాయణ ఆరోపించారు. ఏపీలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేకత ఉందన్నారు. జగన్ తిరిగి సీఎమ్ కాక పోవచ్చు అని జోస్యం చెప్పారు. ఇండియా కూటమి ఎన్నికల్లో మంచి ఫలితాలను సాధిస్తుందన్నారు.



ఇతరులు మనం చెప్పినట్టు చేయాలని ఆశించడమే మనం చేసే మొదటి తప్పు.

-సిసిరో

# దిగజారుతున్న ప్రజాస్వామిక విలువలు

ప్రజాసమస్యలను పార్లమెంటులోప్రతిబింబించి, దేశ అభివృద్ధికి మూలం అయ్యే పలువురు మేధావుల ఆలోచనలు పంచుకునే చట్టసభలు ఇప్పుడు ముష్టిఘాతాలకు వేదికలవుతున్నాయి. ప్రపంచంలోని అభివృద్ధిచెందిన దేశాలతోపాటు వర్ధమాన దేశాల్లోకూడా ఇదే ధోరణి కొనసాగుతోంది. దేశంలో వివాదాస్పద సంస్కరణల బిల్లులపై చర్చలు జరిపి ఆమోదించే క్రమంలో తైవాన్ పార్లమెంటులో జరిగిన ఘర్షణలు, ముష్టిఘాతాలు ప్రస్తుతం ఇదే కోవలో ఉన్నాయి. కీలకమైన వివాదాస్పదంగా మారిన బిల్లులు అనేకం ఉన్నా ముందు పార్లమెంటులో వివాదాస్పద ప్రకటనలు కల్లబొల్లి ప్రకటనలు చేసే అధికారులు, ప్రజాప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలన్న బిల్లుపైనే ఇప్పుడువాగ్వాదం చెలరేగింది. అధికార డిపిపి సభ్యులు ప్రవేశపెట్టిన ఈ బిల్లుపై చర్చలు జరుగుతున్న తరుణంలోనే విపక్ష, అధికార సభ్యులమధ్య ఘర్షణలు మొదలయ్యాయి. తైవాన్ పార్లమెంటుకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో డిపిపికి చెందిన లాయ్‌చింగ్‌తే అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. ఈనెల 20వ తేదీనే పదవీప్రమాణం చేయాల్సిన తరుణంలో అనుకోకుండా జరిగిన ఘర్షణలుదేశాన్ని అప్రతిష్టపాలు చేసాయి. ముందు ఛాంబర్ బయట ఆరంభమైన ఈ వాగ్వాదం చిలికిచిలికి పెద్దదిగా మారి చివరకు పార్లమెంటు హాలులోకే చేరుకుంది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు స్పీకర్‌సీటు చుట్టూ కలియతిరుగుతు ఒకరిపై ఒకరు కలబడి బాహాబాహీ పిడిగుద్దులు కురిపించుకున్నారు.చివరకు మార్షల్స్ ప్రవేశించి అప్పటికప్పుడు కొంత సర్దుబాటుచేసినా మధ్యాహ్నం తిరిగి మళ్లీ మొదలయ్యాయి. చివరకు ఈ ముష్టిఘాతాలు ఎంతవరకూ పోయాయంటే స్పీకర్ పోడియంనే తమఅధీనంలోకి తెచ్చుకునేంత స్థాయికి వెళ్లాయి. ఈ బాహాబాహీలోనే ఐదుగురు సభ్యులు ఆసుపత్రిలోచేరి చికిత్సలు చేయించుకుంటున్నారంటే చట్టసభలు ఏస్థాయిలో దిగజారిపోతున్నాయో అవగతం అవుతోంది. పార్లమెంటులో అవాస్తవాలతో ప్రకటించే అధికారులు, ప్రజాప్రతినిధులను కఠినంగా శిక్షించే బిల్లులు ప్రవేశపెట్టారు. గత జనవరిలో జరిగిన ఎన్నికల్లోనే విపక్షం మొత్తం ప్రభుత్వంపై పార్లమెంటు అధికారాలను మరింత పటిష్టం చేయాలని చూస్తుంటే ఇతర పార్టీల సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు.డిపిపి సభ్యులు కెఎంటి, టిపిపి ఈరెండు పార్టీలు కూడా ఎలాంటి చర్చలేకుండా ఈ బిల్లులను ఆమోదించకూడదని పట్టుబట్టాయి. ఇది ఎంతమాత్రం రాజ్యాంగబద్ధం కాదని తైవాన్ పార్లమెంటు చరిత్రలో ఈ విధంగా ఆమోదించిన దాఖలాలు లేవంటూ వాదన లేవనెత్తారు. రాజ్యాంగ వ్యతిరేకమని, అధికార దుర్వినియోగమని డిపిపి,కెఎంటి సభ్యులు వాదించారు. బిల్లులు వ్యతిరేకించకుండా ఈ బిల్లును ముందు చర్చకు ప్రవేశపడితే సభ్యుల అభిప్రాయాలు తెలుసుకోవచ్చని కొందరుఎంపిలు పట్టుబట్టినా ఏకపక్షంగా తైవాన్ ఈ ఒక్క బిల్లు మాత్రమే కాకుండామరికొన్ని ఇలాంటి వివాదాస్పద బిల్లులు తెస్తోందని విపక్షం, ఇతర చిన్నపార్టీల సభ్యులు ధ్వజమెత్తారు. దేశంలో ఒక్కరి మాటమీదే పాలన కొనసాగకూడదు, చట్టసభల్లో సమగ్ర చర్చలుజరిపిన తర్వాతనే బిల్లులు ఆమోదం పొందాలంటూ మూడుపార్టీలు కూడాఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఒకరిపైకి ఒకరు లంఘించి పిడిగుద్దులతో చెలరేగిపోయారు. ఒకవిధంగా చెప్పాలంటే సంఘ వ్యతిరేక శక్తులు చట్టసభలో ప్రవేశించి ఆకస్మిక ఉద్రిక్తతలకు తెర లేపినట్లుగా తైవాన్ పార్లమెంటు సంఘటనలున్నాయి. తైవాన్ పార్లమెంటులో అధికార డిపిపి ఇటీవలి ఎన్నికల్లో మెజార్టీ కోల్పోయింది. ప్రధానప్రతిపక్షం కెఎంటి అధికార పక్షంకంటే మెజార్టీ స్థానాలు కైవసం చేసుకుని పైచేయిగా ఉంది. తైవాన్ పీపుల్స్‌పార్టీ కూడాకెఎంటి తో కలిసి ఈ బిల్లునునతీవ్రంగా వ్యతిరేకించింది. డిపిపి ఎంపి ఒకరైతే ముందుకు దూసుకునిపోయి సెక్రటరీ జనరల్‌వద్ద ఉన్న అధికారికపత్రాలను లాక్కుని చించేయడంతో సభాకార్యక్రమాలకు తీవ్రఅంతరాయం కలిగింది.పార్లమెంటు సమావేశాలకు ముందు అన్నిరాజకీయ పార్టీలమధ్య అవగాహన అనేది రాకపోవడంతోనే ఈ ముష్టిఘాతాలకు దారితీసిందని తెలుస్తోంది. అధికార డిపిపి,విపక్ష కెంఎటి, తైవాన్ పీపుల్స్ పార్టీలమధ్య ఈ వివాదాస్పద సంస్కరణల బిల్లులకు సంబంధించి ఒక అవగాహన అనేది ఏర్పడలేదు. బిల్లు ప్రవేశపెట్టడంతోనే ఎంపిల మధ్య మాటామాటా పెరగడం వివాదాలకు దారితీసింది. అక్కడితే ఆగలేదు. సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ప్రజలు ఎన్నుకున్న ఎంపిలే ఒకరిపైఒకరు ముష్టిఘాతాలు కురిపించుకున్నారంటే కీలక చట్టాలపై ప్రజా ప్రతినిధులు ఏ రీతిన కొనసాగుతున్నారో తెలుస్తోంది. చిన్నచిన్నదేశాల్లో ఎంపిలు ఇలా కొట్టుకోవడం అనేది ఈరోజేమీ కొత్తకాదు.యూరోపియన్ దేశాల్లో సైతం కొన్నిచోట్ల వివాదాస్పద బిల్లుల ఆమోదంపరంగా ఇలాతెగబడి కొట్టుకున్న సందర్భాలున్నాయి. కొత్తపార్లమెంటులో తమ సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి కృషిచేస్తారని దేశ ప్రజలు ఎన్నో ఆశలతో ఎంపిలను ఎన్నుకుని చట్టసభలకు పంపిస్తారు.తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, తమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్న కోటిఆశలే ప్రజలకు కనిపిస్తాయి. అలాంటి చట్టసభల్లో ప్రజలు ఎన్నుకున్న ఎంపిలు తన్నులాటకు దిగారంటే సమాజానికి ఎలాంటి సంకేతాలు వెళతాయన్నది కూడా వీరు పట్టించుకోవడం లేదు. ఇలా కీలక బిల్లులపై చర్చలుజరిపి అవసరమైతే మరింత మంది నిపుణుల సలహాలను తీసుకోవాల్సిందిపోయిఅత్యున్నత చట్టసభల్లో ఇలా దిగజారికొట్టుకోవడాలు,తన్నులాటలకు దిగుతున్నారంటే ఆదేశం అభివృద్ధిపరంగా ఎటు వైపునకు వెళుతుందన్నది మేధావులు ఆలోచించాల్సిందే.

విజయమే అంతిమ లక్ష్యమూ కాదు, అపజయం మరణమూ కాదు. రెండింటి కంటే ముఖ్యమైంది ధైర్యం.



డబ్ల్యు.ఎమర్సన్

సంబంధి కాకపోయినప్పటికీ ఎవరు మిత్ర భావంతో మసలుతున్నాడో అతడే బంధువు. అతడే మిత్రుడు. అతడే గతి, అతడే ఆశ్రయం.



గిబ్బర్

# తరగతి గదికి ఇంకా తరగని సమస్యలు

**దేశంలో సుమారు 70శాతం బోధన సంప్రదాయబద్ధంగా, బట్టీవిధానంతో సాగుతున్నదని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాక, కృత్యాధార బోధన కొరవడడం, విద్యార్థుల తరగతివారీ అభ్యసనా ఫలితాలపై దృష్టిసడలి, సిలబస్ పూర్తి చేయడమే కర్తవ్యంగా భావించడంవలన విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు ఒక సవరించలేని తప్పిదంగా పరిణమించింది. ఈ దిశలో ప్రధానభూమికగా నూతనవిద్యావిధానం 2020తరగతి బోధనాసరళిని మార్చడానికి, పూర్వప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి, నూతన విద్యావిధానంలో ప్రధానంగా పొందుపరిచిన ఐదు ప్రధాన సామర్థ్యాలు అనగా సృజనాత్మకత, కమ్యూనికేషన్, సహకారం ఉత్సుకత, క్లిష్టమైన ఆలోచనా విధానాన్ని అలవరుచుకోవడానికి ఒక ప్రధాన భూమికగా చెప్పవచ్చు.**



మల్లాడి శ్రీనగేష్

నూతన విద్యా విధానం2020, భారత ప్రభుత్వం ప్రతిపాదించిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమెరసీ ద్వారా బాలల విద్యాభివృద్ధిలో పటిష్టమైన పునాదిని వేయడానికి ప్రస్తుతం విద్యార్థుల్లో ఎదురవుతున్న లెర్నింగ్ సమస్యలను సులభంగా సరిదిద్దడానికి భవిష్యత్తు ప్రణాళికగా ప్రభుత్వం ఎఫ్.ఎల్.యెన్ పేరిట ఒకబృహత్తర కార్యక్రమాన్ని చేపట్టి ప్రతి విద్యార్థి తన ప్రాథమిక విద్యాస్థాయికి చేరుకునేసరికి రాయడం, చదవడంతోపాటు సంఖ్యాశాస్త్రంలో బాలల ప్రవేశాన్ని పరిపుష్టి చేయడానికి నిర్దేశించబడింది. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకుని 'నిపుణ్ భారత్' ప్రతి బాలుడు బాలిక తన మూడోవ సంవత్సరం వయసుకు చేరేసరికి చదవడం, సంఖ్యాశాస్త్ర పరిజ్ఞానాన్ని అందించడానికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ఉపాధ్యాయులను సంసిద్ధపరచడమే కాక తల్లిదండ్రులను కూడా సమాయత్తం చేసింది. అనగా ప్రాథమిక వాక్యాలను చదవడం, చిన్న చిన్న లెక్కలు చేయడం ద్వారా బాలల వయసు మూడు నుండి ఎనిమిది సంవత్సరాల లోపు అనగా మూడు సంవత్సరాల పూర్వ ప్రాథమిక విద్యతో రెండు సంవత్సరాల ప్రాథమిక విద్యగా నిర్దేశించి బాలలకు ఉన్నత తరగతులకు చేరేసరికి వయసు, తరగతి వారీ విద్యాసామర్థ్యాల సాధనను సులభతరం చేయడమే 'నిపుణ్ భారత్' ప్రధాన లక్ష్యంగా రూపొందించబడింది. ఫౌండేషనల్ లిటరసీలో బాలలు అక్షరాలను గుర్తించడం, వాక్యాలను గుర్తించి చదవడం, కొన్ని గుర్తులను సులభంగాగుర్తించడం, అర్థం చేసుకుంటూ వినడం, అర్థం చేసుకుంటూ చదవడం, పాఠ్యాంశాలకు సంబంధించినవే కాకుండా ఇతర భాషాపరమైన అంశాలను చదవడం, రాయడం అర్థం చేసుకోవడం అనే విషయాలు ప్రాధాన్యతాంశాలుగా పొందుపరిచారు. సంఖ్యాశాస్త్రంలో అంకెలను వాటి వ్యత్యాసాలను గుర్తించడం కొన్ని గుర్తులను, ఆకారాలను, గణితంలో, ఒక సంఖ్యలోని ప్రతి అంకెకు స్థానవిలువ ఉంటుంది. స్థాన విలువను సంఖ్యలో దాని స్థానం ఆధారంగా అంకెల ద్వారా సూచించే విలువలను గుర్తించి లెక్కించడం, కొలతలు తెలుసుకోవడం, మూడు అంకెల లెక్కలను చేయడం వంటి విషయాల్లో ప్రావీణ్యాన్ని అందించడం ఎఫ్.ఎల్.ఎన్ ప్రధాన భూమిక. అయితే ఈ కార్యక్రమానికి పూర్తిస్థాయి అమలు, జవసత్వాలు రావాలి.బాలలు పునాది స్థాయి నుండి పరిపుష్టి కలిగిన అభ్యసనతో ముందుకు సాగాలి. నూతన విద్యావిధాన పరికల్పనలో పూర్వ ప్రాథమిక విద్యకు పెద్దపీట వేయడం జరిగింది. ఎందుకనగా కరోనా ముందు, తర్వాత కూడా పాఠశాల విద్యార్థుల్లో సుమారు 25-35 శాతం మంది తన తరగతివారీ సామర్థ్యాలు సాధించక ఉన్నత తరగతులకు చేరుకొనే సరికి చదువంటే భయం, పాఠశాల అంటే ఒక నిర్లిప్తత కలిగి పాఠశాలకు దూరం కావడం మనం అనేక అధ్యయనాల ద్వారా గమనిస్తూనే ఉన్నాం.అంతేకాక కరోనా లాక్‌డౌన్ కారణంగా పాఠశాలలు మూతపడడం వలన సుమారు 92శాతం మంది విద్యార్థులు కనీస భాషా సంబంధమైన నైపుణ్యాన్ని కోల్పోయారని, 82 శాతం మంది గణిత శాస్త్రంలో కనీసం ఒక్క నైపుణ్యాన్ని కోల్పోయారని వరల్డ్ బ్యాంకు నివేదిక2022 ద్వారా వెల్లడైంది. ఉదాహరణకు 2022 సంవత్సరంలో మొదట విడుదల చేసిన నివేదికలో సుమారు 75శాతం మూడవ తరగతి చదువుతున్న పిల్లల్లో ఆ తరగతికి సంబంధించిన కనీసం చదువు, సంఖ్యాశాస్త్ర పరిజ్ఞానం కూడా లేదని తేలింది. సుమారు 48.2 శాతం 5వ తరగతి చదువుతున్న పిల్లలు కనీసం 2వ తరగతి పాఠ్యాంశాలను ధారాళంగా చదవలేని స్థితిలో ఉన్నారని,సుమారు 74శాతం మంది, 5వ తరగతి చదువుతున్న పిల్లలు లెక్కల్లో విభజన అంశాలను కూడా చేయలేకపోయారని అనగా61.8శాతం మంది విద్యార్థులు మాత్రమే



భాషా శాస్త్రంలో, 56.8 శాతం మంది విద్యార్థులు గణిత శాస్త్రంలో ప్రావీణ్యం కనబరచినట్టు ప్రథమ్ నివేదిక వెల్లడించింది. ఇంకా వివరాల్లోకి వెళ్తే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే 16.3శాతం 3వ తరగతిపిల్లలు 2వ తరగతి పాఠ్యాంశాలను చదవగలరు, 20.2 శాతం మంది 3వ తరగతి విద్యార్థులు తీసివేతలు చేయగలరు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల పరిస్థితి గమనిస్తే 33శాతం మంది 3వ తరగతి చదువుతున్న విద్యార్థులు 2వ తరగతి పాఠ్యాంశాలు చదవగలరు. 43.1 శాతం 3వ తరగతి విద్యార్థులు మాత్రమే లెక్కలు, తీసివేతలు చేయగలరు. అయితే 4-5 వయసు కలిగిన బాలికలు 56.8, 50.4 శాతం ప్రభుత్వ బడుల్లో చేరగా 43.2 బాలికలు, 49.6 శాతం మంది బాలురు ప్రైవేట్ పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో చేరుతున్నారు. ఈ విషయంలో బాలికలు ఎక్కువ శాతం ప్రభుత్వ బడుల్లో, బాలురు ఎక్కువ శాతం ప్రైవేట్‌పాఠశాలల్లో చేరుతున్నట్లు నివేదిక వెల్లడించింది. అనగా బాలికల పూర్వ ప్రాథమిక విద్యపట్ల కూడా తల్లిదండ్రుల్లో వివక్ష ఉన్నట్లు గమనించవచ్చు. ఈ వివక్షను రూపుమాపడానికి బాలికా విద్యను ప్రోత్సహించడానికి పాఠశాల యాజమాన్యాలు తల్లిదండ్రులు, సమాజం కలిసికట్టుగా కృషి చేయాలి. అంతేకాక బాలికలకు సమాన అవకాశాలతోపాటు వారు సాధించాల్సిన విజయాలకు తోడుగా నాణ్యమైన విద్యలో భాగంగా పటిష్టమైన పూర్వ ప్రాథమిక విద్యను అందుబాటులో ఉంచాలి. తద్వారా బాలికలు సెకండరీ విద్యాస్థాయిలో బడికి దూరమయ్యే సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి. ఇదే దిశగా జాతీయ స్థాయిలో ఏర్పాటైన నిపుణ్ భారత్ ద్వారా సాధించదలచిన భాషా సామర్థ్యాలు, ప్రాథమిక సంఖ్యాబలంవంటి సామర్థ్యాలు, పూర్వ ప్రాథమిక స్థాయిలో సాధించడానికి ప్రభుత్వమే కాదు అన్నివిభాగాలు, విద్యాశాఖ వివిధ విభాగాలు, పిల్లలు, తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, సమాజం అందరూ ముక్కుమ్మడిగా కృషి చేయాల్సిన అవశ్యకత చాలా ఉంది.అప్పుడే జాతీయ విద్యా విధానఫలాలు, నిపుణ్‌భారత్ ఏర్పరచిన ఎఫ్.ఎల్.ఎన్. సామర్థ్యాలు సాధించడం ద్వారా బాలల విద్యాభివృద్ధికి ఒక సుస్థిరమైన అభ్యసనా దిశను అందించడం సాధ్యమవుతుంది. పాఠశాలవిద్య తన రూపురేఖలను తీర్చిదిద్దాలంటే పిల్లలకు పరిశోధనాత్మక, ఆలోచనాత్మక విద్య అవసరమని,దీనికి వినూత్న బోధనా విధానాలను ఉపాధ్యాయులు అలవరచుకోవాలి. బోధన అనేది పిల్లల లెర్నింగ్ కేంద్రీకృతమై ఉండాలని, సిలబస్ పూర్తి చేయడమే పరమావధి కాకూడదని నొక్కివక్కాణించింది. పటిష్టమైన విద్యా విధానానికి ప్రముఖంగా ప్రతి విద్యార్థి పూర్వ ప్రాథమిక విద్యా ఫలాలను అందుకునేలా ప్రభుత్వాలు ప్రణాళికలు సిద్ధంచేయాలని, ఎఫ్.ఎల్. యెన్ కోర్సును భూమికగా స్వీకరించి బాలలకు పటిష్ట పునాది ఏర్పరచాలని నూతన విద్యావిధాన రూపకల్పనలో పాల్గొన్న నిపుణులు,అనేకమంది విద్యావేత్తలు ముక్తకంఠంతో చెబుతున్నారు. అనుకున్న ఫలితాలు సాధించడానికి కొన్ని ఆటంకాలు అవరోధాలు నిపుణులు,సత్వాలాంటి సాంకేతిక సంస్థలు తమ అధ్యాయంలో వివరించడమే కాక తగిన పరిష్కార మార్గాలను కూడా సూచించారు. తరగతి గది వైపు చూస్తే బాలల్లో పాఠశాల సంసిద్ధతాలోపం, కరికులం, దాని నిర్వహణలో లేదా బోధనాశాస్త్రంలో లోపం దానికితోడు మౌలిక వసతుల కల్పనలో లోపాలున్నాయని ప్రస్ఫుటమవుతుంది. పిల్లల అభ్యసనా సామర్థ్యాల సాధనలో లోపించిన జవాబుదారీతనం, ఆయారంగాల ప్రతినిధుల భాగస్వామ్యం లోపించడం అనేవిప్రధాన అంశాలు.అంతేకాక నిరంతర మూల్యాంకాన్ని ముఖ్యమైనదిగా గుర్తించక వార్షిక పరీక్షలపైనే ఎక్కువ దృష్టిని కేంద్రీకరించడం, దేశంలో సుమారు 70శాతం బోధన సంప్రదాయబద్ధంగా, బట్టీవిధానంతో సాగుతున్నదని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అంతేకాక, కృత్యాధార బోధన కొరవడడం, విద్యార్థుల తరగతి వారీ అభ్యసనా ఫలితాలపై దృష్టి సడలి, సిలబస్ పూర్తి చేయడమే కర్తవ్యంగా భావించడంవలన విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు ఒక సవరించలేని తప్పిదంగా పరిణమించింది. ఈ దిశలో ప్రధాన భూమికగా నూతన విద్యావిధానం 2020 తరగతి బోధనా సరళిని మార్చడానికి, పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి, నూతన విద్యావిధానంలో ప్రధానంగా పొందుపరిచిన ఐదు ప్రధాన సామర్థ్యాలు అనగా సృజనాత్మకత, కమ్యూనికేషన్, సహకారం ఉత్సుకత, క్లిష్టమైన ఆలోచనా విధానాన్ని అలవరుచుకోవడానికి ఒక ప్రధాన భూమికగా చెప్పవచ్చు. ●

# వరదలతో ఠారెత్తుతున్న ప్రజలు

ఐ.పి.రావు

ఇటీవలకాలంలో వానలు,వరదలు ప్రపంచదేశాలను వణికిస్తున్నాయి. ప్రస్తుతం బ్రెజిల్, అఫ్ఘానిస్థాన్ వరదలుమనం అందరం ప్రత్యక్షంగా చూస్తున్నాం. బ్రెజిల్‌లో ఇప్పటికే ఐదు లక్షల మంది ఆచూకీ లేదు. కెన్యాలో వరదలు మూలంగా అనేకమంది మరణించడమే కాకుండా అనేక డ్యాంలు కొట్టుకొనిపోయి అనేక పట్టణాలు నగరాలు విలవిల్లాడుతున్నాయి. ఇక ఈవారంలో అఫ్ఘానిస్థాన్ వరదలు పెద్ద అలజడి సృష్టించింది. అనేకమంది ప్రాణాలు కోల్పోయారు.ఎందరో ఆచూకీ లేకుండా పోయారు. గత సంవత్సరం చైనా ఎన్నడూ లేనివిధంగా వరదలు సుడిగుండంలో చిక్కుకుంది. ఇటీవలే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్,దుబాయ్ కూడా వరదల ప్రభావంతో విలవిల్లాడుతున్న పరిస్థితి. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో వానలు భారీగా కురుస్తున్నాయి. అదే సమయంలో భారీ వరదలు పట్టణాలు, నగరాలు ముంచుతూ ఆస్తినష్టంతోపాటు అనేక మంది మరణాలకు కారణమవుతున్న పరిస్థితి నెలకొంది. వేలకొలది నిరాశ్రయులవుతున్నారు. దీనికి ప్రధాన కారణం 'గ్లోబల్ వార్మింగ్' అని ఇకనైనా ప్రపంచ దేశాలు గుర్తించాలి. తరచూ వాతావరణ మార్పులు ఏర్పడుతున్నాయి. ప్రస్తుతం 2024 ఏప్రిల్, మే నెలల్లో దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న వేడి వాతావరణం,వర్షాలు పరిశీలిస్తే ఇట్టే తెలిసిపోతుంది.అయినా ముఖ్యంగా అభివృద్ధి చెందినదేశాలు కార్బన్ ఉద్గారాలు ఉత్పత్తిలో వెనుకంజ వేయడం లేదు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం లేదు. ఎక్కడచూసినా ఆహార వృధా ప్లాస్టిక్ వ్యర్థాలు, వాయు కాలుష్యం కనపడుతుంది. ప్రపంచాన్ని కాలుష్యం కమ్మేసింది. కృత్రిమవర్షాలకు చేస్తున్న ప్రయత్నాలు కూడా వాతావరణ మార్పులకు కారణం అవుతుంది అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అడవులు కొండలు గుట్టలు కూల్చివేయడం, అక్రమ మైనింగ్, ఇసుకమాఫియా, ప్రకృతివనరులు దోపిడితో మొత్తం ప్రపంచం అంతా విపరీతమైన వాతావరణ మార్పులను ఎదుర్కొంటున్నది. అర్బనైజేషన్, పట్టణీకరణ ఆధునీకరణ ప్రభావం మొత్తం మానవ జీవనంపై ప్రభావం చూపుతుంది. మన దేశంలో కూడా ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, హర్యానా కూడా తరచూ వాతావరణ మార్పుల బారిన పడుతున్నాయి. 'జోషి మఠ్' ఉదంతం ఇంకా మరవలేదు. ఇటీవల టన్నెల్ ప్రమాదం, ఢిల్లీ వాయు కాలుష్యం, ముంబాయి, చెన్నై, బెంగళూరు, తరచూ హైదరాబాద్ వాతావరణ మార్పులకు గురవుతూ అనేక ఇబ్బందులు పడుతుండడం మనం అందరం చూస్తూనే ఉన్నాం. ఇటువంటి పరిస్థితుల్లో ప్రపంచంలో ఉన్న ప్రతీ దేశం ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణ ఏర్పాటుకు కట్టుబడి ఉండాలి. 'కాప్' నియమ నిబంధనలు పాటించాలి. దేశంలో నేషనల్ గ్రీన్ కోర్ విధానాలు సూచనలు పాటించాలి. ప్రకృతి వనరుల దోపిడీ అరికట్టాలి. కొండలు, అడవులను కాపాడుకోవాలి. అటవీ,పర్యావరణ చట్టాలను సక్రమంగా అమలుచేయాలి. మొక్కలు పెంచడం,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించండి. వివిధ వ్యర్థాలను నిర్మూలించాలి. ఆక్రమణాలను అరికట్టాలి.శాస్త్రీయపద్ధతిలో నగరీకరణ, టౌన్‌ప్లానింగ్ ఉండాలి. ప్రతి ఒక్కరూ ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణ ద్వారానే వాతావరణ మార్పులు అరికట్టగలం అనే భావనతో ముందుకుసాగాలి. పకడ్బందీగా చట్టాలు అమలు చేయాలి. వివిధ రకాల వ్యవస్థలు పారదర్శకంగా పని చేయాలి. ఐక్యరాజ్యసమితి, దీని అనుబంధసంస్థలు కూడా వివక్షత లేకుండా అన్ని దేశాల్లో వాతావరణ, పర్యావరణ చట్టాలు సక్రమంగా అమలు అయ్యేటట్లు చూడాలి. ఇప్పుడు మాత్రమే ప్రకృతి విపత్తులను అరికట్టగలం.ఇందులో భాగస్వాములు కావాలి. ●

# బిలియనీర్ల రాజ్యంలో పేదలకు ఉచితాలే గతి!

డాక్టర్ ఎనుగొండ నాగరాజనాయుడు

స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలవుతున్న ఏమి సాధించారు? గోరంత విజయాలు కొండంత దుఃఖాలు. స్వాతంత్ర్యపోరాటంలో నాయకులమాట ప్రజలు నమ్మేవారు. నేడు ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య ఆంతర్యాలు పెరిగాయి. రాజ్యాంగాన్ని గురించి అంతగా ఆలోచిస్తున్నామా? ప్రజల ఆకాంక్షలు కోరికలు ఒక రాజకీయ ప్రక్రియ ద్వారా సంవిధానం చేయాలి కదా. నేడు ప్రజా అవసరాల రీత్యా ప్రభుత్వాలున్నాయా? అదే విధంగా పాలిస్తున్నారా? నాయకులను చూసి ప్రజలు ఆనందంతో చిందులేస్తున్నారా? మనదేశం అని గర్వంగా, మా ఊరు అని గొప్పగా చెప్పుకుంటున్నారా? బతుకు తెరువు కోసం వలస పక్షుల వలె ప్రయాణాలా? బ్రిటిష్ రాజ్యాధికారాన్ని పారద్రోలి ప్రజాస్వామ్య దేశంగా భారత్ అవతరించాలని ఆనాడు కోరుకున్న కలలన్నీ చెదిరిపోతున్నాయా?దేశంలో డెమోక్రసీ ప్లూటోక్రసీగా మారిందా? ప్రజల ఆదాయాలు జాతీయ ఆదాయంలో వారి వాటా క్రమంగా తగ్గిపోతున్నదా? మధ్యతరగతి పేదలు వస్తుసేవల వినియోగంపై పన్నులు పెరిగిపోతూ కార్పొరేట్లు కట్టే పన్నులు మాత్రం తగ్గిపోతున్నాయా? దేశ ఆర్థిక అభివృద్ధి తిరోగమనంలో ఉన్నప్పటికీ కార్పొరేట్ వర్గాలకు చెందిన పైస్థాయి బిలియనీర్ల సంఖ్య ప్రతి యేడాది దేశంలో పెరుగుతుంది. వీరి సంపదలోని పెరుగుదల ఏ విధమైన ఉత్పత్తి క్రమం నుంచి వచ్చిందికాదు. దేశ సహజ వనరులను దేశ సంపదను ప్రభుత్వమే కార్పొరేట్లకు తాయిలాలుగా ఇస్తుంది. దేశంలో బడా కార్పొరేట్ సంస్థ చేతుల్లో దేశంలోని సిమెంట్ ఉత్పత్తుల్లో 45 శాతం, స్టీల్ పరిశ్రమలో 33శాతం, టెలికాంలో 60 శాతం, బొగ్గు ఎగుమతుల్లో 45 శాతం కేంద్రీకృతమై ఉన్నాయి. దేశం సంపద ప్రైవేట్ గుత్త సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కారాదని ప్రభుత్వం అలా కాకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. మరి సంపద కేంద్రీకృతం అవుతుండడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా? ఒకపక్క ద్రవ్యలోటు పేరుతో ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తున్నారు. మరోపక్క బడా బాబులు బ్యాంకులకు బకాయి పడ్డ లక్షల కోట్ల బకాయిలను మాఫీ చేస్తున్నారు. గత తొమ్మిదేళ్లలో బ్యాంకలకు బాకాయిలు పడిన పెద్దలు 14.56 లక్షల కోట్ల బకాయిలను మాఫీ చేసి కేవలం 15 శాతం మాత్రమే వసూలు చేయగలిగారు. మూడేళ్లలో ప్రభుత్వరంగ బ్యాంకులను 12కి కుదించారు. 2021-22లో ఎఫ్డిఐ రూపేణా 4.37 లక్షల కోట్ల మన దేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే 2022-23 సంవత్సరంలో మనదేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి 3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. అస్థిరమైన విదేశీ పెట్టుబడుల కోసం అర్రులు చాస్తున్నారు. విదేశీ



పోర్ట్‌ఫోలియో పెట్టుబడులను దేశ ఆర్థికవ్యవస్థను ఎలా దెబ్బతిస్తున్నాయో దేశాల ఆర్థికవ్యవస్థ పతనం చూస్తే తెలుస్తుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్న ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు.1944లో బాంబే ప్లాన్ ప్రకారం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వం సహాయంతో పరిశ్రమ నెలకొల్పి పారిశ్రామికీకరణ జరగాలని నిర్ణయించారు.స్వాతంత్ర్యం తొలిరోజుల్లో సామ్యవాద తరహా సమాజాన్ని స్థాపించాలని మన పాలకులు భారత రాజ్యాంగాన్ని రాసుకున్నారు. ప్రభుత్వమే అనేక అనేక సంస్థలను స్థాపించి సంక్షేమ రాజ్యంబాట పట్టింది. సమసమాజంవైపు అడుగులు పడ్డాయి.నేడు విదేశీ పెట్టుబడులను స్టాక్ మార్కెట్లో నిధులు కలిసి దేశాన్ని బిలియనీర్ల రాజ్యంగా మారుస్తున్నారు. స్వదేశీ విదేశీ పెట్టుబడి వర్గాల ప్రయోజనాల రక్షణకు భారీగా సబ్సిడీలు కల్పించి ప్రజా బాహుళ్య ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారు. ప్రస్తుతం దేశంలో 200 మంది బిలియనీర్లు ఉన్నారు. అమెరికా, చైనా తర్వాత ఎక్కువ మంది బిలియనీర్లు ఉన్న దేశం మనదే. ప్రభుత్వం ప్రజల నుండి గడిస్తున్న ఆదాయం ఎవరి ప్రయోజనాల కోసం కార్పొరేట్ రంగానికి సబ్సిడీలు ఇచ్చేందుకైనా ఉచితంగా భూములు కేటాయింపు, వడ్డీ లేని రుణాలు ప్రభుత్వరంగ సంస్థ అమ్మకాలు, చౌకరేట్లను సహజ వనరుల అమ్మకాలు ఇవన్నీ ఎవరి కోసం?ప్రభుత్వ స్థానాన్ని ప్రైవేట్ కార్పొరేటర్ రంగం మెల్లగా అనుభవిస్తున్నది. మార్చి 2024లో వరల్డ్ ఈనీక్వాలిటీ ల్యాబ్ అనే గ్లోబల్ పరిశోధన సంస్థ వారు పరిశోధనా పత్రాన్ని ప్రచురించారు. ఇందులో భారత్ ఆదాయ సంపదల అసమానతల గురించి వివరంగా తెలియచేశారు. బ్రిటిష్ రాజ్యం నుంచి బిలియనీర్ల రాజ్యాంగ భారత్ పరిణామం చెందుతున్నదని వివరంగానే తెలియచేశారు.ఈ ప్రపంచ పరిశోధన పత్రం ద్వారా మనదేశంలో ఉన్నత ఆదాయ వర్గం వారు ఒకే ఒక శాతం. దేశంలోని జాతీయ ఆదాయంలో 22.6 శాతం పొందగలుగుతున్నారు. ఇంకా చెప్పాలంటే 0.1 శాతం ధనికులు మనదేశ జాతీయ ఆదాయంలో పది శాతం చేజిక్కించుకుంటున్నారు. ఇది ప్రపంచ దేశాల్లోనే ఎక్కువ. ఇంకా సంపద విషయానికొస్తే 2022-23లో ఒక శాతం ధనికుల దగ్గర 40.1 శాతం సంపద ఉన్నది. అల్పాదాయా వర్గాలైన పేదలు 50శాతం మధ్యతరగతి వర్గాల వారు 40 శాతం వారి సంపద క్రమంగా దేశంలో తగ్గిపోతున్నది. పేదలు నిరుపేదలుగాను ధనికులు ధనవంతులుగా మారుతున్నారు. 1990 మధ్యకాలంలో ఇద్దరే ఇద్దరు ఉన్న మన బిలియనీర్లు. ప్రస్తుతం 200 మందికి చేరారు.ఆనాడు ఈ ఇద్దరు బిలియనీర్ల ఆస్తులు విలువ 3.2 బిలియన్ డాలర్లు మాత్రమే.నేడు ఉన్న 200 బిలియనీర్ల ఆస్తుల విలువ 954 బిలియన్ డాలర్లు. ఈ విధంగా దేశ సంపద కొంతమంది చేతుల్లోకి పోవడంవలన ఆదాయ అసమానతలు పెరిగి మానవాభివృద్ధి కుంటుపడింది. అందుకే నేడు ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ అన్న యోజనపథకంకింద 81.35కోట్ల మందికి ఐదుకిలోల బియ్యం ఉచితంగాకల్పించే పరిస్థితి ఏర్పడింది. పేదలకు ఉద్యోగతను కల్పించకుండా ఆదాయకల్పన చేయకుండా ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నాయి. పేదల జీవనం సాగాలంటే ఉచితాలే గతయ్యాయి. ●

# ప్రజావాక్కు



## సినిమారంగంపై తగ్గుతున్న ఆసక్తి

**వినోదంతోపాటు** విజ్ఞానాన్ని, సంగీత జ్ఞానాన్ని, ఆహ్లాదకరమైన కుటుంబవ్యవస్థ రూపాన్ని,సామాన్యుల మనస్సుల్లో సజీవ శిల్పంగా నిల్పిన సినిమా పరిశ్రమ ఒకనాటి మాట.మారుతున్నజనరేషన్‌కు అనుకూలంగాకొత్త సాంకేతికతను జోడించడం ప్రారంభించాక అసహజం, అతిశయోక్తిచోటుచేసుకుని ప్రేక్షకులకు ఈరంగం దూర మైంది. ఏ టెక్నాలజీ అందుబాటులో లేని కాలంలోనే లవకుశ, మాయాబజార్ లాంటిసినిమాలు థియేటర్లలో రజితోత్సవాలు,శతదినోత్సవాలు జరుపుకున్నరోజులివి. పల్లెటూర్లలోని జనం పట్టణాలకు బండ్లు కట్టించుకుని వచ్చి మరీ నాటి దేవదాసు లాంటి సినిమాలను చూసేవారు. నాడు అతి తక్కువ నెలవారీ జీతాలకు పనిచేసే యాక్టర్లు, దర్శకులు కూడా ఒక సినిమా నిర్మాణం మహా యజ్ఞంగా భావించి సహజత్వంకోసం సంవత్సరాలు నిరీక్షించేవారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

## హర్షణీయం కాదు

పదహారేళ్ల పాటు ప్రధానిగా ఇందిరాగాంధీ దేశానికి చేసిన సేవను ప్రధాని మోడీ గుర్తుంచుకోలేదు. రెండేళ్ల పాటు ఆవిడ విధించిన ఎమర్జెన్సీ కాలాన్ని మాత్రం చాలా బాగా గుర్తుంచుకున్నారు. ప్రతియేడాది జూన్ నెలలో ఎమర్జెన్సీని గుర్తుచేసుకుంటూ ఇందిరాగాంధీని విమర్శిస్తుంటారు. ఆవిడపై ఉన్న కోపంతో అక్టోబర్ 31న జరుపుకునే సద్భావనా దివస్‌ను రద్దుచేశారు.ఇందిరాగాంధీ బొమ్మతో ఉన్న పోస్టల్ స్టాంప్‌ను మాయం చేశారు. వివిధ రంగాల్లో కృషి చేస్తున్న వారికి ఇస్తున్న అవార్డులకు ఇందిరాగాంధీ పేరుకనుక ఉంటే పేరు మార్చడమో, మొత్తానికి తొలగించడమో చేస్తున్నారు.

- ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## సంక్షేమ హాస్టల్‌లో అడ్మిషన్లు

**తెలంగాణ** రాష్ట్రంలోని ఎస్సీ,ఎస్టీ బిసి వికలాంగుల సంక్షేమ హాస్టళ్లలో 2024-25 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలోని ప్రతి హాస్టల్‌లో పేద విద్యార్థుల సంక్షేమం కోసం వారి విద్యఅభివృద్ధి కోసంవారికి వసతి కల్పించడం కోసంప్రతి హాస్టల్‌లో తగిన వసతులు కల్పించి ప్రవేశాలు ప్రారంభించాలి. ప్రతి హాస్టల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి. ప్రతిహాస్టల్‌లో ఉదయం సాయంత్రం విద్యార్థులకు ట్యూషన్ క్లాసులు ప్రారంభించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్

## కొరవడిన నిఘా

**భద్రత** విషయంలో ఒక్క సీసీకెమెరా వందమంది పోలీసులతో సమానం ని అధికారులు చెబుతుంటారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం వీటి నిర్వహణను సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. హైదరాబాద్ మహానగరంలోని కొన్ని ప్రధాన రహదారుల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో, జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో దొంగతనాలు జరిగినప్పుడు, పసిపిల్లలు, ఎవరైనావ్యక్తులు కిడ్నాప్‌లకు గురైనప్పుడు, రోడ్డుప్రమాదాలు సంభవించినప్పుడు పోలీసు అధికారులు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సిసికెమెరాల్లో నమోదైన దృశ్యాలను ఆధారంగా చేసుకుని నేరస్తులను పట్టుకోవడానికి ఇవి ఎంతగానో ఉపయోగపడుతాయి. అయితే గత కాలం నుంచి కొన్ని చోట్ల ఈకెమెరాలు పనిచేయకపోవడం,ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో పలు చోట్ల పేరుకు 50కిపైగా సిసికెమెరాలు ఏర్పాటుచేసిన వాటిలో సరిగ్గా పనిచేసేవి ఐదు,ఆరు మాత్రమే.

-కె.శ్రావణ్, హైదరాబాద్

## బెట్టింగ్‌లలో ఆస్తులు మాయం

**ఇటీవలి** సార్వత్రిక ఎన్నికలలో ప్రధాన పార్టీలకు చెందిన ఒక్కో ఎమ్మెల్యే అభ్యర్థి పెడుతున్న ఖర్చు రూ. 50 నుంచి రూ.100 కోట్ల వరకు. ఎంపి అభ్యర్థులైతే రూ. వందల కోట్లల్లో ఖర్చు చేసారన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ అనారోగ్యకర ఒరవడి అభ్యర్థుల గెలుపోటములపై సాగుతున్న బెట్టింగ్‌ల్లోకి చొరబడింది. గతంలో బెట్టింగ్‌లంటే రూ.వేలల్లో నగదు రూపంలో ఉండగా తాజాగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం తోడై కొత్తపుంతలు తొక్కుతున్నాయి. వెబ్‌సైట్లు,ఆన్‌లైన్‌లు, యాప్‌ల వంటి డిజిటల్ వ్యవస్థలతోపాటు పెద్దఎత్తున ఆఫ్‌లైన్, మాన్యువల్ బెట్టింగ్‌లు సాగుతున్నాయి. ఎన్నికల ఫలితాలపై రూ. 20వేల కోట్ల వరకు బెట్టింగ్‌లకు అవకాశం ఉందని అంచనా .

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఉపాధి లభించే పాఠ్యాంశాలు కావాలి

**పాఠశాలల్లో** బోధించబడుతున్నవి పాఠ్యాంశాల్లో లేవు. సమాజంలో జరుగుతున్నవి పాఠశాలలో బోధింపబడటం లేదు. ఈ రోజుల్లో చదివిన చదువుకు ఉపాధి లభించినప్పుడు ఆ చదువులు నిరార్థకం. చదువు అంటే పని చేయడానికి అవసరమైన విజ్ఞానం. పనివలన సామాజిక ప్రయోజనం జరగాలి. తమకూ ప్రయోజనం జరగాలి. కానీ కొంతమందికే ప్రయోజనం. కొంత మందికే ఉపాధి లభిస్తుంది. అందరికీ ఉపాధి లభించేవి లేవు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# రాయ్‌బరేలి కుటుంబ ఆస్తి అనుకున్నారా?

## కాంగ్రెస్ అగ్రనేత సోనియాపై ప్రధాని మోడీ ధ్వజం



**జంషెడ్‌పూర్, మే 19:** కాంగ్రెస్ కంచుకోటగా పేరొందిన రాయ్‌బరేలీ నుంచి ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ పోటీకి దిగడంపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. తన కుమారుడి కోసం ఆ ప్రాంత ప్రజలను ఓట్లు అడిగిన సోనియా గాంధీపై విమర్శలు గుప్పించారు. ఆ స్థానాన్ని తమ కుటుంబ ఆస్తిగా భావిస్తున్నారని మండి పడ్డారు. జార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్‌లో ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోడీ ప్రసంగించారు. 'సోనియాగాంధీ రాయ్‌బరేలీని వదిలి వెళ్లిపోయారు. కొవిడ్ తర్వాత ఆమె తన నియోజకవర్గాన్ని ఒక్కసారి కూడా సందర్శిం చలేదు. ప్రస్తుతం తన కుమారుడిని రాయ్‌బరేలీ ప్రజల చేతుల్లో పెడుతున్నానంటూ ఓట్లు అడుగుతున్నారు. ఇక్కడ పోటీలో దింపడానికి ఎన్నో యేళ్లుగా కాంగ్రెస్ అభివృద్ధికోసం పనిచేసిన ఒక్క కార్యకర్త కూడా మీకు కనిపించలేదా? వారంతా (గాంధీ కుటుంబం) ఈ నియోజకవర్గాన్ని తమ కుటుంబ ఆస్తిగా భావిస్తున్నారు' అని మోడీ విమర్శలు గుప్పించారు.

**వాటికి వీలునామా రాస్తున్నారు..** వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్‌గాంధీ.. ఆ తర్వాత రాయ్‌బరేలీ నుంచి సిద్ధమవ్వడంపై ప్రధాని మండి పడ్డారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు కాంగ్రెస్ యువరాజ్ (రాహుల్‌ను ఉద్దేశిస్తూ) వయనాడ్ నుంచి ఇప్పుడు రాయ్‌బరేలీకి పారిపోయారని ఎద్దేవా చేశారు. 'స్కూలుకు వెళ్లే ఎనిమిదేళ్ల పిల్లాడు.. తన తండ్రి అక్కడ చదువుకున్నప్పటికీ.. అలా చెప్పుకోడు. రాయ్‌బరేలీ వెళ్లిన రాహుల్ మాత్రం ఇది తన తల్లిది అని చెబుతూ తిరుగుతున్నారు. ఈ కుటుంబ నేపథ్యం ఉన్న వారు ఎంపి స్థానాలకు వీలునామా రాస్తున్నారు. ఇలాంటి కుటుం పార్టీ నుంచి జార్ఖండ్‌ను కాపాడాలి' అని పిలుపు నిచ్చారు.

**ఆ రాష్ట్రషాల్లో పెట్టుబడులు పెట్టడానికి 50 సార్లు ఆలోచిస్తారు:** రాంచీ: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి 50 సార్లు ఆలోచిస్తారని ప్రధాని మోడీ ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన జంషెడ్‌పూర్‌లో ఆదివారం ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్‌పార్టీ మావోయిస్టు భాష ఉపయోగించడంవల్ల ఆపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టడానికి ఆలోచిస్తున్నారని అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో కాంగ్రెస్ విఫలమైందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను కాంగ్రెస్, జెఎంఎం తీసే యాలని చూస్తున్నాయని.. ప్రజలకు అప్రమ త్తంగా ఉండాలని కోరారు. 'కాంగ్రెస్, జెఎంఎంలకు అభివృద్ధి గురించి ఏమీ తెలి యదు. వారి పని అబద్ధాలడటం, బిగ్గరగా మాట్లాడటం, పేద ప్రజల సంపద దోచుకోవడం. కాంగ్రెస్ అవినీతికి కేరాఫ్. ఆ పార్టీ బొగ్గు, 2 జి స్కామ్‌లతో దేశాన్ని దోచేసింది. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమికి తగిన బుద్ధి చెప్పాలి' అని మోడీ ఓటర్లను కోరారు

# పంచన్‌లామా ఎక్కడ?: చైనాను మళ్లీ ప్రశ్నించిన అమెరికా

**వాషింగ్టన్, మే 19:** అమెరికా-చైనా మధ్య మరోసారి ఉద్రిక్తతలు తలెత్తాయి. టిబెట్ ఆధ్యాత్మిక గురువు కావాల్సిన పంచన్‌లామా ఆచూకీని బీజింగ్ ప్రకటించాలని అమెరికా డిమాండ్ చేసింది. సురక్షితంగా ఉన్నాడా? లేడా? అన్న విషయాన్ని వెల్లడించాలని కోరింది. హిమాలయాల్లో పంచల్ లామా అదృశ్యమై 29 యేళ్లు పూర్తయిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అమెరికా విదేశాంగ ప్రతినిధి మాథ్యు మిల్లర్ ఈ వ్యాఖ్యలు చేశారు. '11వ పంచన్ లామాగా ఎంపికైనా బాలుడు గెధున్ చౌకీ నీమాను చైనా అపహరించి నేటికి 29 యేళ్లు పూర్తయ్యాయి. ఆ చిన్నారి టిబెట్ బుద్ధిజానికి చాలా కీలక వ్యక్తి. కిడ్నాప్‌నకు గురయ్యే నాటికి ఆ బాలుడి వయసు ఆరేళ్లు. నేటి వరకు బాహ్య ప్రపంచానికి కనిపించలేదు. పంచన్ లామా వద్ద ఎవరినీ వెల్లనీయడం లేదు. ఆ స్థానంలో మరో బాలుడిని తీసుకొచ్చింది. పిఆర్‌సి అధికారులు తక్షణమే గెధున్ ఆచూకీ వెల్లడించాలి. అతడి మానవ హక్కులను కాపాడాలి. తక్షణమే బేషరతుగా పంచన్ లామాను విడుదల చేయాలి' అని అమెరికా విదేశాంగ శాఖ డిమాండ్ చేసింది.




**కిడ్నాప్.. కుట్ర కథ ఇదీ..** 1950లో చైనా టిబెట్‌పై ఆక్రమణ ప్రారంభించింది. 1959లో టిబెట్ తిరుగుబాటు చేసింది. అది విఫలం కావడంతో అక్కడ బౌద్ధమత గురువు దలైలామా భారత్‌కు శరణార్థిగా వచ్చారు. ఆయన ధర్మశాలలో ఆశ్రయం పొందుతున్నారు. ఆయన తర్వాతి స్థానంలో ఉన్న 10వ పంచన్ లామా లోబ్సాంగ్ గ్యాల్సెన్ మాత్రం టిబెట్‌లోనే ఉండిపోయారు మరోపక్క చైనా ఆగడాలను దలైలామా ప్రపంచవ్యాప్తంగా వెల్లడించడం మొదలు పెట్టారు. దీంతో భవిష్యత్తులో దలైలామ స్థానాన్ని కబ్జా చేయాలని చైనా భావించింది. ఈ దలైలామా ఎంపికలో పంచన్ లామా పాత్ర చాలా కీలకం. 1989లో టిబెట్‌లోనే ఉండిపోయిన పంచన్ లామా అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆయనపై విష ప్రయోగం చేశారంటారు. దలైలామా 1995 మే 14న ఆరేళ్ల బాలుడైన గెధున్ చోకీనీమా పేరును 11వ పంచన్ లామా ప్రకటించారు. దీంతో చైనా ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సరిగ్గా మూడు రోజుల తర్వాత చైనా సైన్యం ఆ బాలుడిని కిడ్నాప్ చేసింది. అప్పటి నుంచి అతడు ఎక్కడ ఉన్నాడో ఎవరికీ తెలియదు.

## నీలిరంగు ఉల్క పయనంతో స్పెయిన్, పోర్చుగల్ దేశాల్లో అలజడి

**మాడ్రిడ్(స్పెయిన్), మే 19:** స్పెయిన్ పోర్చుగల్ గగనతలంలో ఒక అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ భారీ నీలిరంగు ఉల్క భూమిపై పడింది. ఆ సమయంలో వచ్చిన వెలుగు పగటి వేళను తలపించింది. ఒక్కసారిగాచోటుచేసుకున్న ఈ ఘటనతోప్రజలు ఆశ్చర్యపోతున్నారు. ఈ వెలుగు కొన్ని వందల కిలోమీటర్ల దూరం కనిపించినట్లు వార్తలు వచ్చాయి. ఈ ఉల్క ఎక్కడ నేలను తాకిందో ఎవరూ కచ్చితంగాచ



ఎప్పలేకపోతున్నారు. ఇది క్యాస్ట్రోడైరో ప్రాంతంలో పడిందని ప్రచారం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు పూర్తిగా బహిర్గతం కావాల్సి ఉంది. ఇక దీనికి సంబంధించిన పలు విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. 2013లో కూడా రష్యాలోనిచెల్యాబిన్స్క్ ప్రాంతంలో ఇంతకంటే పెద్దస్థాయి ఉల్కలు పడ్డాయి. అప్పట్లో ఉల్కలు భారీగా ఉన్నాయని శాస్త్రవేత్తలు వెల్లడించారు. అందుకే ఆ స్థాయిలో నిప్పులు వచ్చాయని అన్నారు. అది 500 కిలో టన్నుల టిఎన్‌టికి సమానమైన శక్తిని విడుదలచేసిందని అంచనా వేసారు.

# బిజెపి కేంద్ర కార్యాలయం వద్ద ఆప్‌శ్రేణుల నిరసన

**న్యూఢిల్లీ, మే 19:** ఆమ్ ఆద్మీపార్టీని భూస్థాపితం చేయాలన్న లక్ష్యంతోనే బిజెపి ఆపరేషన్ ఝూడూ కార్యక్రమం చేపట్టిందని, ఆప్‌ను నిర్మూలించాలని ప్రధాని నిర్ణయించుకున్నారని, ఆప్‌గురించి విమర్శలుచేస్తూనే ఉన్నారని, ఆప్‌ను ముప్పుగా భావిస్తున్న బిజెపి నాకు బెయిల్ వచ్చినప్పటినుంచి ఆపరేషన్ ఝూడుపేరుతో ఆపరేషన్ మొదలు పెట్టిందని,ఆప్‌నేతల అరెస్టులు, పార్టీ బ్యాంకు అకౌంట్లను సీజ్‌చేయడం, ఆప్ కార్యాలయాలను మూసివేయించడం వంటివి వీటిలో భాగమేనని కేజ్రీవాల్ ఆరోపించారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ శ్రేణుల ఆందోళనలతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ పిలుపుమేరకు కార్యకర్తలు, నాయకులు ఆదివారం ఉదయంనుంచే పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. కేంద్రంలోని బిజెపి సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. కన్వీనర్ కేజ్రీవాల్‌కూడా వారి



తోనే ఉన్నారు. ఆప్ కార్యాలయం నుంచి ఢిల్లీ బిజెపి ప్రధాన కార్యాలయానికి ఆప్‌శ్రేణులు బయలుదేరగానే పోలీసులు అడ్డుకున్నారు. ఇక్కడ 144వ సెక్షన్ ఉన్నదని, గుంపులుగా వెళ్లడానికి వీల్లేదని పోలీసులు అనుమతి నిరాకరించారు. దాంతో పోలీసులకు ఆప్‌శ్రేణు లకు మధ్య వాగ్వాదం జరుగుతున్నది. అంతకు ముందు కేజ్రీవాల్ మాట్లాడుతూ బిజెపి సర్కారు రాజకీయంగా లబ్ధిపొందడంకోసం ఆప్ నేతల వెంటపడుతున్నదని కేజ్రీవాల్ ఆరోపించారు. అందుకే కుట్రలుచేసి తనతో సహా తమ నేతలందరినీ జైల్లో కుక్కుతున్నదని విమర్శించారు. అందుకే తామంతా కలిసి బిజెపి కార్యాలయానికి వెళుతున్నామని తమలో వారికి కావాల్సిన వాళ్లను జైల్లో పెట్టవచ్చని అన్నారు. కానీ పోలీసులు మాత్రం ఆప్‌శ్రేణులు ఆపార్టీకార్యాలయం దగ్గరే అడ్డుకున్నారు. ఆప్‌శ్రేణుల కవాతు నేపథ్యంలో ఢిల్లీ, డిడియు మార్గ్‌లో పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. ఢిల్లీ ఐటిఒ మెట్రో స్టేషన్‌ను తాత్కాలికంగా మూసివేసారు. అటు ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటుచేసారు. ఢిల్లీ సెంట్రల్ డిసిపి హార్షవర్ధన్ మండవ స్పందించారు. 144వ సెక్షన్ అమ లులో ఉన్నందున ఆప్ కార్యకర్తల కవాతును అడ్డుకున్నామని, వెళ్లిపోవాలని సూచించామని స్పష్టంచేసారు. అవసరమైన చోట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసామన్నారు.

# ఎన్నికలవేళ అనంతనాగ్‌లో ఉగ్రవాదుల కాల్పులు

**శ్రీనగర్, మే 19:** లోక్‌సభ ఎన్నికలవేళ జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పోలింగ్‌కు రెండురోజుల ముందు కాల్పులతో కలకలం సృష్టించారు. రెండు వేర్వేరు సంఘటనలలో ఒక వ్యక్తి చనిపోగా మరో టూరిస్టు జంటకు బుల్లెట్ గాయాలయ్యాయి. కాశ్మీర్ పోలీసులు తెలిపిన వివరాలప్రకారం షోపియాన్ జిల్లాలో మాజీ సర్పంచ్‌ను టెర్రిస్టులు శనివారం కాల్చి చంపేశారు. అనంతనాగ్‌జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో రాజస్థాన్‌కు చెందిన ఒక జంటకు బుల్లెట్ గాయాలయ్యాయి. విడతల వారీగా జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఉధంపూర్, జమ్ము, శ్రీనగర్, నియోజకవర్గాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తయింది. బారాముల్లా నియోజకవర్గానికి ఈనెల 20న అనంతనాగ్ రాజౌరి నియోజకవర్గంలో ఈనెల 25న పోలింగ్ ఝురగనుంది. ఈ క్రమంలోశనివారం షోపియాన్ జిల్లాలో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. జిల్లాలోని హిర్పోరా గ్రామం మాజీ సర్పంచ్ బిజెపినేత ఐజాజ్ అహ్మద్‌షేక్‌పై కాల్పులు జరిపారు. తీవ్రంగా గాయపడిన ఐజాజ్‌ను స్థానికులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడు. కాశ్మీర్‌లోపర్యటనకు వచ్చిన రాజస్థానీ దంపతులు తబ్రీజ్,ఫర్హాలపైనా ఉగ్రవాదులు కాల్పులుజరిపారు. అనంతనాగ్ జిల్లాలోని యాన్నర్ ఏరియాలో ఈఘటన చోటుచేసుకుంది. దీనితో తబ్రీజ్, ఫర్హాలకు బుల్లెట్ గాయాలుకాగా పోలీసులు వారిని ఆసు



పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నామని ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. కాగా ఉగ్రవాదులు చేసే దాడులను బిజెపి సహా జమ్ముకాశ్మీర్‌లోని అన్ని పార్టీల నాయకులు ఖండించారు.

## కిసాన్‌క్రెడిట్‌కార్డు కస్టమరు ఖాతాలో రూ.9999 కోట్లు జమ నివ్వెరపోయిన కస్టమర్



**బదోహీ, (యుపి)మే 19:** బ్యాంకు కస్టమరు ఖాతాలో ఆకస్మికంగా రూ.9999 కోట్లు కనిపించడంతో ఒక వ్యక్తి ఆశ్చర్యపోయాడు. ఉత్తరప్రదేశ్‌లోని బదోహీ జిల్లాలో ఈఘటన వెలుగుచూసింది. భానుప్రకాష్ అనే వ్యక్తికి స్థానిక బ్యాంక్ ఆఫ్ బరోడాలో కిసాన్‌క్రెడిట్‌కార్డు లోన్ అకౌంట్ ఉంది. అయితే బ్యాంకు దృష్టిలో ఈ అకౌంట్ ఎన్పీఎగా మారింది. ఈ క్రమంలో సాఫ్ట్‌వేర్ లోపం కారణంగా ఆతడి ఖాతాలో ఒక్కసారిగా రూ.99,99,94,95,999.99 రూపాయలు దర్శనమిచ్చాయి. దీనితో షాక్ అయిన భానుప్రకాష్ బ్యాంకు అధికారులకు సమాచారం ఇచ్చాడు. వెంటనే బ్యాంకు దిద్దుబాటు చర్యలు చేపట్టింది. సాఫ్ట్‌వేర్ లోపం కారణంగా అకౌంట్‌లో అంతమొత్తం కనిపించిందని భానుప్రకాష్‌కు మేం వివరించామని పొరపాటు సరిదిద్దేందుకు చర్యలు తీసుకున్నామని, అకౌంట్ దుర్వినియోగం కాకుండా ముందజాగ్రత్తచర్యగా దాన్ని హోల్డ్‌లోపెట్టామని బ్యాంకు మేనేజర్ రోహిత్ గౌతమ్ తెలిపారు. ఎన్పీఎలకు సంబంధించిన ఖాతాలపై కొన్ని పరిమితులుంటాయి. చాలా సందర్భాల్లో ఈ ఖాతాతో ఎలాంటి ఇబ్బందులు రాకుండా స్తంభింపచేస్తామని, భానుప్రకాశ్ తన ఖాతా చెక్ చేసినపుడు అది ఎన్పీఎ ఆంక్షల కారణంగా నెగిటివ్‌లో కనిపించిందని, పరిస్థితిని ఆతడికి వివ రించి దిద్దుబాటు చర్యలు తీసుకున్నామన్నారు.

## ఇంజన్‌లో మంటలు..ఎయిర్‌పోర్టులో అత్యవసర ల్యాండింగ్




**బెంగళూరు, మే 19:** బెంగళూరునుంచి కొచ్చికి బయలుదేరి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం శనివారం రాత్రి కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఇంజన్‌లో మంటలు చెలరేగడమే ఇందుకు కారణం. 179 మంది ప్రయాణీకులు ఆరుగురు సిబ్బంది సురక్షితంగా బయటపడ్డారు. కొంతమంది స్వల్ప గాయాలయ్యాయి. బెంగళూరునుంచి టేకాఫ్ అయిన కాసేపటికే సిబ్బంది మంటల్ని గుర్తించారు. వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు సమాచారం ఇచ్చారు. దీనితో ఎయిర్‌పోర్టులో అత్యవసర ఏర్పాట్లుచేసారు. రాత్రి 11.12 గంటలసమయంలో విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. మంటల్ని చూసిన ప్రయాణీకులు తీవ్ర భయాలకు లోనయ్యారు. ఎలాంటి ప్రమాదం లేదని భరోసా ఇస్తూ సిబ్బంది అత్యవసర ఏర్పాట్లుచేసారు. ఎట్టకేలకు రన్‌వేపై క్రాఫ్ ల్యాండ్ అయిన విమా నంనుంచి ప్రయాణీకులు ఓపెన్ ఎగ్జిట్‌ద్వారా బయటకు వచ్చారు. ఈ క్రమంలో కొంతమందికి స్వల్ప గాయాలయ్యాయి. అప్పటికే ఫైరింజన్లు అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. విమానం ఆగిన వెంటనే మంటలను ఆర్పారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బస్సుల ద్వారా ప్రయాణీకులను రన్‌వేనుంచి ఎయిర్‌పోర్టు లోపలికి తీసుకెళ్లారు. ఈ ఘటనపై ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విచారం వ్యక్తం చేసింది. నియంత్రణా సంస్థలతో కలిసి దర్యాప్తు చేస్తామని తెలిపింది. మంటలు చెలరేగడానికి గల కారణాలను తెలుసుకుంటామని పేర్కొంది. శుక్రవారం ఢిల్లీనుంచి బెంగళూరుకు బయలు దేరిన ఎయిరిండియా విమానం లోను ఇదే తరహా ఘటన జరిగింది. ఏసీలో మంటలు రావడంతో వెంటనే ఢిల్లీఎయింపోర్టులో అత్యవసరంగా ల్యాండ్ అయింది.

## హాసన్‌ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణపై అరెస్టు వారంట్ జారీ

**బెంగళూరు, మే 19:** మహిళలపై లైంగిక దౌర్జన్య ఆరోపణలు ఎదుర్కొంటున్న హాసన్ ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణపై ఎంపిఎమ్మెల్యేకేసుల విచారణ న్యాయస్థానం అరెస్టు వారంట్ జారీచేసింది. ఈ కేసుపై ఏర్పాటుచేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం ముందు విచారణకు హాజరుకాపోవడంతో అధికారులు కోర్టును ఆశ్రయించారు. మూడు వారాలుగా పరారీలో ఉన్న ప్రజ్వల్‌జర్మనీనుంచి లండన్‌కు రైల్లో వెళ్లాడని సిట్ ధృవీకరించింది. ఇప్పటికే పలుసార్లు భారత్‌కు టికెట్లు బుక్ చేసుకుని రద్దుచేసుకున్నట్లు గుర్తించింది. దీనితో చేసేదిలేక కోర్టును ఆశ్రయించి సిట్ అరెస్టు వారంట్‌ను జారీచేసేందుకు కృషిచేసింది. ప్రజ్వల్‌పై ఇంటర్‌పోల్ బ్లూకార్నర్‌నోటీసు జారీ అయిన విషయం తెలిసిందేజ. ఆయన్ను మరింత కట్టడిచేసేందుకు ఆతనికున్న బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయాలని అధికారులు ఫోకస్ పెంచారు. ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నప్రజ్వల్‌తండ్రి హెచ్‌డి రేవణ్ణ ప్రస్తుతం బెయిల్‌పై బయటకొచ్చారు. అంతకు ముందు ఆయన ఏడురోజులు జైల్లో ఉన్న సంగతి తెలిసిందే.

దోషిగా తేలితే ప్రజ్వల్‌పై చర్యలకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన తాత మాజీ ప్రధాని హెచ్డీదేవగౌడ ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే.

## సింగపూర్‌లో మళ్లీ కరోనా వేవ్ ఉధృతి

**జకార్తా, మే 19:** సింగపూర్‌లో మళ్లీ కరోనా ఉపద్రవం పెరుగుతూ వస్తోంది. ఈనెల ఐదు నుంచి 11 తేదీలమధ్య కొత్తగా 25,900 కేసులు వెలుగులోకి వచ్చాయని దేశ ఆరోగ్యమంత్రి ఓంగ్‌యే కుంగ్ తెలిపారు. ప్రజలు మాస్కులు ధరించాలనిసూచించారు. మనకు కొవిడ్ మరో వేవ్‌ప్రారంభం ఎదురవుతోందని, కేసులు మళ్లీ పెరుగుతున్నాయని, వచ్చే నాలుగువారాల్లో ఈకేసుల సంఖ్య గరిష్ట స్థాయికి చేరుతుందని కుంగ్ అన్నారు. ప్రభుత్వ లెక్కలప్రకారం కొవిడ్‌కారణంగా రోజూ ఆసుపత్రి పాలవుతున్న వారి సగటు సంఖ్య 250కి పెరిగింది. అంతకు మునుపు వారంలో ఇది 181గా ఉంది. ఐసియుల్లో చికిత్స పొందుతున్నవారి సంఖ్య రెండునుంచి మూడుకు పెరిగింది. మరోవైపు అవసరమైన సందర్భాల్లో ఆసుపత్రి బెడ్లు అందుబాటులో ఉండేలా అక్కడి అధికారులు పలు చర్యలు తీసుకుంటున్నారు. అవకాశం ఉన్న సందర్భాల్లో ఆపరేషన్లను వాయిదావేస్తున్నారు. మొబైల్ ఇన్‌పేషెంట్ కేర్‌ద్వారా అనేకమందికి ఇళ్లలోనే చికిత్స అందిస్తున్నారు. కొవిడ్ బారినపడే అవకాశం అధికంగా ఉన్న వృద్ధులు ఇతరులు అదనపు కొవిడ్‌టీకా తీసుకోవాలని సింగపూర్‌మంత్రి సూచించారు. గతంలో 12 నెలల్లో టీకా తీసుకోకపోతే మరో డోసు తీసుకోవాలని మంత్రి కుంగ్ సూచించారు.

# 'పోల్' పదనిసలు



గోఘట్ ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతున్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

## సన్యాసులంతా బిజెపికి పనిచేస్తున్నారు: మమత

**కోల్‌కత్తా, మే 19:** ఎన్నికల తర్వాత కేంద్రంలో వచ్చేది ఇండియా కూటమి ప్రభుత్వమేనని తృణమూల్‌కాంగ్రెస్ అధినేత్రి బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పష్టంచేసారు. ఈ ఎన్నికల్లో బిజెపికి 200 సీట్లుకూడా వచ్చేపరిస్థితి లేదన్నారు. రాష్ట్రప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు బిజెపితో కాంగ్రెస్, సిపిఐ చేతులు కలిపాయని ఆరోపించారు. కాషాయం శిబిరానికి ప్రయోజనం చేకూర్చే టిఎంసియేతర పార్టీలకు ఓటు వేయవద్దనికోరారు. ఆరాంబాగ్ లోక్‌సభ నియోజకవర్గంలోని గోఘట్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా మమత బిజెపిపై విమర్శల దాడిచేసారు. కొందరు సన్యాసులుకూడా బిజెపికి అనుకూలంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఆలయ పర్యవేక్షణచేసే సాధుసంతులను తాము గౌరవిస్తామని కానీ వారందరూ అదేపనిచేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలోని ఓ పోలింగ్ బూత్‌లో టిఎంసి ఏజెంట్ కూర్చోకుండా ఓ నిర్దిష్ట సన్యాసి వర్గానికిచెందిన సాధువు అడ్డుకున్నారని మమత ఆరోపించారు. గతంలో తాను ఎంతో గౌరవంగా భావించే అలాంటి సన్యాసి ఒకరు బహరంపూర్‌లో టిఎంసికి వ్యతిరేకంగా మాట్లాడి గౌరవం కోల్పోయాన్నారు. అసన్‌సోల్‌లో కొందరు సాధువులు ప్రత్యేకంగా ఒక పార్టీకే ఓటు వేయాలని భక్తులను కోరారన్నారు. మోడీని ఝూటా ప్రధానిగా పేర్కొన్న మమతా తప్పుడు సమాచారం వ్యాప్తిచేయడం అబద్ధపు హామీలతో ప్రజలను మోసపుచ్చుతున్నారని మండిపడ్డారు. ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానని గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని అది ఏమయిందన్నారు. ఏడాదికి రెండుకోట్ల చొప్పున ఇప్పటికి పది కోట్లమందికి ఉద్యోగాలు ఇవ్వాలని గుర్తుచేసారు. ఈసారి ఆహామీని ఎందుకు ఇవ్వలేదని మమతా నిలదీసారు.

## ప్రధానిగా మోడీ వస్తే పిఒకె భారత్‌లోకి: ఆదిత్యనాథ్



**ముంబయి, మే 19:** ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ మూడోసారి పాలనాబాధ్యతలు చేపట్టిన ఆరునెలల్లోనే పాక్ ఆక్రమిత కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అవుతుందని యుపి సీఎం బిజెపి స్టార్ క్యాంపెయినర్ యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. పిఒకేని రక్షించుకోవడం పాకిస్థాన్‌కు ఇబ్బందికరంగా మారిందని అన్నారు. మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో జరిగిన బిజెపి ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ఆయన సంచలన వ్యాఖ్యలుచేసారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను రక్షించుకోవడం ఆదేశానికి సంక్లిష్టంగా మారింది. మోడీని మూడోసారి ప్రధాని కానివ్వడం ఆరునెలల్లో పీవోకే భారత్‌లో అంతర్భాగం అవుతుందని ఇలాంటి పనిచేయాలంటే ధైర్యం ఉండాలని సీఎం యోగి అన్నారు. కాగా పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఈమధ్య పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు నిరసనప్రదర్శనలు చేస్తున్నారు. స్థానిక ప్రజలు, పాకిస్థాన్ దళాలమధ్యకూడా పలుమార్లు ఘర్షణలు జరిగాయి. దీనితో పాకిస్థాన్ పట్ల అక్కడి ప్రజల్లో వ్యతిరేక భావన నెలకొన్నదనే అంచనాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. మోడీనేతృత్వంలోని ప్రభుత్వం నక్సలిజం, ఉగ్రవాదం అణచివేతకు ధృఢమైన వైఖరితో ఉందని, ఈమేరకు గత 10 ఏళ్లలో కొత్తభారత్‌ను చూసామని సీఎం యోగి అన్నారు. దేశసరి హద్దులకు భద్రత పెంచామని, ఉగ్రవాదం నక్సలిజం అరికట్టామనిఅన్నారు. ముంబై పేలుళ్లు జరిగినపుడు కాంగ్రెస్‌నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వం హయాంలో ఉనరగవా దులు సరిహద్దుదాటి భారత్‌లోకి వచ్చారని అన్నారు. మరోవైపు పాకిస్థాన్‌ను పొగిడే వారిపై ఆయన విమర్శల దాడిచేసారు. పాకి స్థాన్ మొత్తం జనాభా కంటే ఎక్కువమందిని ప్రధాని మోడీ పేదరికం నుంచి విముక్తి కల్పించారని, ఈవిషయం పాకిస్థాన్‌ను పొగిడేవారికే చెప్పదలుచుకున్నానని యుపి సీఎం యోగి అన్నారు.

## గెలిస్తే సినిమాలకు గుడ్‌బై: కంగనా రనౌత్

**మండి (హిమాచల్‌ప్రదేశ్), మే 19:** ప్రముఖ బాలీవుడ్‌నటి కంగనా రనౌత్.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ స్థానం నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీలో ఉన్న విషయం విదితమే. ఎన్నికల్లో విజయం సాధిస్తే సినిమాలకు దూరంగా ఉంటారా? అనే ప్రశ్నకు ఆమె అవుననే సమాధానమిచ్చారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని వెల్లడించారు.'బాలీవుడ్‌లో నేను విజయం సాధించా. నటిగా ఎన్నో అవార్డులు గెలుచుకున్నా. మండి ఎంపిగా గెలుపొందితే బాలీవుడ్‌కు వీడ్కోలు పలకాలనుకుంటున్నా. ఒక ఉత్తమ ఎంపిగా ప్రజలకు నావంతు కృషి చేస్తా. అదే నాకు గొప్ప అవార్డుగా భావిస్తా' అని కంగనా బదులిచ్చారు. ఇదే సమయంలో సినీ ఇండస్ట్రీలో కొనసాగాలని కోరుతూ నిర్మాతల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయన్నారు. 'మీరొక ప్రతిభావంతమైన నటి. సినిమాలకు దూరంగా ఉండొద్దు' అని చాలామంది నిర్మాతలు, ప్రముఖ నటులు కోరుతున్నట్లు చెప్పారు. అంతకుముందు మరో వార్తా



సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కంగనా భిన్నంగా స్పందించారు. 'ఎన్నికల ముందు నేను సంతకం చేసిన కొన్ని సినిమాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కారణంతో వెంటనే బాలీవుడ్‌ను విడిచిపెట్టలేను' అని పేర్కొన్నారు. ఇక కంగనా నటించిన తాజా చిత్రం 'ఎమర్జెన్సీ' వాయిదా పడిన విషయం విదితమే. ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం ఆమె బిజీగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చిత్రబృందం ఇటీవల ప్రకటించింది. ఈ సినిమా కంగనా స్వీయ దర్శకత్వంలో రూపొందుతోంది.



లేహ ప్రాంతంలో పోలింగ్‌కు ఎన్నికల సామాగ్రితో పయనమైన సిబ్బంది

## ఇండీకూటమి అధికారంలోకి వస్తే సిబిఐ, ఇడిలను రద్దుచేయాలని ప్రతిపాదిస్తా: అఖిలేష్ యాదవ్

**లక్నో, మే 19:** దేశంలో కేంద్ర దర్యాప్తు సంస్థలుగా పనిచేస్తున్న సిబిఐ, ఈడీ సంస్థలు కొనసాగడం అనవసరమని ఇండియా కూట మి ప్రభుత్వానికి తాను ఈ రెండింటినీ రదు చేయాలనే ప్రతిపాదన తెస్తానని యుపి మాజీ సీఎం ఎస్పీఅధినేత అఖిలేష్ యాదవ్ అన్నారు. ఈ రెండు సంస్థలను బంద్‌చేయ డమే సముచితమన్నారు. మీరు ఎక్కడయినా మోసానికి పాల్పడితే ఆదాయపు పన్నుశాఖ ఆ అంశాన్ని పరిశీలిస్తుందని, అందుకోసం సిబిఐ ఎందుకని, ప్రతిరాష్ట్రంలోను అవినీతి నిరోధక శాఖ ఉందని, వాటిని వినియోగించుకోవచ్చని అఖిలేష్ పేర్కొన్నారు. ఇపుడున్న కేంద్ర దర్యాప్తు సంస్థలకు భారతీయ జనతాపార్టీ రాజకీయ ప్రత్యర్థులే ప్రధాన టార్గెట్ అని ఆరోపించారు. ఒక ప్రభుత్వం రావాలన్నా, మరోప్రభుత్వం కూలిపోవాలన్నా కూడా ఈ సంస్థలనే వినియోగిస్తున్నారన్నారు. పెద్దనోట్ల రద్దులో తప్పులు ఎక్కడ జరిగాయో అన్న అంశాలను ఈ దర్యాప్తు సంస్థలు పట్టించుకోలేదని, ప్రైవేటు వ్యక్తులు తమ వద్ద ఉన్న నల్లధనాన్ని ఎలా వైట్ చేసుకోగలు గుతారని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఈరెండు సంస్థలను రద్దుచేయాలని ఇండియా కూటమి ముందుప్రతిపాదన పెడతానని అన్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా బిజెపి ఎలా నిలువు దోపిడీచేసిందో అందరికీ తెలిసిందేనని ఈ దోపిడీ కార్యక్రమాలకు కాషాయ పార్టీ సిబిఐ, ఈడీ సంస్థలనే వినియోగిస్తోందని అన్నారు. బిజెపి చేసినంతగా డబ్బులు దండుకోవడం దేశంలో మరెక్కడా మరెవ్వరూ చేయలేదని అఖిలేష్ యాదవ్ స్పష్టంచేసారు.

20-5p6exHMNWJQE.qxdO/P:20-5p6exHMNWJQE.qxd 1/1/02 6:25 AM Page 1





శ్రీవీరవేంకట సత్యనారాయణ స్వామివార్లకు పట్టువస్త్రాలు తీసుకెళుతున్న దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ

# అన్నవరం శ్రీసత్యనారాయణస్వామికి దుర్గమ్మ పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, మే 19, ప్రభాతవార్త:** అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివార్లకు బెజవాడ దుర్గమ్మ పట్టువస్త్రాలు ఆదివారం అందించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం తరపున ఆదివారం రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ అన్నవరం దేవస్థానంకు చేరుకోగా అక్కడ ఇఒ రామచంద్ర మోహన్ స్వాగతం పలికి శ్రీ సా ్వమివార్ల చెంతకు తోడ్కొని వెళ్లారు. అక్కడ అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సత్యనారాయణ స్వామివార్లు, అనంతలక్ష్మి సత్యవతి దేవి అమ్మవార్ల దర్శనాన్ని కమీషనర్‌కు కల్పించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. శ్రీ స్వామివార్ల ప్రసాదాన్ని కమీషనర్‌కు అందించారు. కార్యక్రమంలో ఏఇఒ బి వెంకటరెడ్డి, వైదిక సిబ్బంది మార్తి యజ్ఞనారాయణ, ఒగేటి రమేష్‌బాబు, ఉండి శ్రీనివాస్ శాస్త్రి, వేదపండితులు, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్య ఘనాపాఠి, తంగిరాల వేంకటేశ్వరరావు ఘనాపాఠి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** ఆదివారం సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా సూర్యోపాసన సేవలను పండితులు నిర్వహించారు. సూర్య నమస్కారాలు, ఆదిత్యహృదయం, అరుణ పారాయణలు చేస్తూ, శ్రీ స్వామివార్లకు ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు.

**శ్రీమాతా వైభవం ప్రవచనానికి తరలిరండి:** ఈనెల 24,25 తేదీల్లో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనామృతాన్ని భక్తులు ఆస్వాదించాలనిన ఇఒ కెఎస్ రామారావు తెలిపారు. విజయవాడ లోని క్షేత్రయ్య కళాక్షేత్రంలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి వైభవం అంశంపై ఆద్యాత్మిక ప్రసంగం వుంటుందన్నారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రవచనామృతం కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈఓ బుధవారం శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులు సిబ్బందితోసమావేశమయ్యి ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షించారు. భక్తులకు కావాల్సిన సదుపాయాలను కల్పించాలని ఆదేశించారు. భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దుర్గమ ఆశీస్సులందుకోవాలన్నారు.

**దుర్గమ్మ ఆలయంలో భక్తులరద్దీ:** దుర్గమ్మను ఆదివారం సందర్భంగా దర్శించుకోడానికి భక్తులు పెద్దఎత్తున వచ్చారు. దుర్గమ్మ ఆలయంలో నిత్యపూజలైన ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, రాహుకేతు పూజలు, సాయంసంధ్యాహారతులు తదితర కార్యక్రమాలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఒ కెఎస్ రామారావు చర్యలు తీసుకున్నారు.



దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

**జగజ్జననికి నృత్యనీరాజనం:** దుర్గమ్మను ఆరాధిస్తూ నిత్యం జరిగే నృత్యనీరాజనంలో భాగంగా ఆదివారం శ్రీ నటరాజ రామకృష్ణ ఆర్ట్స్ అకాడమికి చెందిన పి ఉమామహేశ్వర పాత్రుడు నేతృత్వంలో ఆంధ్రనాట్య ప్రదర్శనను శిష్యబృందం ప్రదర్శించి ఆహుతుల మన్ననలందుకున్నారు. కుంభహారతి, పుష్పాంజలి, అలరిపు, ఆనంద నర్తన గణపతి, శ్రీ చక్రరాజ, శివకైవారం, శ్రీ రాఘవం, త్రిపుర సంహ్వార శబ్దం, శంకర శ్రీ గిరి, సంధ్యాసమయం, వారాహిస్తుతి, మంగళం తదితర ఆధ్యాత్మిక కీర్తనలకు నృత్యరీతులతో వీక్షకులను అబ్బురపరిచారు.

**దుర్గమ్మను దర్శించుకున్న కమిషనర్:** దుర్గమ్మను ఆదివారం రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ సత్యనారాయణ దర్శించుకున్నారు.



శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవ రథోత్సవంలో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, వాసవీక్లబ్ ప్రతినిధులు

# కన్నుల పండువగా శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి రథోత్సవం

**జగ్గయ్యపేట, మే 19, ప్రభాతవార్త :**శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవం సందర్భంగా ఎన్‌టిఆర్‌జిల్లా జగ్గయ్యపేటలో రథోత్సవం కన్నులపండువగా జరిగింది. రథోత్సవంలో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, వాసవీక్లబ్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రథోత్సవాన్ని వాగ్దేవి కళాశాల ప్రిన్సిపల్ దంపతలు బుస్సా సురేష్-సరిత దంపతులు సౌజన్యంతో ఏర్పాటుచేయగా పెనుగొండ వెంకటనారాయణ కుమారులు, మను మళ్ళు వితరణతో ప్రసాదాన్ని ఏర్పాటుచేశారు. వాసవీక్లబ్ నందనవనం, వాసవీక్లబ్ ఆనంద వనం, వాసవీక్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో రీజనల్ చైర్మన్ కర్లపాటి కొండ, రీజనల్ సెక్రటరీ చిన్నం సీతా రామకృష్ణప్రసాద్, జోన్ చైర్మన్ మద్దుల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు భక్తులు కూడా అందించిన విరాళాలతో అమ్మవారి రథోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. కోలాట నృత్యగానాలతో అమ్మవారి రథోత్సవ వేడుక పట్టణవాసుల్ని విశేషంగా ఆకర్షించింది.

కాగా కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు కొత్తమాసు మల్లిఖార్జునరావు, మోటమర్రి లక్ష్మి, పువ్వాడ పార్ధసారధి, చింతా శేషానందం, శ్రీరామ్ మైనర్‌బాబు, మానేపల్లి పెద్ద బ్రహ్మం, చౌడవరపు జగదీష్, కాకరపర్తి రమేష్, తుమ్మేపల్లి చిన్నా, మోటమర్రి హనుమంతరావు, కొంకిమళ్ళ నారాయణ, ఆకుల స్వాతికుమార్, దోగుపర్తి సురేష్, పెనుగొండ రామకృష్ణ, యర్రా శ్రీనివాసరావు, చిన్నం హరికృష్ణ, చౌడవరపు కృష్ణ, వాసా నాగమణి, సూరే శ్రీదేవి, చిన్నం శ్రీదేవి, చారుగుండ్ల అరుణ, పేరూరి నరసిం హారావు దంపతులు, అమ్మవారి ఆలయ ఆస్థాన పండితులు నాగరాజు, పిల్లలమర్రి కృష్ణశర్మ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిపై కేసు

**ప్రొద్దుటూరు క్రైం, మే 19, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు వన్‌టౌన్ సీఐ శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిపై కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే శివప్రసాద్‌రెడ్డి బావమరిది బంగారు మునిరెడ్డిపైనా కూడా కేసు నమోదు చేయడం జరిగిందని సీఐని బెదిరించి విధులకు ఆటంకం కలిగించారని కేసునమోదు చేయడం జరిగింది. శనివారం కొందరు వైసీపీ కార్యకర్తలను పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చేందుకు తీసుకెళ్తుండగా వారి విధులుకు ఆటంకం కలిగించారని సీఐ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

# ఐపిఎల్ 70వ మ్యాచ్ వర్షార్పణం

## రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు చెరొకపాయింట్

**గువాహతి, మే 19:** ఐపిఎల్ 2024సీజన్‌లో మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. రాజస్థాన్ రాయల్స్, కోల్‌కత్తానైట్‌రైడర్స్ మధ్య గువాహతి వేదికగా ఆదివారం జరిగే మ్యాచ్‌చివరి లీగ్‌మ్యాచ్. ఈ మ్యాచ్‌లో ఒక్క బంతి కూడా పడకుండానే వర్షం కారణంగా ఆగిపోయింది. పదేపదే వర్షం అంతరాయం కలిగించడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దుచేసి రెండు జట్లకు చెరొకపాయింట్‌ను కేటాయించారు. దీనితో పాయింట్స్ టేబుల్‌లో 20 పాయింట్లతో కెకెఆర్ టాప్‌లోనిలిస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్; రాజస్థాన్ రాయల్స్ 17 పాయింట్లతో రెండు,మూడు స్థానాలు దక్కించుకున్నాయి. 14 పాయింట్లతో ఆర్సీబీ నాలుగో స్థానంలో నిలిచింది. కెకెఆర్‌తో మ్యాచ్‌రద్దవడంతో రాజస్థాన్ రాయల్స్ మూడోస్థానానికే పరిమితం కావాల్సి వచ్చింది. 17 పాయింట్లతోమెరుగైన రన్‌రేట్‌తోరెండోస్థానంలోనిలిచినసన్‌రైజర్స్ క్వాలిఫయర్ మ్యాచ్‌వన్‌కు అర్హత సాధించింది.



మంగళవారం అంటే 21వ తేదీ అహ్మదాబాద్ వేదిగా క్వాలిఫయర్ వన్‌లో టేబుల్ టాపర్ కెకెఆర్‌తో రన్నరప్ సన్‌రైజర్స్ అమీ తుమీ తేల్చుకోనుంది. అహ్మదాబాద్ వేదికగానే 22వ తేదీ జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లోరాజస్థాన్ రాయల్స్ ఆర్సీబీ తలపడతాయి. ఇందులో గెలిచినజట్టు శుక్రవారం జరిగే క్వాలిఫయర్2లో క్వాలిఫయర్1లో ఓడిపోయే టీమ్‌తో తలపడుతుంది. వర్షం కాసేపు ఆగిపోవడంతో రెండు జట్లమధ్య ఏడు ఓవర్ల మ్యాచ్ నిర్వహించాలని అంపైర్లునిర్ణయించారు. టాస్‌గెలిచిన కెకెఆర్ బౌలింగ్ ఎంచుకుంది. ఆటగాళ్లంతా మైదానంలోకి అడుగుపెట్టే సమయానికి మరోసారి వర్షం రావడంతో ఆటను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. చిన్నస్వామి స్టేడియంలో అద్భుతం చేసిన ఆర్సీబీ తొమ్మిదోసారి ప్లేఆఫ్స్ బరిలో నిలిచింది. 218 పరుగులు చేసిన బెంగళూరు ఆఖరి ఓవర్‌థ్రిల్లర్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. యశ్ దయాల్ చివరి ఓవర్‌లో ఏడుపరుగులు మాత్రమే ఇవ్వడంతో 27పరుగుల తేడాతో ఆర్సీబీ విజయ ఢంకా మోగించింది.

# ప్రభాకర్, శ్రవణ్‌ల 'రెడ్' నోటీసుపై ఇంటర్‌పోల్‌ను సంప్రదించిన సిబిఐ

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడుగా, సూత్రధారిగా ఉన్న ఎస్‌ఐబి మాజీబాస్ ప్రభాకర్‌రావుతోపాటు ఎ6 నిందితుడైన మీడియా అధినేత శ్రవణ్‌రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీకి సంబంధించి సిబిఐ అధికారులు ఫ్రాన్స్‌లోని ఇంటర్‌పోల్ అధికారులతో సంప్ర దింపులు చేబట్టారు. మార్చిలో ఫోన్ ట్యాపింగ్ వెలుగుచూడగానే ప్రభాకర్ రావుతోపాటు శ్రవణ్‌రావు అమెరికాకు వెళ్లిపోవడం తెలిసిందే. దీని తరువాత ఈ కేసులో ఎస్‌ఐబి మాజీ డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్‌రావు, మాజీ అదనను ఎస్‌పిలు భుజంగ రావు, తిరుపతన్న, హైదరాబాద్ సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్‌రావును అరెస్టు చేయడం విదితమే. వీరి అరెస్టు తరువాత అనేక విషయాలు వెలుగుచూడగా దీని ఆధారంగా పదుల సంఖ్యలో పోలీసు అధికా రులను, కిందిస్థాయి పోలీసు సిబ్బందిని, ఇతరులను విచారించారు. అయితే ఎవరిని విచారించినా అందరు అప్పట్లో ఎస్‌ఐబి బాస్‌గా వున్న ప్రభాకర్ రావు పేరునే సూచించడంతో విచారణ ముందుకు సాగకుండా ఆగిపోయింది. ఇదే సమయంలో ఈ కేసులో అరెస్టయిన నలు గురు అధికారులు రెండు నెలలకు పైగా జైల్లో వుండడంతో వారు బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. నిబంధనల

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

ప్రకారం మూడు నెలల తరువాత వీరికి బెయిల్ ల భించే వీలుండడంతో వీరంతా వచ్చే జూన్ నెలలో విడుదలయ్యే వీలుంది. వీరికి బెయిల్ రాకుండా చూసేందుకు ఈ కేసును విచారిస్తున్న సిటీ పోలీసులు అమెరికాలో వున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను భారత్‌కు రప్పించేందుకు ముమ్మర ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదు. దీంతో అమెరికాలో వున్న ఇద్దరిని భారత్‌కు రప్పించాలంటే రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించడం ఒక్కటే మార్గంగా భావించిన పోలీసులు ఇందులో భాగంగా వీరిపై అరెస్టు వారెంట్ జారీ చేయాలని నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వారెంట్ జారీ అయ్యేల చూడడంలో సఫలమయ్యారు. దీని తరువాత ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల అరెస్టుకు సంబంధించి తదుపరి ప్రక్రియ లో భాగంగా రాష్ట్ర సిఐడికి దీనికి సంబంధించి లేఖ రాశారు. ఈ లేఖ ఆధారంగా సిఐడి అమెరికాలో వున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులపై రెడ్‌కార్నర్ నోటీసు కోసం సిబిఐకి సిఫార్సు చేసింది. ఇదంతా వెంట వెంటనే జరిగిపోవడం గమనార్హం. దీని తరువాత ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావుపై రెడ్‌కార్నర్ నోటీసు జారీపై సిబిఐ అ ధికారులు ఫ్రాన్స్‌లోని ఇంటర్‌పోల్ కార్యాలయంతో సంప్రదింపులు చేబట్టారు.

ఫోన్ ట్యాపింగ్ కేసును వివరించడం తోపాటు అందులో ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావుల పాత్రను వివరించి, రెడ్‌కార్నర్ నోటీసు జారీ కోసం నాంపల్లి కోర్టు ఇచ్చిన వారెంట్‌ను కూడా సిబిఐ అధికారులు ఇంటర్‌పోల్‌కు పంపారు. విదేశాల్లో తలదాచుకున్న ని ందితుల అరెస్టుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసే అధికారం కేవలం ఇంటర్ పోల్‌కే వుండడం తెలిసిందే. ఈ క్రమంలోనే ఇంటర్‌పోల్‌కు సిబిఐ అధికారులు ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీపై లేఖ రాయడంతో పాటు సంప్రదింపులు చేబట్టారు. కాగా సిబిఐ సంప్రదింపులకు ఇంటర్‌పోల్ అధికారులు సాను కూలంగానే స్పందించినట్లు తెలిసింది. అన్నీ కుదిరితే వారం రోజుల్లోనే ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై ఇంటర్ పోల్ రెడ్ కార్నర్ నోటీసు జారీచేసే వీలుంది. దీని తరువాత ఇంటర్ పోల్ అధికారులు అమెరికా అధికా రులకు దీనిపై సమాచారం చేరవేస్తారు. ఇదే సమయంలో సిబిఐ కూడా దీనిపై అమెరికాలోని భారత రాయబార కార్యాలయానికి సమాచారం చేరవేసి, ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులను భారత్‌కు పంపేలా చూడాలని కోరు తుంది. అప్పటికీ ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులు భారత్‌కు రాకుంటే సిబిఐ బృందం అమెరికాకు వెళ్లి ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావును అరెస్టుచేసి భారత్‌కు తీసుకువచ్చి తెలంగాణ సిఐడి పోలీసులకు అప్పగించే వీలుంది. అనంతరం వీరికి కోర్టు ద్వారా హైదరాబాద్ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారించే వీలుంది.

# శాంతిభద్రతలు కాపాడాల్సిన దశలో ఎపి సిఎం విదేశ పర్యటనకు వెళ్లడమా?

## ఆ బాధ్యత ఎపి సిఎం, కేబినెట్‌పై ఉంటుంది: మాజీ జెడి లక్ష్మీనారాయణ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 19:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సమరం ముగిసింది. ఫలితాల కోసం అందరు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. ఇంతకాలం ఎంతో శ్రమించిన నేతలంగా ఇప్పుడు రిలాక్స్ మూడ్‌లోకి వెళ్లారు. వైఎస్సార్సీపీ అధినేత, సిఎం జగన్‌మోహన్‌రెడ్డి కోర్టు అనుమతితో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక విమానంలో లండన్ పర్యటనకు వెళ్లారు. సిఎం జగన్ విదేశీ పర్యటనకు వెళ్లడంపై సిబిఐ మాజీ జేడీ,జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు వీవీ లక్ష్మీనారాయణ స్పందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు నెలకొల్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి, మంత్రివర్గంపై ఉంటుందని, ఇలాంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు వెళ్లడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఏపీలో ఎన్నికలు ముగియగానే అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల సంఘం అంటే ఎన్నికలను నడిపిస్తుంది కానీ శాంతిభద్రతలను నడిపించాల్సింది ముఖ్యమంత్రి, వారి మంత్రివర్గమన్నారు. 144 సెక్షన్ పేరు కాగితంపై ఉందే తప్ప... దాన్ని సక్రమంగా ఎక్కడా అమలు చేయడంలేదన్నారు. పోలింగ్ రోజున కూడా గుంపులుగుంపులుగా వచ్చి ఓటర్లను ప్రభావితం చేసేందుకు ప్రయత్నించారు. అలాంటి వారిపై పెద్దగా చర్యలు తీసుకున్నటుట్లు ఎక్కడా కనిపించలేదన్నారు. సిట్ కూడా త్వరగా దర్యాప్తు పూర్తి చేసి,ఈసీకి త్వరగా నివేదిక అందించాలని, ఏ పార్టీకి చెందిన వారినైనా బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనన్న స్పష్టమైన సందేశం వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

**కుటుంబ సమేతంగా అమెరికా వెళ్లిన చంద్రబాబు**

తాజాగా చంద్రబాబు కూడా సతీసమేతంగా అమెరికా వెళ్లారు. చంద్రబాబు వైద్య పరీక్షల కోసం శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి బయలుదేరి ఆమెరికా వెళ్లారు. వారం రోజుల పాటు అమెరికాలో ఉండనున్నారు. గతంలో కూడా వైద్య పరీక్షల కోసం అమెరికా వెళ్లారు. ఇప్పుడు మెడికల్ టెస్టులు చేయించుకోనున్నారు. జూన్ 1వ తేదీలోగా తిరిగి రానున్నారని సమాచారం. నారా లోకేశ్ ఈనెల 16నే కుటుంబ సభ్యులతో కలిసి అమెరికా వెళ్లారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా విదేశీ యాత్రలకు వెళ్లినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అమెరికాకు వెళ్లినట్లు సమాచారం. ఎన్నికల కంటే ముందే అమెరికాకు వైఎస్ విజయమ్మ అమెరికాకు వెళ్లిపోయారు. షర్మిల విజయమ్మను కలువనున్నారు.

# విదేశాల్లో ఉంటూ సైబర్ నేరాలకు పాల్పడే నేరగాళ్ల కట్టడికి సిఎస్‌బి కొత్త వ్యూహం

**హైదరాబాద్, మే 19, ప్రభాతవార్త:** విదేశాల్లో స్థావరాలు ఏర్పాటు చేసుకుని భారత్‌లో సైబర్ నేరాలకు పాల్పడే వారికి చెక్ పెట్టేందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సిఎస్‌బి) కొత్త వ్యూహాలను అమలు చేయసాగింది. విదేశాల్లో వున్న సైబర్ నేరగాళ్లకు భారత్‌లో వుంటూ సహకరిస్తున్న లోకల్ క్రిమినల్స్ భరతం పట్టడం ఇం దులో ముఖ్యమైనది. ఇటీవల కాలంలో విదేశాల్లో వుంటున్న సైబర్ నేరగాళ్లకు భారత్ నుంచి భోగస్ బ్యాంకు ఖాతాలు, ఎటిఎం కార్డులు, సిం కార్డులు సమకూరుస్తు న్న అనేక మందిని సిఎస్‌బి వరుసగా పట్టుకుని జైళ్లకు పంపడం గమనార్హం. సిఎస్‌బి సహకారంతో ఎపితో పాటు ఇతర రాష్ట్రాల పోలీసులు కూడా ఇదే పంథాను అను సరిస్తూ విదేశీ నేరగాళ్లకు సహకరిస్తున్న లోకల్ నేరస్తులను కటకటాల్లో నెడుతున్నారు.

## భారత్‌లో సహకరిస్తున్న వారిని వరుసగా అరెస్టు చేస్తున్న వైనం

గడచిన వారం రోజుల వ్యవధిలో తెలంగాణ, ఎపిలో దుబాయ్, కాంబోడియాలో వుంటూ సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారికి సహకరిస్తున్న కొందరు లోకల్ నేర గాళ్లను పట్టుకోవడం సంచలనం రేపింది. తెలంగాణ వరకు వస్తే సిఎస్‌బి, సిరిసిల్లా, ఎపిలో వైజాగ్‌లో లోకల్ నేరగాళ్లను పట్టుకున్నారు. ఈ నేరగాళ్ల ఆయా ప్రాంతా లలో వుంటూ స్థానికుల చేత బ్యాంకు ఖాతాలను తెరిపించి, వారి పాస్ బుక్కులు, ఎటిఎం కార్డులు, దీని ద్వారా తీసుకుంటున్న సిం కార్డులను దుబాయ్, కాంబోడియాతో పాటు మరికొన్ని దేశాలలో వుంటూ భారత్‌లో సైబర్ నేరాలకు పాల్పడే నేరగాళ్లకు కమీషన్ పద్ధతిన సమకూరుస్తున్నారు. ఈ నేరగాళ్ల తాముండే ప్రాంతాల లో చిన్నా చితక వ్యాపారాలు చేసుకుంటూ ఎవరికి అనుమానం రాకుండా విదేశీ సైబర్ నేరస్తులతో మిలాఖత్ అవుతున్నారు. దుబాయ్, కాంబోడియా దేశాల నుంచి సాగుతున్న సైబర్ నేరాలు భారత్‌లోని అనేక నగరాలలోని పోలీసులకు సవాల్‌గా మారాయి. అక్కడి నేరగాళ్ల ధాటికి భారత్‌లోని అనేక నగరాలలో వేల సంఖ్యలో బా ధితులు కోట్లాది రూపాయలను పోగొట్టుకుంటున్నారు. దీనిపై దేశ వ్యాప్తంగా అందుబాటులో వున్న సైబర్ నేరాల నివారణ ఫోన్ నంబర్ 1930 వుండడం కొంత వరకు మేలు చేస్తున్నా చాలావరకు కేసుల్లో బాధితులు నిమిషాల వ్యవధిలోనే లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఈ విషయంలో పోలీసులు ప్రజలను నిరం తరం అప్రమత్తం చేస్తూనే వున్నా వీటి గురించి పెద్దగా తెలియని వారు మాత్రం మోసపోతూనే వున్నారు. విదేశాల్లో వుంటూ నేరాలకు పాల్పడే వారు భారత్ నుంచి అందిన భోగస్ బ్యాంకు ఖాతాలను వాడుతూ, అనంతరం ఆయా బ్యాంకుల ఎటిఎం కార్డుల ద్వారా నగదను విత్ డ్రా చేసుకుంటున్నారు. గతంలో భారత్‌లోని ఉత్త రాది, తూర్పు, ఈశాన్య రాష్ట్రాలలో ఈ తరహా నేరగాళ్లు ఎక్కువగా వుండే వారు. ఇప్పటికీ ఈ ప్రాంతాలలో సైబర్ నేరగాళ్లు వున్నా వీరికన్నా విదేశీ నేరగాళ్ల మోసా లు తీవ్రంగా వుంటున్నాయి. దీంతో ఒవైపు స్వదేశీ నేరగాళ్ల భరతం పడుతున్న పోలీసులు మరోవైపు విదేశీ నేరస్తులపైనా కొరడా ఝుళిపించసాగింది. ఈ విషయంలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదర్శంగానూ దిక్సూచిగానూ నిలుస్తుండడం గమనార్హం. దేశంలోనే సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు ప్రత్యేక ంగా ఒక విభాగం ఏర్పాటవడం ఇదే తొలిసారి. రెండేళ్ల క్రితం ఏర్పాటైన ఈ విభాగం అద్భుత ఫలితాలను సాధించడం గమనార్హం. ఇప్పటికే లక్షల రూపాయలను మో సగాళ్ల బారిన పడి పోగొట్టుకున్న వారికి సిఎస్‌బి న్యాయం చేయడం గమనార్హం. నాలుగు రోజుల క్రితం సైబరాబాద్‌కు చెందిన ఓ మహిళ ఓ నేరగాడి బారినపడి 60 లక్షల రూపాయలు పోగొట్టుకోగా దీనిని గంట వ్యవధిలోనే సిఎస్‌బి జప్తు చేయించడం గమనార్హం. ఇంతకు ముందు కూడా ఇటువంటి ఘటనలు జరిగాయి. ఇదే స మయంలో సైబర్ నేరగాళ్ల బాధితుల్లో చాలా మందికి పోగొట్టుకున్న నగదులో 70 నుంచి 90 శాతం వరకు తిరిగి ఇప్పించడం విశేషం. ఇదంతా ఒక ఎత్తయితే విదేశాల్లో వుంటూ భారత్‌లో నేరాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్లకు భారత్‌లో వందల సంఖ్యలో నేరగాళ్ల సహకరిస్తున్న విషయాన్ని సిఎస్‌బి గుర్తించి వారి భరతం పట్టేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆయా ప్రాంతాల పోలీసులను అప్రమత్తం చేస్తుండడంతో కొందరు లోకల్ నేరస్తులు పట్టుబడుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఇలాంటి నేరగాళ్ల ఐదుగురు దొరికిపోగా వీరివద్ద పెద్దసంఖ్యలో భోగస్ బ్యాంకు పాస్ బుక్కులు, సిం కార్డులు, ఎటిఎం కార్డులు లభ్యమయ్యాయి. వైజాగ్‌లోనూ ఇటువంటి నేరగాళ్ల దొరికిపోయారు. ఇదే సమయంలో కాంబోడియా దేశంలో వుంటూ నేరాలకు పాల్పడుతున్న కొందరు నేరగాళ్లను ఆయా నగరాల పోలీ సులు పట్టుకోగా ఇప్పుడు దుబాయ్‌లో వుంటూ సైబర్ నేరాలకు పాల్పడే వారిని పట్టుకునేందుకు సిఎస్‌బి రెడీ అవుతోంది. ఇదే సమయంలో మరికొన్ని దేశాలలో వుండే సైబర్ నేరగాళ్ల భరతం పట్టేందుకు కూడా సిఎస్‌బి సిద్ధమవుతోంది.



సబ్బవరం ఆరిపాక శ్రీ భువనేశ్వరిదేవి అమ్మవారి పీఠాన్ని విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈయనతోపాటు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.
- విశాఖపట్నం, ప్రభాతవార్త




ఎన్నికల అనంతరం విశాఖపట్నం వచ్చిన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డికి విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన కెకె రాజు, వైసీపీ శ్రేణులు. విశాఖపట్నం, ప్రభాతవార్త

## టిడిపి అధినేత చంద్రబాబును కలిసిన అనిత



8లో

## ఎన్నికల్లో కూటమిదే విజయం

- దక్షిణ నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ
- కూటమి నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం





8లో

## కూటమి శ్రేణులకు అండగా ఉంటా

- భీమిలి అసెంబ్లీ అభ్యర్థి గంటా - వాల్తేరు క్లబ్‌లో ఆత్మీయ సమావేశం



10లో

## కొత్తపల్లి జలపాతంలో .. అల్లూరి కలెక్టర్ కుటుంబం షికారు



9లో

## పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలి

- జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ ... జిల్లా పోలీసు అధికారులతో సమావేశం




8లో

## మోదకొండమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

కిటకిటలాడిన ఆలయ పరిసర ప్రాంతాలు.. ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ సభ్యులు





9లో

## సింహాచలేశున్ని దర్శించుకున్న సుప్రీం కోర్టు జడ్జి

గర్భగుడిలో ఆశీర్వచనాలు అందజేసిన ఆలయ అర్చకులు



9లో

## అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు



-మాల్దీవులు, కొమోరిన్, దక్షిణ బంగాళాఖాతం వరకు విస్తరణ
- 22 నాటికి అల్పపీడనం ఏర్పడే అవకాశం
- అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు
- వెల్లడించిన వాతావరణ శాఖ

8లో

## సర్వం అవినీతే... ఏసీబీ జాడేది!

- జివిఎంసిలో అవినీతి అనకొండలు.. జోన్-2లో టౌన్ ప్లానింగ్ విభాగంలో పెచ్చుమీరుతున్న వైనం



10లో

## నూకాంబిక ఆలయం కిటకిట

- మండుటెండను సైతం లెక్క చేయక క్యూ లైన్లో భక్తులు



10లో

## కూలిపోతే ఎవరు బాధ్యులు?

మునగపాక మదుం వద్ద పొంచి ఉన్న ప్రమాదం



8లో

## ఎర్నిమాంబ వార్షిక జాతర మహోత్సవాలు

- అమ్మవారి సేవలో పాల్గొన్న వంశీకృష్ణ శ్రీనివాస్



8లో

# ఎర్నిమాంబ వార్షిక జాతర మహోత్సవాలు

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో కొలువైవున్న శ్రీ ఎర్నిమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం సందర్భంగా దక్షిణ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ ఆదివారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. వచ్చే సంవత్సరం జాతరను మరింత ఘనంగా జరిపించేందుకు తనవంతు కృషి ఉంటుందని ఈ సందర్భంగా వంశీకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ, బిజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అండమాన్‌ను తాకిన నైరుతి రుతుపవనాలు

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

అండమాన్‌ను నైరుతి పవనాలు తాకాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అవి మాల్దీవులు కొమోరిన్ , దక్షిణ బంగాళాఖాతంలో విస్తరించనున్నాయని తెలిపారు. ప్రీమాన్‌సూన్ సీజన్‌లో తొలి అల్పపీడనం మే 22 నాటికి నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం వుందన్నారు.దక్షిణ ఛత్తీస్‌గడ్, తెలంగాణ, రాయలసీమ మీదుగా సగటు సముద్ర మట్టానికి 3.1కి.మీ ఎత్తులో బలహీనపడ్డ ద్రోణి అని, ఏపీ యానాంలో అగ్నేయ-నైరుతి దిశగా వీస్తున్న గాలులు అని తెలిపారు. ఆదివారం సత్యసాయి ఉమ్మడి కడప, తిరుపతి జిల్లాలకు వర్షసూచన వుందని, అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడతాయని తెలిపారు. శ్రీకాకుళం, అల్లూరి మన్యం, అనకాపల్లి కాకినాడ, తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి, కోనసీమ,ఏలూరు, కృష్ణా నెల్లూరు, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో తెలికపాటి వర్షాలు కురుస్తాయని విపత్తుల సంస్థ ఎండీ ఒక ప్రకటనలో తెలిపారు.

# పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించాలి

అనకాపల్లి, మే 19, ప్రభాతవార్త

జూన్ 4వ తేదీన 2024 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు రానున్న సందర్భంగా జిల్లా పోలీసులు అప్రమత్తంతో వ్యవహరించాలి అని జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ వెల్లడించారు. ఆదివారం జిల్లా పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నుంచి ఎగ్జిట్ పోల్స్, 4వ తేదీన సార్వత్రిక ఎన్నికల ఫలితాలు రానున్న సందర్భంగా తదుపరి రోజుల్లో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ర్యాలీలు, ఊరేగింపులు, పండుగలలో స్టేజ్ ప్రోగ్రాములకు అనుమతులు లేవని, పెట్రోల్ బంకులలో లూజ్ పెట్రోల్ అమ్మకాలు అనుమతించకూడదని బాణాసంచా తయారీ దుకాణాలను తనిఖీలు చేయాలని, వాటి అమ్మకాలపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగింది. వారు ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే జిల్లా నుంచి బహిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల్లో దాబాలు హోటల్లు పాన్‌షాప్‌లలో అక్రమ మద్యం లభ్యం కాకుండా జూదం, కోడిపందాలు, కాయిన్ గేమ్, బెట్టింగ్ మొదలైన చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో పోలీసు పికెట్, పెట్రోలింగ్ చెక్ పోస్టులను ప్రణాళికతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించేవారు ప్రజలను ఇబ్బంది పెట్టే వారిని గుర్తించి వారి కట్టడికి బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు. ఎస్.హెచ్.ఓ/ఎస్సైలు గ్రామ స్థాయిలో వివిధ వర్గాల ప్రజలతో సమావేశాలు నిర్వహించి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సెక్షన్ 144సిఆర్ పిసి , 30 పోలీస్ యాక్ట్ బౌండ్ డౌన్ గురించి వివరించి చట్టాలను ఉల్లంఘించిన ఎడల ఉల్లంఘన వాటి పరిణామాలు చట్టపరంగా తీసుకునే కఠిన చర్యలు గురించి వివరించాలని పోలీసు అధికారులకు తెలియజేశారు. ప్రజలను రెచ్చగొట్టే సందేశాలు , నిరాధార ఆరోపణలు మొదలైన వాటిని సామాజిక మాధ్యమాల వేదికపై ప్రచారం చేయకూడదని అలా చేసిన ఎడల కఠినమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడం జరిగింది. అనుమతి లేకుండా ర్యాలీలు ఊరేగింపులు సమావేశాలు, బాణాసంచా కాల్చడం నిషేధమని, అలాంటివి ప్రోత్సహించి నిర్వహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయన్నారు. 2014, 2019 సాధారణ ఎన్నికలు , 2021 స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఎఫ్ఐఆర్ , ఇతర రికార్డులలో మునుపటి ఎన్నికల నేరాలు నిందితులను గుర్తించి వారి ప్రస్తుత కార్యకలాపాలపై నిఘా ఉంచి అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థుల గెలుపు ఓటములపై బెట్టింగ్‌లు నిర్వహించడం, పాల్గొనడం నేరమన్నారు. అటువంటి వారిపై నిఘా ఉంచడమే కాక చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, వారి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తమ అధికార పరిధిపై పూర్తి నియంత్రణ కలిగి ఉండాలని తమ పరిధిలోని లాడ్జీలు చౌల్ట్రీలు, కళ్యాణ మండపం మొదలైన చోట అపరిచిత వ్యక్తులు అనుమానిత వ్యక్తులను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగ కుండా తగు చర్యలు తీసుకోవాలని గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్‌లు, అనుమానాస్పద గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టాలన్నారు. అదనపు ఎస్పీలు బి. విజయభాస్కర్, వి. సత్యనారాయణరావు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్. అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె వి సత్యనారాయణ నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జిఆర్ఆర్ మోహన్, డిటిసి డీఎస్పీ డి. రామవర్మ, దిశ డీఎస్పీ ఎం. ఉపేంద్ర బాబు, ట్రైనీ డీఎస్పీ భవ్య, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్ అప్పలనాయుడు కుమార స్వామి,గణేష్ సతీష్, మన్మధరావు, రామారావు, రఘువర్మ, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో కూటమిదే విజయం




విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

కూటమిదే విజయం అని దక్షిణ నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆయన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన, బిజేపీ ఉమ్మడి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు అధ్యక్షతన ప్రధాని నరేంద్ర మోదీ, పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి ప్రభుత్వం ఏర్పడబోతుందన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో అరాచక పాలనను అంతం చేయడానికి కష్టపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఓటమి అర్థమై పోలింగ్ రోజు మధ్యాహ్నం నుండే వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు పోలింగ్ బూతులు వదిలేసి వెళ్లిపోయారన్నారు. జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు ఇప్పటికే పీకేశారు. జగన్ ప్రమాణం లండన్‌లోనే ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్లు , మాజీ కార్పొరేటర్లు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా అధినేత చంద్రబాబును కలిసిన అనిత

నక్కపల్లి, మే 19, ప్రభాతవార్త

తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో పాయకరావుపేట కూటమి అభ్యర్థి వంగలపూడి అనిత ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పాయకరావుపేటలో తాను భారీ మెజార్టీ సాధించబోతున్నట్లు ఆమె వివరించారు. రాష్ట్రంలో కూటమి తిరుగులేని విజయాన్ని సాధిస్తుందని అధినేత చంద్రబాబు అనితకు చెప్పారు. చంద్రబాబు ఆశీస్సులు పొందడం ఎంతో సంతోషంగా ఉందని అనిత పేర్కొన్నారు.

# ఈ సమయంలో విదేశీ పర్యటనలా...?

## జేడీ లక్ష్మీనారాయణ

విశాఖపట్నం,మే 19 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పై జై భారత్ నేషనల్ పార్టీ అధ్యక్షుడు మాజీ జేడీ లక్ష్మీనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం ఆయన విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో జరిగిన హింసను తీవ్రంగా ఖండిస్తున్నా న్నమన్నారు. ఇటువంటి ఘటనలు జరుగుతున్నప్పుడు సీఎం విదేశీ పర్యటనలకు వెళ్లడమేమిటని ప్రశ్నించారు. జగన్‌రాష్ట్రంలో ఉండాలని శాంతి భద్రతలను కాపాడవలసిన ముఖ్యమంత్రి ఆయన మంత్రులేనని తెలిపారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత ఒకరిపై ఒకరు దాడులు చేసుకోవడం ఆయన ఖండించారు. పగలు, ప్రతీకారాలతో రాజకీయ పార్టీలు పగతీర్చు కోవడం సిగ్గుతో తలదించుకోవలసిన విషయమన్నారు.

### 144 సెక్షన్ ఎక్కడ...

రోడ్ల మీద రాళ్ళుపట్టుకొని దండయాత్రలు చేయడం మనం లైవ్‌లో చూశామని ఆయా పార్టీల నేతల దాడులను నియంత్రించలేక పోయాయని లక్ష్మీనారాయణ విమర్శించారు. దాడులకు పాల్పడిన వారిని పార్టీ నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని ప్రశ్నించారు. పోలింగ్ రోజున 144 సెక్షన్ ఉంటే ఉందని కాక ఎక్కడా అమలు కాలేదన్నారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో ఓటు వేసే ఓటర్లు ప్రధానంగా డబ్బులను విచ్చలవిడిగా ఖర్చు పెట్టారన్నారు. జూన్ 4న కౌంటింగ్‌ఉందని ఆరోజు కూడా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అల్లర్ల ఘటనలపై సిట్ కూడా త్వరగా విచారణ జరిపి ఎలక్షన్ కమిషన్‌కు నివేదిక ఇవ్వాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రామ పెద్దలతో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గపూర్ సమావేశం



యలమంచిలి, మే 19, ప్రభాతవార్త

యలమంచిలి మండలంలోని ఏటికొప్పాక గ్రామంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గపూర్ గ్రామ పెద్దలతో రాజకీయ పక్షాలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రేంజ్ డీఐజీ విశాల్ గున్ని, అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళీకృష్ణ, ఆదేశాల ప్రకారం ప్రతి గ్రామంలోనూ బందోబస్తు ఏర్పాటు చేశామని గ్రామాలలో నాయకులకు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా గపూర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముసిందని వచ్చే నెల నాలుగున జరుగునున్న కౌంటింగ్ ప్రక్రియను కూడా ప్రశాంతంగా ముగించాలని గ్రామాన్ని ప్రశాంత వాతావరణంలో ఉంచాలని కోరారు. గ్రామంలో ఎటువంటి ఊరేగింపులు సమావేశాలు నిర్వహించరాదని అన్నారు గ్రామంలో పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేశామని ఇటువంటి అవాంఛనీయ సంఘటనలో జరిగిన ఉపేక్షించేది లేదని తెలిపారు. ప్రధాన రాజకీయ పక్ష నాయకులు కవ్వింపు చర్యలకు పాల్పడరాదని అట్ల ఎవరైనా పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై సింహాచలం రాజకీయపక్ష నాయకులు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి



యలమంచిలి, మే 19, ప్రభాతవార్త

పట్టణములో వాసవి దేవాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలలో భాగంగా ఆదివారం అమ్మవారి ఆలయంలో అష్టదళ పద్మ సేవ ఘనంగా నిర్వహించారు. సుమారు 108 మంది భక్తులు వెండి పుష్పాలుచే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి అమ్మవారిని భక్తులు భారీ ఎత్తున దర్శించుకుని అమ్మవారి తీర్థప్రసాదాలు సేకరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బజారు జంక్షన్ వద్ద మజ్జిగ వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్ల అనకాపల్లిలో సుందరయ్య వర్ధంతి



మునగపాక, మే 19, ప్రభాతవార్త

దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు నేత, స్వాతంత్ర సమరయోధులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమం మునగపాక మండలంలో గవర్ల అనకాపల్లి గ్రామంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు సుందరయ్య జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు, సుందరయ్య చిత్రపటం డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోకనాథం ముఖ్యఅతిథిగా హాజరై సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సుందరయ్య ఆదర్శప్రాయమైన జీవితం గడిపారని,విలువలతో కూడిన రాజకీయాలు కు నిలువెత్తు నిదర్శనమని,విద్యార్థి దశనించే స్వాతంత్రోద్యమంలో పాల్గొని సమా జం పట్ల తన కర్తవ్యాన్ని నిర్వహించారని ఆయన అన్నారు. దేశంలో నేడు భ్రష్టు పట్టిన రాజకీయాలలో ఆదర్శప్రాయంగా సమాజ సేవకే తన యావదాస్తిని, జీవితాన్ని త్యాగం చేసిన సుందరయ్య లాంటి మహనీయులను స్మరించుకోవటం నేటి తరానికి ఎంతైనా అవసరం అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.వి శ్రీనివాసరావు, గనిశెట్టి సత్యనారాయణ,ఆళ్ల మహేశ్వరరావు,రామలక్ష్మి,దాడి రమణబాబు,ఆళ్ల వెంకటేష్,కె. పెదబాబు,పి. భాగేశ్వరరావు,దొడ్డి సూర్యనారాయణ,దొడ్డి అప్పారావు,ఆళ్ల సూరిబాబు,కాండ్రేగుల వెంకట రెడ్డి,మళ్ళ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కూలిపోతే...ఎవరు బాధ్యులు

## మునగపాకకు పొంచివున్న ప్రమాదం



మునగపాక, మే 19, ప్రభాతవార్త

మునగపాక పెద్ద మదుం వద్ద ప్రమాదం పొంచి ఉంది. ఎప్పుడో బ్రిటిష్ హయాంలో నిర్మించిన ఈ పురాతన బ్రిడ్జి శిధిలావస్థలో కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. బ్రిడ్జి కింద నిరంతం సాగునీరు ప్రవహిస్తున్న కారణంగా బ్రిడ్జి కింది భాగం పూర్తిగా దెబ్బతింది. చాలా కాలంగా వివిధ పార్టీల నాయకులు ఈ బ్రిడ్జి విషయమై అధికారులు వద్ద ఆందోళన వ్యక్తం చేసినా స్పందన లేకపోవడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అచ్యుతాపురం సెజ్‌లో కర్మాగారాలన్నింటికీ ఇదే ప్రధాన రహదారి. అనకాపల్లి నుంచి పూడిమడక వరకూ మధ్యలో ఉన్న సుమారు 50 గ్రామాల ప్రజలు ఈ మదుం మీదుగా రాకపోకలు సాగిస్తున్నారు. బ్రిడ్జి నిర్మించి సుమారు వంద సంవత్సరాలు కావస్తోంది. హెవీ వెయిట్ లారీలు ఈ బ్రిడ్జి మీదుగా వెడుతున్నపుడు ఇది కంపిస్తుంది. ఈ బ్రిడ్జి కూలిపోతే ఏంటి పరిస్థితి? ప్రత్యామ్నాయంగా మరో రోడ్ కూడా లేదు. సెజ్‌లో కంపెనీలు చుట్టూ తిరిగి యలమంచిలి మీదుగా రాకపోకలు సాగిస్తాయి. వారికేం ఇబ్బంది లేదు. మరి రాకపోకలు సాగించే 50 గ్రామాల ప్రజలు పరిస్థితి ఏంటి? వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో బ్రిడ్జి కూలి ప్రమాదం సంభవిస్తే ఎవరు బాధ్యత వహిస్తారు? అలాగే ఈ హెవీ లోడ్ వాహనాల కారణంగా సబ్ స్టేషన్ నుంచి మునగపాక వరకూ రోడ్ ఒకవైపు కుంగిపోయి ఉంది. అప్రమత్తంగా లేకపోతే ఇక్కడ ప్రమాదాలు సంభవిస్తాయి. ప్రధానంగా ఈ రహదారిలో హెవీ లోడ్ వాహనాలను నిలుపు చేయాలి. దీనికోసం పార్టీలకు అతీతంగా ఉద్యమం చేపడితేనే అధికార యంత్రాంగం దిగి వస్తుంది. చైతన్య వంతమైన మునగపాక గ్రామస్తులే ఈ విషయంలో చొరవ చూపి ముందడుగు వేయాలని అన్ని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి

చింతూరు, మే19, ప్రభాతవార్త




అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఆదివారం చింతూరులోని శ్యామల వెంకటరెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. పల్లపు వెంకట్ అధ్యక్షతన జరిగిన సభలో సీనియర్ నాయకులు వై.శ్రీనివాసరావు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం సాదాసీదాగా నిరాడంబరంగా జరిగిందని అన్నారు. పార్లమెంటు సమావేశాలకు సైకిల్ పైనే వెళ్ళేవారని ప్రభుత్వం సొమ్మును తన ఎప్పుడు ఖర్చు చేసేవారు కాదన్నారు. స్వతంత్ర సమరయోధుడు కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముర్రం రంగమ్మ, నాయకులు పాండ్రుమ్ సుబ్బారావు, కారం సుబ్బారావు, పోడియం లక్ష్మణ్, పెద్ద రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుందరయ్య వర్ధంతి



భీమునిపట్నం, మే 19, ప్రభాతవార్త

తగరపువలస పీడిత ప్రజల ప్రియతమ నేత, దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, అమర జీవి పుచ్చల పల్లి సుందరయ్య వర్ధంతిని ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం, భీమిలి జోన్ నాయకులు రవ్వ నరసింగరావు, ఎస్.అప్పల నాయుడు మాట్లాడుతూ సుందరయ్య జీవితం నేటికీ స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. నాడు సుందరయ్య రాసిన విశాలాంధ్రలో ప్రజారాజ్యం పుస్తకంలోని అనేక అంశాలు నేటికీ మననం చేసుకోవాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. ప్రజల చేతికి అధికారం రావాలంటే పంచాయితీ వ్యవస్థ బలపడాలని సుందరయ్య బలంగా నమ్మారని నొక్కి చెప్పారు. 18 ఏళ్ళు దాటిన వయోజునులం తా గ్రామ సభల్లో భాగస్వామిగా ఉండాలని ఆయన కోరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్య కర్తలు, సాను భూతి పరులు కర్రిరాము, జీరు సత్యారావు, కానూరి రమణ, ఆనంద్, సూరి బాబు, సన్యా సప్పడు తది తరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామ దేవతల పండుగ

భీమునిపట్నం, మే 19, ప్రభాతవార్త



భీమునిపట్నం మండలం బీచ్ రోడ్డులోని మంగమారిపేట గ్రామ దేవత శ్రీ ఎర్నిమాంబ సహిత ఏడు అమ్మవార్ల వార్షిక పసుపు కుంకుమ సమర్పణ ఉత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. అర్చకులు అమ్మవార్లకు మంగళస్నానం చేసి, ప్రత్యేకంగా అలంకరించి, పూజ అభిషేకాలు చేశారు. గ్రామస్తులు వేలాదిగా తరలి వచ్చి చీరలు చూపి పసుపు కుంకంలు, పండ్లు కాయలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ డి. అచ్చారావు, గ్రామ పెద్దలు వాసుపల్లి నూకరాజు, వాసుపల్లి నల్ల బాబు, మేరుగు అప్పన్న, మత్స్యకార సొసైటీ చైర్మన్ గరికిన ఎల్లయ్య, ఇతర ప్రతినిధులు వాసుపల్లి నర్సింగరావు, బడే చిన్నారావు, సూరత్ నూకరాజు, సూరాడ పరదేశి, వాసుపల్లి వెంకట్, వాసుపల్లి నాగరాజు, మేరుగు అప్పల రాజు, మెరుగు చిన్నారావు, దూడ నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

# సతీ సమేతంగా వెంకన్న సన్నిధిలో అవంతి



భీమునిపట్నం, మే 19, ప్రభాతవార్త

మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు సతీ సమేతంగా తిరుపతిలో ఏడు కొండలు పై కొలువైన వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని వేద పండితులు మంత్రోచ్చారణలో స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

# గంటాకు అనంతుని చిత్రపటాన్ని బహూకరించిన పద్మనాభ ఎంపీటీసీ లక్ష్మీ నాయుడు

భీమునిపట్నం, మే19, ప్రభాతవార్త



పద్మనాభ మండలం పద్మనాభం గ్రామంలో వెలిసిన శ్రీ కుంతి మాధవ స్వామి చందనోత్సమునకు విచ్చేసిన ఓటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ అర్చకులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామివారి చిత్రపటాన్ని పద్మనాభ ఎంపీటీసీ లక్ష్మీ నాయుడు గంటాకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ తెలుగు యువత అధ్యక్షులు కెవి సత్యనారాయణ పుప్పాల రవణ మహంతి శివాజీ నాయకులు మజ్జి నందేశ్ కృష్ణాపురం సుంకర అచ్చం నాయుడు పాల్గొన్నారు.

# చందనోత్సవములో పాల్గొన్న పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు



భీమునిపట్నం, మే 19, ప్రభాతవార్త

పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో వెలిసియున్న శ్రీ కుంతీ మాధవ స్వామి ఆలయంలో జరిగిన చందనోత్సవము లో పద్మనాభ ఎంపీపీ పాల్గొన్నారు. అర్చకులు వేదమంత్రాలతో స్వామికి ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మహేష్ కృష్ణాపురం మాజీ సర్పంచ్ బోలె అప్పలనాయుడు పద్మనాభ సర్పంచ్ టీ పద్దు సినీ నిర్మాత చిట్టి రాజు పాల్గొన్నారు.

# రేవిడి వెంకటాపురం గ్రామంలో మెడికల్ క్యాంపు

భీమునిపట్నం, మే 19, ప్రభాతవార్త



రేవిడి వెంకటాపురం గ్రామంలో నిమ్మాన్ ఆర్గనైజేషన్, ఆదిత్య బిర్లా ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేవిడి జడ్పిహెచ్ఎస్ స్కూల్లో మెడికల్ క్యాంపు, ఏవేర్నెస్ ఆన్ మినిస్ట్రీ హెల్త్ కార్యక్రమం జరిగినది ఈ మెడికల్ క్యాంపులో 12 నుంచి 18 సం.ల ఆడపిల్లలు, గ్రామంలో మహిళలు పిల్లలు పురుషులు పాల్గొన్నారు మెడికల్ క్యాంపుకు హాజరైన రోగులకు మేడికోవర్ డాక్టర్లు శాంతి, కళ్యాణ్, వారి సిబ్బంది వైద్య పరీక్షలు చేసి ఈసీజీ షుగర్ బీపీ టెస్టు నిర్వహించి అవసరమైన వారికి టాబ్లెట్స్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో రేవిడి వెంకటాపురం సర్పంచ్ కె రమణ ఎంపిటిసి ఎస్ సురపుడు ఎం.అప్పారావు ఎం.సత్యనారాయణ నిమాన్ సంస్థ మేనేజర్ సిహెచ్ శ్రీధర్, ఎస్ఓఎస్ సంస్థ నుంచి ఆదిలక్ష్మి మనీ పాల్గొన్నారు.

# పద్మనాభం కుంతీ మాధవస్వామి ఆలయంలో ఘనంగా చందనోత్సవం

## స్వామి వారి దర్శనం చేసుకున్న గంటా



భీమునిపట్నం, మే 19, ప్రభాతవార్త

పద్మనాభం మండలం పద్మనాభం గ్రామంలో వెలిసిన శ్రీ కుంతీ మాధవ స్వామి ఆలయంలో వైశాఖ శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని స్వామికి నిర్వహించిన చందనోత్సవ కార్యక్రమము ఎంత వైభవంగా కడు రమ్యంగా జరిగినది ముందుగా కుంతి మాధవస్వామి మూలవిరాట్కు అభిషేకాలు నిర్వహించి విశేష అర్చనలు చేసిన అనంతరం చందనముతో స్వామిని అద్భుతంగా అలంకరించి పేద పండితులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు స్వామి దర్శనం కల్పించారు ఈ చందనోత్సవ కార్యక్రమము తిలకించుటకు జిల్లాలు దాటి ప్రత్యేకంగా భక్తులు వచ్చి దర్శించుకున్నారు.ఈ అద్భుతమైన చందనోత్సవమును తిలకించుటకు భీమిలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు పద్మనాభం వచ్చి స్వామివారి చందనోత్సవ దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం మండల టిడిపి అధ్యక్షులు కోరాడ రమణ మాజీ జడ్పిటిసి కే దామోదరరావు సీనియర్ టిడిపి నాయకులు మజ్జి నందేశ్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కే నగేష్ కుమార్ తుని వలస గ్రామ మాజీ సర్పంచ్ గులమజ్జి మహేష్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు ఓళ్ల నందిని మండల తెలుగు యువత అధ్యక్షులు కెవి సత్యనారాయణ మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోకర సన్నీ బాబు విశాఖ జోన్ మొదటి వార్డ్ జనసేన అధ్యక్షులు పరిమి భువనేశ్వరి తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు పుప్పాల రమణ పద్మనాభ ఎంపీటీసీ లక్ష్మీ నాయుడు తర్లువాడ సర్పంచ్ బిఆర్‌బి నాయుడు ఆనందపురం టిడిపి సీనియర్ నాయకులు మహంతి శివాజీ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సుమంత్ నాయుడు సంఘ శ్రీను, కొవ్వాడ కోన శీను పాల్గొన్నారు.

# కొనసాగిన సమ్మర్ క్యాంపు




నర్సీపట్నం, మే 19, ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయాధికారి పీ.దమయంతి ఆధ్వర్యంలో ఆదివారం సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలచేత కథలు చదివించారు. అలాగే విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి.ప్రభాకర్ స్నేహం విలువ తెలియచేసిన కథను పిల్లలకు చెప్పారు. అనంతరం పిల్లలచేత దేశ భక్తి గీతాలు పాడించారు. చివర్లో రిక్రియేషన్ గేమ్ ఆడించారు. గ్రంథాలయంలో ఉన్న దేశనాయకుల ఫొటోలను చూపించి రోజుకొక్కరి జీవిత విశేషాలు రాసుకురమ్మని గ్రంధాలయధికారిణి సూచించారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంపు



నర్సీపట్నం, మే 19, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో నింజాస్ అకాడమీ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు కొనసాగుతుంది. ఆదివారం ఉదయం క్రీడాకారులకు ఉచిత డైట్ గుడ్డు, పండ్లు, కేక్స్, బిస్కెట్ వంటి బ్రేక్ ఫాస్టు అందజేశారు. అకాడెమీ డైరెక్టర్స్‌లు సుతాపల్లి శ్రావణ్, వెలగా జగన్నాథ్, పారుపల్లి శ్రీనివాస్, సీనియర్ కోచ్ శేఖర్, ఎన్ఐఐఎస్ మహిళా కోచ్లు కృష్ణవేణి, ప్రియాంకతో పాటు 70 మంది క్రీడా కారులు పాల్గొన్నారు. ప్రతి రోజు శిక్షణతో పాటు డైట్ పిల్లలకు పంచడం చాలా ఆనందంగా ఉందని డైరెక్టర్స్ తెలిపారు. కరాటే, బాక్సింగ్, వూషూ, థాయికొండో యోగా, కిక్ బాక్సింగ్, వాలీబాల్, షటిల్, చెస్, కేరమ్స్ వంటి ఇండోర్ గేమ్స్ వాటిలో శిక్షణ ఇస్తున్నారు. అలాగే చెట్టుపల్లి, గొలుగొండ, మాకవరపాలెం లో కూడా క్యాంప్లు జరుగుతున్నాయని శాప్ కోచ్ అబ్బు తెలిపారు. మొత్తం మీద వివిధ మండలాల్లోని 12 సమ్మర్ క్యాంప్ల నుండి 500కు పైగా శిక్షణ పొందుతున్నారు.

# వేసవిలో కొనసాగుతున్న హాకీ క్యాంప్

నక్కపల్లి, మే 19, ప్రభాతవార్త



నక్కపల్లి మండల కేంద్రంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు హాకీ క్రీడా ప్రాంగణంలో జిల్లా స్పోర్ట్స్ ఆథారిటి అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో కోచ్ రాంబాబు పర్యవేక్షణలో వేసవి హాకీ కోచింగ్ క్యాంప్ ప్రారంభం అయింది. ఈ సందర్భంగా డిఎస్డివో వెంకటరమణ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులుకు ఈ వేసవి హాకీ కోచింగ్ క్యాంపు అన్నివిధాలా ఉపయోగమనీ ఇప్పటికే ప్రతి రోజు ఉదయం 5నుండి 7వరకు సాయంత్రం 4నుండి 6 వరకు ఈ క్యాంపు కొనసాగుతుంది అని చెప్పారు. నక్కపల్లి పరిసర ప్రాంత క్రీడాకారులుకు హాకీలో ప్రత్యేకంగా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని బియస్ హాకీ ఫౌండర్ సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు, కార్యదర్శి తాతాజీ, నానాజీ, రామచంద్ర రావు, రజిత్, క్రీడాకారులు తల్లిదండ్రులు, డిస్టిక్ స్పోర్ట్స్ ఆథారిటి ఆధ్వర్యంలో సమ్మర్ హాకీ క్యాంప్ కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్డివో వెంకటరమణ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులుకు ఈ సమ్మర్ హాకీ కోచింగ్ క్యాంపు అన్నివిధాలా ఉపయోగం అని ఇప్పటికే ప్రతి రోజు ఉదయం 5నుండి 7వరకు సాయంత్రం 4నుండి 6 వరకు ఈ క్యాంపు కొనసాగుతుంది అని నక్కపల్లి పరిసర ప్రాంత క్రీడాకారులుకు హాకీలో ప్రత్యేకంగా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుంది అని, బియస్ హాకీ ఫౌండర్ సూరిబాబు, అధ్యక్షులు చిన్న అప్పారావు,కార్యదర్శి తాతాజీ, నానాజీ, రామచంద్ర రావు, క్రీడాకారులు తల్లిదండ్రులు, దాతలు క్రీడాకారులు కు ప్రతిరోజూ అల్పాహారం అందించి మరింతగా ప్రోత్సాహం అందించడమే కాకుండా క్రీడాకారులుకు కావలసిన సామాగ్రి దాతలు సహాయం తో జరుగుతుంది. ఈ ప్రత్యేక సమ్మర్ హాకీ కోచింగ్ క్యాంప్ ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ క్యాంపు నెలరోజులు పాటు జరుగుతుందని అన్నారు. క్రీడాకారులు కు ప్రతిరోజూ అల్పాహారం అందించి మరింతగా ప్రోత్సాహం అందించడమే కాకుండా క్రీడాకారులుకు కావలసిన సామాగ్రి దాతలు సహాయంతో జరుగుతుంది.

## అక్కరకు రాని ప్రభుత్వ అతిథి గృహం..

అనందపురం, మే 19, ప్రభాతవార్త



ప్రభుత్వ కార్యాలయాల సముదాయం వద్ద లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ అతిథి గృహం నిరుపయోగంగా పడి ఉంది. జిల్లా కేంద్రాల నుంచి ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు ఇక్కడకు విధి నిర్వహణ కోసం వచ్చినప్పుడు వారికి ఆతిధ్యం కల్పించడానికి జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో వసతి గృహానిన నిర్మించడంలో ఉన్న శ్రద్ధ దాని నిర్వహణలో లేకపోవడంతో చాలా ఏళ్ళుగా అతిధి గృహం నిరుపయోగంగా పడి పట్టించుకోకపోవడంతో ప్రస్తుత శిధిలావస్థకు చేరుకుంది భవనం యొక్క తలుపులు కిటికీలు ఇతర సామాగ్రి పూర్తిగా పాడయ్యాయి విద్యుత్ బిల్లులు చెల్లింకపోవడంతో భవనం లోపల భాగమంతా దుమ్మి దూళితో నిండిపోవడంతో లోపలకు అడుగు పెట్టలేని పరిస్దితి నెలకొంది. అతిధి గృహం బయట ప్రాంగణమంతా తుప్పలు పిచ్చి మొక్కలతో నిండిపోయి బూత్ బంగళాను తలపిస్తోంది. ప్రతిరోజు ప్రతినిధులు చేరుకుంటున్నా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో అతిధి గృహం అలంకార ప్రాయంగా మిగిలింది. ఇప్పటి కైనా ప్రజా ప్రతినిధులు స్పందించి అతిధి గృహాన్ని వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

## పూర్వవిద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం

అనందపురం, మే 19, ప్రభాతవార్త



పూర్వవిద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మండలంలోని గొట్టుపల్లి ఉన్నత పాఠశాలలో 2008-2009 విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్ధులు ఆదివారం మండంలోని గుడిలోవలో ఉన్న రంగనాథ స్వామి ఆలయం ప్రాంగణంలో కలుసుకొని ప్రేమ, ఆప్యాయతలను పంచుకున్నారు. ఈసందర్భంగా స్నేహితులు తమ గత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. 15ఏళ్ల అనంతరం కలవడం ఎంతో ఆనందంగా ఉందని గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు తమ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు, రోజంతా ఆటపాటలతో గడిపి సహభంకిత భోజనం చేశారు. తమ స్నేహం ఎల్లకాలం ఇలాగే ఉండాలని కోరుకుంటూ ఒకరికి ఒకరు వీడ్కోలు చెప్పుకున్నారు.

## ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

ఆరిలోవ, మే 19, ప్రభాతవార్త



ఆరిలోవ స్కిల్ డెవలప్‌మెంట్ వద్ద ఉన్న వాకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ముడసర్లోవ వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఓట్లు ద్వారా ప్రశాంతంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో మొత్తం 126 సభ్యులకు గాను 117 మంది సభ్యులు తమ ఓటు హాక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షుని పదవికి పోటీ చేసిన పల్ల శ్రీనివాసరావు, వి.వి.యస్. మూర్తిపై గెలుపొందారు. గౌరవ అధ్యక్షులుగా కొరకాన మోహానరావు, ప్రధాన కార్యదర్శిగా నాగులాపల్లి రవికుమార్, ఉపాధ్యక్షులుగా యం.వి. రమణ, కోశాధికారిగా చిట్టూరి సత్యనారాయణ, సలహాదారులుగా అల్లంపల్లి రాజుబాబు, గూడపాటి విక్టర్‌తో పాటు సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

## రాజకీయాలకే వన్నె తెచ్చిన నేత పుచ్చలపల్లి సుందరయ్య

ఆరిలోవ, మే 19, ప్రభాతవార్త



దేశ రాజకీయాలకే వన్నెతెచ్చిన నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం ఆరిలోవ జోన్ కార్యదర్శి వి. నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభను ఆరిలోవ బిఎన్ఆర్ నగర్ కాలనీలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ సుందరయ్య ఉన్నత కుటుంబంలో పుట్టిన నిరంతరం పేదల అభివృద్ధికి కృషి చేసేవారని, దున్నే వాడికే భూమి నినాదంతో వీర తెలంగాణా సాయుధ పోరాటానికి ప్రజల్ని సన్నద్ధం చేసి 10 లక్షల ఎకరాల భూమిని పంపిణీ చేశారన్నారు. నేటి యువతరం సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహించాలన్నారు. సిపిఎం నాయకులు జి. ప్రియాంక, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## చీకటిగా తెలుగుతల్లి పై వంతెన



విశాఖపట్నం,మే 19 ప్రభాతవార్త

తెలుగుతల్లి పై వంతెనపై విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో చీకటిమయంగా మారిపోయింది. ఈ వంతెనపై ఎప్పుడూ ఏదోఒక ప్రమాదాలు జరుగుతుట్టాయి. దీంతో పోలీసులు ఈ ప్రమాదాలను అరికట్టేందుకు ఈ వంతెనపై వేగాన్ని అరికట్టేందుకు అడ్డుగా స్టాపర్‌లను కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ జరగవలసిన నష్టం జరిపోతుంది. పోలీసులు మరో చర్యలుకూడా తీసుకున్నారు. రాత్రి 11గంటల తరువాత వంతెనపైకి ఎవరికీ అనుమతి కూడా నిలిపివేశారు. అలంటి వంతెనపై విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో రోడ్డంతా చీకటిమయం అయిపోయింది. ముందు ఏ వాహనం వెళ్ళుతుందో గుర్తించడం కూడా కొంత కష్టమైపోతుంది. ఎవరికీ ఎటు వంటి ప్రమాదం జరగకముందే వంతెనపై విద్యుత్ దీపాలు వెలిగితే మంచిదని వాహనచోదకులు అనుకుంటున్నారు.

## ఐఎన్ఎస్ జలశ్వను సందర్శించిన ఎన్‌సీసీ క్యాడెట్‌లు

విశాఖపట్నం,మే 19 ప్రభాతవార్త



ఈస్టర్న్ ఫ్లీట్‌కు చెందిన ఓడ ఐఎన్ఎస్ జలాశ్వను ఆదివారం ఈస్టర్న్ నేవల్ కమాండ్ హెడ్ క్వార్టర్స్‌లో ఎన్‌సీసీ క్యాడెట్‌లు సందర్శించారు. ఎడ్యుకేషనల్ టూర్‌లో భాగంగా సుమారు 100 మంది సీక్యాడెట్ కార్ప్స్ క్యాడెట్ల భారత నౌకాదళం యొక్క కార్యకలాపాలు, సముద్రలో లైఫ్ ఆన్‌బోర్డ్ షిప్‌లపై సమగ్ర అవగాహన వీరి ప్రధాన లక్ష్యం. సందర్శన సమయంలో క్యాడెట్‌లు ఓడ సిబ్బంది వివరాలు అడిగితెలుసుకున్నారు. భారత నావికాదళం చేపట్టిన కార్యకలాపాల యొక్క వివిధ డొమైన్‌లపై బ్రీఫింగ్‌లను స్వీకరించారు. వారు దేశం యొక్క ప్రయోజనాలను కాపాడటంలో సముద్ర భద్రతను ప్రోత్సహించడంలో మానవతా సహాయం విపత్తు సహాయక చర్యలలో పాల్గొనడంలో నావికాదళం యొక్క పాత్రపై వివరాలు కెడెట్లు అడిగారు.



క్యాడెట్‌లను నావికులు దినచర్యలు, విధులు బాధ్యత లతోసహా పని సంస్కృతి ఆన్‌బోర్డ్ షిప్‌ల వారి జీవలనసైలిగురించి కూడా తెలుసుకున్నారు. క్యాడెట్‌లు సుసంపన్నమైన ఇచ్చిన వివరాలకు క్యాటెట్‌లు కృతజ్ఞతలు తెలిపారు.



విశాఖపట్నంలోని నార్త్ నియోజకవర్గం పరిధి మురళీనగర్‌లో బాపు నాయుడు నివాసంలో ఇటీవల వారి కుమారుని వివాహం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసిన ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు వై వి సుబ్బారెడ్డి, ఆయనతోపాటు నార్త్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు చొక్కాకుల వెంకటరావు, వైసీపీ నాయకులు జీవీ ఇతర నాయకులు తదితరులు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

## వరాహ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న సుప్రీం కోర్టుజడ్జి

విశాఖపట్నం,మే 19 ప్రభాతవార్త



శ్రీ వరాహాలక్షీనరసింహస్వామిని సుప్రీం కోర్ట్ జడ్జ్ జస్టిస్ సందీప్ మెహబతా దంపతులు ఆదివారం దర్శించుకు న్నారు. వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం కార్యని ర్వహణాధికారి పాలూరి నరసిం గరావు స్వాగతం పలికారు. డిప్యూ టీ కమిషనర్ సుజాత ఆలయ సహాయ కార్యనిర్వహణ అధికారి ఆనంద్‌కుమార్ దేవస్థానం న్యాయ విభాగము సహాయ కార్యనిర్వహణాధికారి రమణమూర్తి ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు తోపటు వేదపండితులు నాదస్వరం, వేదమంత్రాలతో స్వాగతం పలికారు. ముందుగా శ్రీ జస్టిస్ సందీప్ మెహతా దంపతులచే కృస్తంభము ఆలింగనము చేయించిన అనంతరం వేదమంత్రాలతో బేడా ప్రదక్షిణ చేశారు. స్వామివారు అంతరాలయ దర్శనం అనంతరం అమ్మవారి వద్ద పూజలు చేయించి దేవస్థానం విశిష్టతను ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు తెలియజేశారు. వేద పండితులచే ఆశీర్వచనము అనంతరము స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి డిప్యూటీ కమిషనర్ సుజాత స్వామివారి చిత్రప టమును ప్రసాదములు అందజేశారు.

## విశాఖలో విజృంభిస్తున్న డెంగ్యూ వైరస్

### కేజీహెచ్ డెంగ్యూ వార్డులో రోగికి పరామర్శ - రూపాకుల రవికుమార్

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త



డెంగ్యూ జ్వరం (ఎడిస్) వైరస్ వలన వ్యాప్తి చెందుతుంది. ఎండాకాలంలో వర్షం రావడం వలన ఒక్కసారిగా టైగర్ దోమ విజృంభిస్తాయి ఇవి పగలు మాత్రమే మనుషులను వెంటాడి వేటాడి కసితో కుడతాయి. ఈ దోమ జీవితకాలము ఏడు రోజులు ఇవి ఎక్కువగా ఇంటిలోపల పనికిరాని కారు టైర్ల కొబ్బరి బొండాలు, పూలకుండీలు నీటి ట్యాంకులలో నిల్వ ఉన్న నీటిపై లార్వాను వృద్ధి చేస్తాయి. డెంగ్యూ వచ్చిన రోగికి తీవ్రమైన ఒళ్లు నొప్పులు తలనొప్పి, కళ్ళు నొప్పులు, శరీరం మీద దద్దుర్లు, అధిక శాతం వస్తాయి శరీరంలోని హిమోగ్లోబిన్ తగ్గి శరీరంలోని రక్తఫల కికలు ఒక్కసారిగా తగ్గుతాయి సకాలంలో గుర్తించని ఎడల రోగికి ప్రాణ నష్టం జరుగుతనని, దీనిని డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అంటారు. జ్వర పిడితునకు ప్రతిక్షణం శరీరం ఒతయు తడి గుడ్డతో తుడిచి అధిక జ్వరమును కట్టడి చేయాలి. ఈ వ్యాధిని కట్టడి చేయడానికి ముఖ్యంగా పరిసరాల శుభ్రత పాటించాలి. జ్వర లక్షణాలు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించి తగు సలహాలు వైద్యము పొందాలి ప్రజలంతా సహకరించి ఆ రోజున పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా శుభ్రం చేయాలి. దోమలు వ్యాప్త చెందకుండా మలేరియా శాఖ వారు మస్కిటో ఫాగును తరచుగా స్ప్రే చేయాలి శుభ్రత, అవగాహన ద్వారానే డెంగ్యూను కట్టడి చేయవచ్చు ఈకార్యక్రమంలో ఇల్లపు శ్రీను, లక్ష్మీకౌర్, టీ అవతార్ సింగ్, యువమోర్చా ప్రతినిధి గేదెల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నేడు చీడిపాలెంలో 104 వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మే 19, ప్రభాతవార్త

గడుఒకుర్తి పంచాయతీ చీడిపాలెం గ్రామంలో 20 తేదీ సోమవారం 104 వైద్యశిబిరం జరుగుతుందని లాగరాయి పిహెచ్‌సిల వైద్యులు డా,కె.ఉషశ్రీ, డా.నాగార్జున తెలిపారు. అనారోగ్య సమస్యలతో ఉన్నవారు వైద్యశిబిరం వద్దకు వచ్చి సేవలను పొందాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపద్యంలో వచ్చే జ్వరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అశ్రద్ధ చేయకూడదని డా.ఉషశ్రీ, డా.నాగార్జున తెలియజేస్తున్నారు.

## పాడేరులో 41వ ఎయిడ్స్ దీపస్మృత్యంజలి ర్యాలీ

పాడేరు,మే19,ప్రభాతవార్త:



41వ అంతర్జాతీయ ఎయిడ్స్‌దీపస్మృత్యంజలి పురస్కరించుకుని పాడేరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.జమాల్ భాషా ఆధ్వర్యంలో పాడేరు పట్టణంలో ఆదివారం రాత్రి కొవ్వొత్తు లతో ఎయిడ్స్‌దీపస్మృత్యంజలి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ పాడేరు ఐటిడిఎ కార్యాలయం నుంచి అంబేద్కర్ జంక్షన్ వరకూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఎయిడ్స్‌తో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు,ఆశలు,ఎంపిహెచ్ఎలు(మేల్),జిల్లా ఎయిడ్స్ కంట్రోల్‌సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు

పాడేరు,మే19,ప్రభాతవార్త



శ్రీ గోవిందమ్మ సమేత పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవాలు పాడేరు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆదివారం కన్నుల పండువగా భక్తుల సమక్షంతో ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం పాడేరు పట్టణం విశ్వబ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద కళ్యాణ మహోత్సవంతో పాటు భారీ అన్నసమారాధన కార్యక్రమం ఘనంగ నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారిని దర్శించుకోవడానికి పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు తదితరులు హాజరై స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్త జనం

పాడేరు,మే19,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని దర్శించుకోవడానికి భక్త జనం పోటెత్తారు.పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఉత్సవాలు ఎన్నికల కోడ్ అమలు లేకపోతే ఆదివారం నుంచి ఉత్సవాలు ప్రారంభం కావలసి ఉంది.అయితే వచ్చే నెల 9,10,11 తేదీల్లో పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఉత్సవాలు తేదీలు మార్పు చేసిన విషయం విధితమే.దీంతో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు ఆదివారం ఉదయం నుంచే ఆలయం వద్ద బారులు తీరారు.భక్తులు అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడంతో ఆలయంలో భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని ఆలయ కమిటీ సభ్యులు పంపిణీ చేసారు.ఇదిలా ఉండగా అమ్మవారి ఉత్సవాలకు అమ్మవారి విగ్రహాన్ని అలాగే ఆలయానికి ఆలయ కమిటీ ప్రత్యేక రంగులతో ముస్తాబు చేయడంతో అమ్మవారి విగ్రహం ఎంతో ఆకర్షణీయంగా భక్తులకు దర్శనం ఇచ్చారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రధానకార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,ప్రధానకార్యదర్శి యాదగిరి శ్రీనివాస్,కొమ్మోజి వెంకటరమణ,తమర్భప్రసాదనాయుడు,ఉప్పల వెంకటరత్నం,బాలన్న మాస్టర్,బాబూరావు, రాజబాబు, శ్రీనాథు శ్రీను,ఇందలశ్రీను,పోతురాజు,దాసరినాగు, నాని, తదితరులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేసారు.



విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు పెద్దకొత్తూరులో ఆది ఆంధ్ర యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన శ్రీ నూకాబింకమ్మవారు నెల పండుగ మహోత్సవంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు, వికెపిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకుల వెంకట్రావు స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు, చంద్రమౌళి 47వ వార్డు నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు, ఆలయ కమిటీ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు. (విశాఖపట్నం ప్రభాతవార్త)

## 22న కామ్రేడ్ బడుగు రామరాజ్యం 8వ వర్ధంతి

### మండల సిపిఐ కార్యదర్శి ఇరువాడ దేముడు వెల్లడి

కొయ్యూరు, మే19, ప్రభాతవార్త



ఈనెల22న దివంగత కొయ్యూరుమాజీఎంపిపి, ఉమ్మడివిశాఖజిల్లా సిపిఐ సహాయకార్యదర్శి కామ్రేడ్ బడుగురామరాజ్యం ఎనిమిదో వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్టు సిపిఐమండలకార్యదర్శి ఇరువాడదేముడు ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. క్రీ.శే.బడుగురామరాజ్యం స్వగ్రామమైన మండలంలోని మంప పంచాయితీ, కించవానిపాలెంలో నిర్వహించనున్న ఈ వర్ధంతి కార్యక్రమానికి పార్టీనేతలు, కార్యకర్తలు, అభిమానులు విధిగా పాల్గొని, కామ్రేడ్ రామరాజ్యంకు నివాళులర్పించాలని ఇరువాడదేముడు కోరారు.

## ప్రతిపాదనలతో సరి..నిధులేవి'మరి'..?

### కాకరపాడు,కొయ్యూరు మధ్య విస్తరణకు నోచని వంతెనలు

కొయ్యూరు, మే19, ప్రభాతవార్త



ప్రతిపాదనలు చేసి ఏళ్లుగడుస్తున్నాసరే ఇంకా నిధులు మంజూరుకాక ఆ వంతెనల విస్తరణపనులు కలగానే మిగిలాయి. మండలకేంద్రమైన కొయ్యూరు నుండి కాకరపాడుప్రధాన రోడ్డు జంక్షన్‌నుండి కేవలం మూడున్నర కిలోమీటర్లమేర రెండు శిధిలావస్థకు చేరుకున్న వంతెనలున్నాయి. మండలకేంద్రానికి వచ్చిపోయే భారీవాహనాలు ఈ వంతెనపై ప్రయాణించడానికి భయపడాల్సిన పరిస్థితి. వర్షాకాలం వచ్చిందంటే చిన్నవర్షానికే ఈ వంతెనలపై నుండి వర్షంనీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఆ సమయంలో రోడ్డుపై రాకపోకలు గంటలుకొద్దీ నిలిచిపోవాల్సిందే. అయితే కాకరపాడు నుండి కొయ్యూరు వరకు రోడ్డువిస్తరణ ప్రతిపాదనతోపాటు కేవలం ఈ రెండువంతెనల నిర్మాణానికి రూ.6కోట్ల నిధులతో విస్తరించేందుకు ప్రతిపాదనలు పంపినట్టు చింతపల్లి ఆర్అండ్‌బి డివిజన్ అధికారులు తెలియజేసి ఇప్పటికి ఏళ్లు గడుస్తున్నాయి. ఈ విషయమై ఎంపిపి బడుగురమేష్ పలుమార్లు ఉన్నతాధి కారులకు కూడా నివేదించడం జరిగింది. అయినా ఇప్పటికీ ఎటువంటి నిధులు మంజూరుకాలేదు. దీనితో రానున్న వర్షాకాలంలో రాకపోకలకు మరిన్ని ఇబ్బందులు పడాల్సిందేనని మండలకేంద్ర వాసులతోపాటు, ప్రయాణీకులు ఆందోళన చెందుతున్నారు. మరి ఉన్నతాధికారులు ఎప్పుడు స్పందిస్తారో? ఈ వంతెనల విస్తరణకు నిధులు ఎప్పుడు మంజూరుచేస్తారో?నంటూ మండలకేంద్రప్రజలు ఆశగా. ఆతృతగా ఎదురుచూస్తున్నారు.

## ఎన్నికల ఫలితాలపై సంయమనం పాటించండి : సిఐ సన్యాసినాయుడు

రాజవొమ్మంగి, మే 19, ప్రభాతవార్త




ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా జూన్ 4తేదీన ఎన్నికల ఫలితాలు వెలువడినా అన్ని పార్టీల వారు సంయమనం పాటించాలని రాజవొమ్మంగి పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు కోరారు. ఆదివారం రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌లో అన్ని పార్టీల నాయకులుతో సమావేశం జరిగింది. ఈసందర్భంగా సిఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం సెక్షన్ 144 అమలులో ఉందన్నారు. ఎన్నికల కౌంటింగ్ ముగిసాక గ్రామాల్లో ఎటువంటి కక్షలకు పోకుండా శాంతియుతంగా ఉండాలన్నారు. కౌంటింగ్ అనంతరం సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు నిషేదమన్నారు. గ్రామాల్లో అల్లర్లు, హింసాత్మక ఘటనలకు సృష్టించే వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలిగితే ఉపేక్షించే పరిస్థితి ఉండదన్నారు. ఈసమావేశంలో సిఐ సన్యాసినాయుడు, రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, అన్ని పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇల్లు కాలిపోయిన కుటుంబానికి సహాయం అందజేత

రాజవొమ్మంగి, మే 19, ప్రభాతవార్త



మండలంలో ఒకుర్తి గ్రామానికి చెందిన కుడుముల బాస్కరరావుకు చెందిన తాటాకుఇల్లు శనివారం విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ వలన కాలిపోయిన విషయం తెలిసిందే. ఆదివారం మండల తహాశీల్ధారు డి.వి.సత్యనారాయణ ఆదేశాలుతో విఆర్వో చదల వెంకటరెడ్డి ప్రమాదంలో సర్వం కాలిపోయనకుటుంబానికి 20 కిలోలు బియ్యం, పంచదార, నూనె వస్తువులను అందించారు. స్థానిక పెద్ధలు పాల్గొన్నారు.

## ప్రతీ గురువారం టిబి వ్యాక్సిన్‌ను ఇవ్వాలి : హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్

రాజవొమ్మంగి, మే 19, ప్రభాతవార్త



ప్రతీ గురువారం టిబి వ్యాధి నివారణకు వచ్చిన వ్యాక్సిన్‌ను ప్రతీ గురువారం వేయాలని హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్ అన్నారు. 18 తేదీనలాగరాయి పిహెచ్‌సిలో డా.ఉషశ్రీ, డా.నాగార్జున ఆద్వర్యంలో పిహెచ్‌సి వైద్యసిబ్బందితో సమావేశం జరిగింది. ఈసందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రక్తంలో హెమోగ్లోబిన్ శాతాన్ని పరీక్షలను నిర్వహించి వాటి వివరాలను వైద్యులకు తెలిపి రక్తహీనత నివారణకు కృషి చేయాలనిఅన్నారు. పిహెచ్‌సిలకు ప్రసవానికి ముందే చేరి వైద్యసేవలు పొందటం వలన సురక్షిత ప్రసవం, తల్లిబిడ్డ సంక్షేమంపై అవగాహన మరింత కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో డా.కె.ఉషశ్రీ, డా.నాగార్జున, సిహెచ్‌ఓ దైవకృపాచార్యులు, హెల్త్‌అసిస్టెంట్ రామిరెడ్డి, యం.యల్.హెచ్.పిలు. సుష్మ, బొగ్యలక్ష్మి, ఎఎన్ఎంలు మంగరాజు, వెంకటలక్ష్మి, వరహాలు, కృష్ణవేణి, లక్ష్మమ్మ, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

## కొత్తపల్లి జలపాతాన్ని కుటుంబసమేతంగా

### సందర్శించిన అల్లూరి జిల్లా కలెక్టర్ విజయసునీత

పాడేరు,మే19,ప్రభాతవార్త:



అల్లూరిసీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎం.విజ యసునీత జి.మాడుగుల మండలంలో ఉన్న ప్రముఖ పర్యాటక కేంద్రం కొత్తపల్లి జలపాతాన్ని ఆదివారం కుటుంబ సమేతంగా సందర్శించారు.ఈ సందర్భంగా కొత్తపల్లి జలపాతం అందాలను తిలకించి కుటుంబ సభ్యులతో సరదాగా గడిపారు. అలాగే కొత్తపల్లి జలపాతం నిర్వాహకులతో కలెక్టర్ విజయసు నీత జలపాతం అభివృద్ధికి కావల సిన సహయ సహకారాలను అందిస్తానని నిర్వమాకులు హామీ ఇచ్చారు. అలాగే నిర్వాహకులతో కుటుంబ సభ్యులతో కలెక్టర్ ఫోటోలు దిగారు.

# కొత్త ప్రభుత్వం రాష్ట్ర ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాలి

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు

మాధవధార, మే 19, ప్రభాతవార్త



పాలకులు ఎవరైనా ఆర్థిక విధానాల్లో మార్పు రానంత వరకు ప్రజలకు ఒరిగేది శూన్యం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు అన్నారు. అధికారం శాశ్వతంకాదు రాష్ట్రంలోని వనరులను సద్వినియోగం చేసుకుని అప్పులకై వెంపర్లాడ కుండా అందరికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి సొంత కాళ్ళపై నిలబడేలా చేయాలని అన్నారు. నిత్యావసర వస్తువులు ధరలను అదుపుచేయాలి. రైతాంగానికి ఉచిత విద్యుత్, నిరుద్యోగ యువతకు జాబ్ గారంటీ ఇవ్వాలి. కుటీర పరిశ్రమలను ప్రోత్సాహించాలి.జాతీయ ఉపాధి హామి పథకాన్ని 200రోజులకు పెంచాలి. పబ్లిక్ రంగ పరిశ్రమలను పరిరక్షించాలి. అందరికి విద్య, వైద్యం ఉచితంగా అందిచాలి.తాయిలాలు అందించి యాచకులు, సోమరిపోతులుగా చేస్తే సమాజం నిర్వీర్యం అవుతుంది. రాష్ట్రంలో కుంటు పడిన అభివృద్ధిని మరల తిరిగి నిలదొక్కుకునేటట్టు చేయాలి.విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలి. ఆ పరిశ్రమకు తక్షణమే గనులు కేటాయించాలి. ప్రైవేట్ పరం చేసిన పోర్టులను ప్రభుత్వం తిరిగి స్వాధినం చేసుకోవాలి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని సాదించాలి అని నూతన ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

# బీజేపీలో చేరిన సంఘ సేవకులు మనోహర్ భోగిరాజు బృందం

## -కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన కేఎన్ఆర్

గాజువాక,మే19,ప్రభాతవార్త



జీవీఎంసీ 76వ వార్డు బాబు జగజ్జీవన్ రామ్ కోలనీకి చెందిన ప్రముఖ సంఘసేవకులు మనోహన్, భోగరాజు తదితరులకు గాజువాక పంతులు గారి మేడ బిజెపి కార్యాలయంలో ఆదివారం కన్వీనర్ నరసింగరావు చేతుల మీదుగా కండువాలు వేసి బిజెపిలోకి ఆహ్వానించారు. ప్రధాని మోదీ సుపరిపాలనకు ఆకర్షితులై బిజెపిలో చేరామని మనోహర్ అన్నారు. గాజువాక బిజెపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు నాయకత్వంలో గాజువాకలో బిజెపి బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. తమ ప్రాంత సమస్యలు సంబందిత అధికారుల దృష్టికి తీసుకొని వెల్లి పరిష్కరించాలని కోరారు. నరసింగరావు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ఎన్ డిఏ కూటమి అధికారంలోకి వస్తుందని అన్నారు. సమస్యలన్నీ త్వరలో కూటమి నాయకులతో కలసి పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు జిలకర్ర రమణ, సురేష్, హేమంత్, శ్రీను, పవన్, రామకృష్ణ, అనిల్, ఎనోష్తదితరులు పాల్గొన్నారు.

# చిత్రకళా పోటీలతో సృజనాత్మకత

గాజువాక,మే19,ప్రభాతవార్త



చిత్ర కళా పోటీలలో పాల్గొనడం ద్వారా సృజనాత్మకత వెల్లి విరుస్తుందని, ప్రతిభకు తగిన గుర్తింపు లభిస్తుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం మల్కాపురంలోని ప్రకాష్ నగర్‌లో గల శాఖా గ్రంథాలయంలో ఈనెల15వ తేదీ నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆమె ఆదివారం శిబిరాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ – చిత్రకళకు 64 కళల్లో అత్యున్నత స్థానం ఉందని, చిత్రాన్ని ఆవిష్కరించడంలో గల నేర్పు, రంగుల కలయిక చిత్రకారుని ప్రతిభను, కళా దృష్టిని తెలియజేస్తాయని అన్నారు. చిన్నతనం నుండి విద్యార్థులకు చిత్రకళలో మెలకువలు పాఠశాలల్లో,వివిధ శిక్షణ శిబిరాల్లో నేర్పాలని అన్నారు. రాజా రవి వర్మ, వడ్డాది పాపయ్య, అంట్యాకుల పైడిరాజు వంటి ప్రముఖ చిత్రకారులను గురించి చిన్నారులు తెలుసుకోవాలని అన్నారు. అనంతరం గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు అనే అంశంపై సీనియర్ విద్యార్థులకు, అందమైన ప్రకృతి దృశ్యం అనే అంశంపై జూనియర్ విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. పోటీలలో 20 మంది పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా కె.సకృరావు, గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్, ప్రముఖ అంబేద్కరీయులు సిద్ధార్థ వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు వివిధ రకాల కథలను పఠించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

గాజువాక,మే 19,ప్రభాతవార్త



సామాజిక సేవలో భాగంగా గాజువాక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జగ్గు జంక్షన్ కూడలిలోని గాజువాక క్లబ్ ఆవరణలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. లయన్స్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది రక్త దాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా గాజువాక క్లబ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చిక్కా సత్యనారాయణ మాట్లాడుతూ వేసవిలో రక్త నిల్వలు తక్కువగా ఉంటున్న నేపథ్యంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం చాలా చాలా అవసరమని ఈ నేపథ్యంలో రోగులకు అందుబాటులో ఉండడం కోసం తాము ప్రాంతాల వారీగా శిబిరాలు నిర్వహించి, ప్రజా చైతన్య కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పేదరిక నిర్మూలన, అక్షరాస్యత సాధన,బాల్య వివాహాలను అరికట్టడం, పోలియో నిర్మూలన వంటి కార్యక్రమాలు నిర్వహించడమే లక్ష్యంగా తమ క్లబ్ పనిచేస్తుంది అన్నారు. కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి వెంకటరెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి సత్యాల కోటేశ్వరరావు, గాజువాక క్లబ్ కార్యదర్శి కృష్ణ కుమార్,జీవన్ బాబు, అచ్యుతరావు,సున్న శ్రీనివాసరావు,బోయిన బాబూరావు,తిప్పల అప్పల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభలలో ప్రజావాణిని వినిపించిన మహనేత స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య

గాజువాక,మే 19,ప్రభాతవార్త



చట్టసభలలో ప్రజావాణిని వినిపించిన మహనేత పుచ్చలపల్లి సుందరయ్య అని స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటిదాస్ అన్నారు. ఆదివారం స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో స్టీల్ సిఐటియు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వైటి దాస్ మాట్లాడుతూ ప్రజా గళాన్ని చట్టసభలలో వినిపించిన మహనేత పుచ్చలపల్లి సుందరయ్య అని ఆయన అన్నారు. నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనంగా ఆయన నిలిచారని కనుక అటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని నేటి రాజకీయాలను ప్రక్షాళన చేయాలని ఆయన వివరించారు. ఆనాటి రాజకీయాలు ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం జరిగేవని కానీ నేటి రాజకీయాలు స్వార్థం, అస్మదీయుల సంక్షేమం కోసమే మాత్రమే జరుగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కనుక వీటిపై పోరాటం చేసి ప్రక్షాళన చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. ముందుగా స్వర్గీయ సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు పి.రామ, స్టీల్ సిఐటియు ప్రతినిధులు కె.పి. సుబ్రహ్మణ్యం, కె.బాలశౌరి, మొహిద్దీన్, సత్యనారాయణ, పుల్లారావు, శ్రీరామచంద్రమూర్తి, సూర్యనారాయణ, టి.చిరంజీవి, శాంత రాజ్, దొర, బెర్టి శుక్రి, కెజార్జి రాజు తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# పార్టీ శ్రేణులు సుందరయ్య ఆశయాల సాధనకై పాటుపడాలి

## సిపిఎం సీనియర్ నేత పూనెం సత్యనారాయణ

ఏ.ఆర్.పురం, మే 19,ప్రభాతవార్త



పార్టీ శ్రేణులు సుందరయ్య ఆశయాల సాధనకై పాటుపడాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ ఆ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39.వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవన్ లో ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి సత్యనారాయణ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు అధ్యక్షతన సుందరయ్య జీవిత ప్రస్థానం పై చర్చా, గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు. సుందరయ్య సిపిఎం వ్యవస్థాపకులుగా, శాసనసభా పక్ష నాయకుడిగా, ఆదర్శ పార్లమెంట్ సభ్యునిగా ఎంతో నిబద్ధతతో ప్రజాసేవ చేశారన్నారు. నేటి తరం నాయకులు సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యలపై పోరాటం చేయాలన్నారు. సుందరయ్య జీవితం సాదా, సీదాగా, నిరాడంబరంగా సాగిందన్నారు. దేశ వరిపోరాటాల్లో పాల్గొనటం సమావేశాలకు సైకిల్ పై వెళ్లిన మహనీయుడు సుందరయ్య అని, వారి త్యాగాలను కొనియాడారు. సుందరయ్య గొప్ప స్వాతంత్ర సమరయోధుడు అన్నారు. దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోటపై కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జెండాను ఎగరేయాలని తపించిన మహనీయుడన్నారు. సుందరయ్య స్ఫూర్తితోనే సిపిఎం పశ్చిమబెంగాల్, త్రిపుర, కేరళ మూడు రాష్ట్రాల్లో దశాబ్దాల పాటు ప్రజారంజక పాలన అందించిందని, కేరళ రాష్ట్రంలో ముఖ్యమంత్రి పినరాయి విజయన్ నేతృత్వంలో సిపిఎం ప్రజలకు నిస్వార్థ సేవలందిస్తున్నారు. సిపిఎం మండల నాయకులు పంకు సత్తిబాబు, నాళ్ళవరపు ప్రకాష్ రావు, చల్లా హజ్రత్, కారం సుందరయ్య, కారం సత్తిబాబు, గుండిపూడి లక్ష్మణ్ రావు, కమ్మిచిచ్చు సత్తిబాబు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వంపై జనాగ్రహం వెల్లువెత్తింది

## జూన్ 9న సీఎంగా చంద్రబాబు ప్రమాణస్వీకారం -ఆత్మీయ సమావేశంలో గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మే 19, ప్రభాతవార్త

భీమిలిలో సాధించనున్న భారీ మెజారిటీ కారణమైన టిడిపి, జనసేన, బీజేపీ శ్రేణులకు అండగా ఉంటానని ఆ నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎన్నికల్లో పని చేసిన ఇం చార్జీలు, నాయకులు, శ్రేయోభిలాషులతో వాల్తేర్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తన కోసం ఎంతో అభిమానంతో పని చేసే ఎన్నికల టీమ్ ఉండడం తన అదృష్టమని చెప్పారు. కుటుంబ సభ్యుడు పోటీ చేస్తుంటే ఎలా కష్టపడతారో అంతకు మించి తన విజ యం కోసం శ్రమించారని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలనపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని, జూన్ 4న ఫలితాల రూపంలో అది కనిపించబోతోందని తెలిపారు. జగన్ ను గద్దె దించడానికి అన్ని వర్గాల ప్రజలు పోలింగ్ కేంద్రాలకు వెల్లువెత్తారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడం, జూన్ 9న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడం తథ్యమని చెప్పారు. భీమిలి నుంచి పోటీ చేయడానికి నాలుగున్నరేళ్లు కష్టపడి పార్టీని నడిపించిన కోరాడ రాజబాబు ఎన్నికల సమయంలో ముందుండి పని చేశారని ప్రశంసించారు. భీమిలి నుంచి జనసేన తరపున పోటీ చేయాలని పంచకర్ల సందీప్ ఆశించి పొత్తులో ఆ సీటు టిడిపికి వదిలేసినప్పటికీ పూర్తి సహకారం అందించారని చెప్పారు. బీజేపీ ఇంచార్జీ రామునాయుడు నిరంతరం తన వెంటే ఉండి మిత్రపక్ష స్ఫూర్తిని ప్రదర్శించారన్నారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలు, భీమిలి నియోజకవర్గం పరిధిలోని జి.వి.ఎం.సి. వార్డుల ఇంచార్జీలను గంటా సన్మానించారు. టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు సహా గంటా శ్రీనివాసరావు మిత్రులు, శ్రేయోభిలాషులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సర్వం అవినీతే.. ఏసీబీ జాడేది..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మహా విశాఖ నగరంలో భవన నిర్మాణాలకు అమ్యామ్యాలు లేకుండానే టౌన్ ప్లానింగ్ విభాగాల్లో అనుమతులు లభిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తు నిర్మించడం అసాధ్యమే. పక్కాగా పన్ను చెల్లిస్తేనే జీవీఎంసీ నుండి నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారు సచివాలయ వ్యవస్థలోని ఉద్యోగులు ఎవరూ కూడా లంచం అడగడం లేదు. అంతా మారిపోయింది. అవినీతిరహిత సమాజం ఏర్పడుతోందని అనుకుంటున్నారా.? ఆలా అనుకుంటే మీరు పప్పులో కాలేసినట్లే.. ఎందుకంటే అవినీతి నిరోధక శాఖ అధికారుల కేసుల సంఖ్యను చూస్తే ప్రభుత్వ యంత్రాంగమంతా ఏతప్పూ చేయకుండా ఉందనిపిస్తుంది. అయితే వాస్తవ పరిస్థి మాత్రం అందుకు భిన్నంగా ఉంది.

### అవినీతి జడలు విప్పుతున్నా...

అన్ని శాఖల్లో అవినీతి జడలు విప్పుతున్నా ఏసీబీ మాత్రం జడత్వం వీడటంలేదు. కొందరు రెవెన్యూ శాఖాధికారులు రూ.వందల కోట్ల విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూములను ప్రైవేటు వ్యక్తులపరం చేస్తూ రూ.కోట్లు దండుకుంటున్నారు. మహా విశాఖ నగర పాలక సంస్థలో అవినీతి తాండవిస్తుంది. లంచం లేనిదే పనిజరగని పరిస్థితులు. ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి పెచ్చుమీరుతుంది.. టౌన్‌ప్లానింగ్ విభాగంలో పని చేసేవారిలో 90 శాతం మంది అవినీతి వైపే మొగ్గుచూపు తారనే ఆరోపణలున్నాయి. ప్రతి భవనానికి రూ.లకారాల్లో ముడుతుందనేది బహిరంగ రహస్యం. నగరంలో అక్రమ భవన నిర్మాణాలు సర్వసాధారణమయ్యాయి. అనుమతులు లేకుండా నిర్మించడం నుంచి నిబం ధనలకు విరుద్ధంగా కట్టడాల వరకు ప్రతిదీ అక్రమంగా మారుతోంది. సచివాలయ వ్యవస్థలో పనిచేసే ప్లానింగ్ సెక్రెటరీలు మొదలు కొని టిపిఓ ఆపై ఏసిపి స్థాయి అధికారి వరకు వాటాలు పంచుకోవడం సాధారణంగా మారిపోయిందనే విమర్శలు లేకపోలేదు.. పత్రికల్లో వీటిపై తరచూ వార్తలు కూడా వస్తున్నాయి. అయినా వారిపై అవినీతి నిరోధకశాఖ ఎందుకు దృష్టిపెట్టడం లేదనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి..

### అక్రమార్కులకు కొమ్ముసేస్తున్న జోన్-2 టౌన్ ప్లానింగ్ అధికారులు

మహా విశాఖ నగర పాలక సంస్థలో ముఖ్యమైన విభాగాల్లో టౌన్ ప్లానింగ్ విభాగం ఒకటి.. ప్రస్తుతం ఈ విభాగంలో అవినీతి తాండవిస్తుంది.. ఎక్కడికక్కడ అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. . ప్రభుత్వం, చట్టం, నియమ, నిబంధనలు తమకు ఏమాత్రం వర్తించవు అంటూ కొందరు అక్రమ నిర్మాణదారులు తమ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు అమ్యామ్యాల మత్తులో జోగుతూ రూ.కోట్లకు పడగలెత్తుతున్నారు. ఓ భవనానికి మరో భవనానికి మధ్య సెట్ బ్యాక్స్ కూడా లేకుండా అడ్డదిడ్డంగా కట్టిపడేస్తున్నా కనీసం పట్టించుకోవడం లేదు. కొందరు రెండు, మూడు అంతస్తులు (జీప్లస్2, జీప్లస్3)లకు అనుమతి తీసుకుని నాలుగు, ఐదంతస్తుల నిర్మా ణాలు చేపడుతున్నా సదరు టౌన్ ప్లాయింగ్ అధికారులు మౌనం వహిస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలకు తెగబడుతున్నా అవినీతి మత్తులో తేలియాడే అధికా రులు కనీసం పట్టించుకోరు. ఇకపోతే జీవీఎంసీ ఆదాయానికి గండి పడేలా పన్నులను తగ్గించి కట్టిం చడం జోన్ -2 టౌన్ ప్లానింగ్ అధికారులకే చెల్లింది అనడంలో అతిశయోక్తి లేదు.. ఓ నిర్మాణానికి పన్ను రూపంలో సుమారు రూ. కోటి చెల్లించాల్సి ఉంటే ప్లానింగ్ అధికారులు మాత్రం పదో,ఇరవయ్యో లక్షల ను కట్టించి జివిఎంసిని మోసం చేస్తుంటారని ఆరోపణలు లేకపోలేదు. అక్రమ నిర్మాణాలు,పన్నులు ఎగవేతపై సాధారణ ప్రజలు ఫిర్యాదులు చేసినా సంభందిత అధికారులు ఉలకరు.. పలకరు. చర్యలు తీసుకోరు. ఎందుకంటే సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీ నుండి టిపిఒ ఆపై ఏసిపి స్థాయి అధికారికి అందాల్సిన ముడుపులు అందడమే కారణమని విమర్శలు లేకపోలేదు. ఇంత జరుగుతున్న కనీసం అవినీతి నిరోధక శాఖా అధికారులు ద్రుష్టి సారించక పోవడం వలన అవినీతి పరులు పేట్రేగుతున్నారు. ఇప్పటికైనా అవినీతి నిరోధక శాఖ అధికారులు జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అవినీతిపై దృష్టి సారించి సదరు అవినీతి తిమింగలాలపై చర్యలకు ఉపక్రమించాలని ఏసీబీ అధికారులను ప్రజలు కోరుకొంటున్నారు.

# ఎటువంటి కార్యక్రమాలకు అనుమతి లేదు


## 144 సెక్షన్ అమలులో ఉంది : ఎస్ఐ విభూషణరావు

ఎస్.రాయవరం, మే 19, ప్రభాతవార్త



మండలంలో ఎటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించకూడదని ఎస్. రాయవరం ఎస్ఐ విభూషణరావు అన్నారు. ఆదివారం సాయంత్రం మండలంలోని ఉప్పరాపల్లి గ్రామస్తులతో సమావేశంనిర్వహించిన ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదలయ్యే వరకు మండలంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున జనం గూమిగూడి ఉండటం గ్రామాల్లో కార్యక్రమాలు సమావేశాలు నిర్వహించడం నిషిద్ధమని పండుగలు, పార్టీల పేర్లు చెప్పి ఏమైనా చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటికి జూన్ 6వ తేదీ వరకు 144సెక్షన్ అమలులో ఉంటుంది కాబట్టి ఎటువంటి సంబరాలకు అనుమతి లేదని ఎవరైనా మితిమీరి ప్రవర్తిస్తే అరెస్ట్ చేసి తీరుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి...



నక్కపల్లి, మే 19, ప్రభాతవార్త

మండలంలోని కాగిత టోల్‌ప్లాజా వద్ద ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటనలో ఒక యువకుడు మృతి చెందాడు. గుంటూరు జిల్లా ఏటి అగ్రహారం ఫాతిమా నగర్‌కు చెందిన కంతటి నవీన్(21) తమ స్నేహితుడు వంశీకృష్ణతో కలసి ఈ నెల 17న అరకు వెళ్లారు. తిరిగి శనివారం రాత్రి నక్కపల్లి సమీపంలో ఉన్న టోల్ ప్లాజా వద్దకు చేరుకున్నాడు. అక్కడ అదే రహదారిలో వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై గఫూర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భక్తులతో పోటెత్తిన శ్రీ నూకాంభిక ఆలయం

అనకాపల్లి, మే 19, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేలుపు గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఆదివారం భక్తులతో పోటెత్తింది. మండుటెండలను సైతం లెక్క చేయక అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయంలో క్యూ లైన్లు కిక్కిరిసి పోవడంతో రోడ్డుపై ఎండలో గంటల తరబడి నిలుచుని అమ్మవారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణలో వంటలు వండుకొని అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో క్యూలైన్‌లో భక్తులకు త్రాగునీరు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, భక్తులు తదిరులు పాల్గొన్నారు.

# పాడేరు జిల్లా ఆసుపత్రిలో కనీస మౌళిక వసతులు కల్పించాలి

## ఎన్డిఎ ఉమ్మడి అభ్యర్థి పాంగి రాజారావు

పాడేరు,మే19,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో కనీస మౌళిక వసతులు లేక రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారనీ ఎన్డిఎ ఉమ్మడి అరకు నియోజక వర్గం అభ్యర్థి పాంగి రాజారావు అసహనం వ్యక్తం చేశారు. ఆదివారం పాడేరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి నీ ఆయన సందర్శించారు, ఈ సందర్భంగా రోగులతో మాట్లాడి వారికీ అందుతున్న వైద్యం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు, త్రాగునీరు, మరుగుదొడ్లులో సైతం నీరు అందుబాటులో లేదని పాంగి రాజారావు వద్ద రోగులు వాపోయారు. భోజనం సైతం రుచికరంగా లేక పోవటంతో చాలామంది సమీపంలోనీ బంధువుల ఇళ్లనుంచి భోజనం తెచ్చుకుంటున్నామని రోగులు తెలిపారు, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ, జిల్లా కలెక్టర్ స్పందించి పాడేరు జిల్లా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పాంగి రాజారావు డిమాండ్ చేశారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు, ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండబాబు, పెదబయలు మండల ప్రధాన కార్యదర్శి శ్రీశైలం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయ వైభవోపేతంగా శ్రీ వెంకన్న పెండ్లి మాటలు

అరకులోయ, మే 19, ప్రభాతవార్త



అరకులోయ మండల కేంద్రంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి పెండ్లి మాటలు ఆలయ, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిగాయి. శ్రీ వెంకన్న కళ్యాణోత్సవాల్లో భాగంగా స్వామి వారి పెండ్లి మాటలు స్థానిక బంగారం దుకాణం యజమాని నరసింగరావు (బుజ్జి) దంపతులు ఇంటి వద్ద ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా ముందుగా శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి స్వామి వారి ఉత్సవ మూర్తులను ఘనంగా ఊరేగిస్తూ ఆడపెళ్లి వారైనా బంగారు షాపు యజమాని నరసింగరావు ఇంటికి తీసుకువెళ్లారు. అక్కడ ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్, కసింకోటకు చెందిన శ్రీ మారుతి విద్యాపీఠం శ్రీమాన్ రేజేటి రామాచార్యులు (రాంబాబు) వేదమంత్రార్చనలు మధ్య స్వామి వారి పెండ్లి మాటలు కన్నుల పండగగా జరిగాయి. అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులను ఆడ పెళ్లి వారైనా నర్సింగరావు ఇంటి వద్ద నుండి ప్రధాన రహదారి మీదుగా శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం అప్పల రాం, ఆలయ కమిటీ చైర్మన్ సమర్ధి రఘునాథ్‌లు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహొత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యా యన్నారు. స్వామివారి కళ్యాణ మహొత్సవంలో భాగంగా స్వామి వారి పెండ్లి మాటలు స్థానిక బంగారం వ్యాపారి (నరసింగరావు) బుజ్జి ఇంటి వద్ద ఘనంగా జరిగినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా శ్రీ వెంకన్న పెండ్లిమాట్ల కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ, ఉత్సవ కమిటీ నాయకులు అప్పు, కామేష్, అర్జున్, చందు పాడి, రామారావు, ఆలయ మాజీ చైర్మన్లు కాపుగంటి కృష్ణారావు, కొల్ల రమేష్ బాబు, దేవ భక్తుల వెంకటరావు, చిట్టి బాబు, బొంజుబాబు, తిరుపతిరావు, నాని, సురేష్, రాము, నాయుడు, అమ్మ హొటల్ సురేష్, అరకులోయ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎల్‌బి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# కన్నుల పండగగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం

అరకలోయ మే 19 ప్రభాతవార్త



అరకలోయలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మండపం వద్ద ఆదివారం కలి యుగ దైవం శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహొత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ మేరకు ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం అప్పల రాం, ఆలయ కమిటీ చైర్మన్ సమర్ధి రఘునాథ్ ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు జరిగాయి. ఉదయం స్థానిక బంగారం షాపు యజమాని నరసింగరావు (బుజ్జి) ఇంటి వద్ద స్వామి వారి పెండ్లి మాటలు వైభవోపేతంగా జరగగా, సాయంత్రం శ్రీ వెంకన్న దేవాలయం వద్ద అలివేలు మంగ, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహొత్సవం ఆలయ ప్రధాన అర్చకులు బాల గణేష్, కసింకోటకు చెందిన శ్రీ మారుతి విద్యాపీఠం శ్రీమాన్ రేజేటి శ్రీ రామాచార్యులు (రాంబాబు) భాను గణేష్ మంత్రార్చనల మధ్య వైభవంగా జరిగింది. కాగా శ్రీ వెంకన్న కళ్యాణ మహొత్సవం సందర్భంగా స్వామివారికి స్థానిక బంగారం షాపు యజమాని సర్వదేముల్లు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పిం చారు. అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ వెంకన్న కళ్యాణోత్సవంలో అరకులోయ వాసులతోపాటు ఏజెన్సీ ప్రాంతానికి చెందిన స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే పలు దంపతులు ప్రత్యేకంగా పాల్గొని అలివేలు మంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణంను జరిపించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# జూన్ 4న అప్రమత్తతో వ్యవహరించాలి: జిల్లా ఎస్పీ కె.వి.మురళీక్రిష్ణ

అనకాపల్లి, మే 19, ప్రభాతవార్త




వచ్చే నెల 4న కౌంటింగ్ సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కెవీ మురళీకృష్ణ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ఆదివారం జిల్లా పోలీసు అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ జూన్ 1వ తేదీ నుంచి ఎగ్జిట్ పోల్స్, 4న సార్వ త్రిక ఎన్నికల ఫలితాలు రానున్న సందర్భంగా తదుపరి రోజుల్లో జిల్లాలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ర్యాలీలు, ఊరేగింపులు, పండుగలలో స్టేజ్ ప్రోగ్రాములకు అనుమతులు లేవని, పెట్రోల్ బంకులలో లూజ్ పెట్రోల్ అమ్మకాలు అనుమతించకూడదని, బాణసంచా తయారీ దుకాణాలను తనిఖీ చేయాలని, వాటి అమ్మకాలపై నిరంతరం నిఘా ఉంచాలని అన్నారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా పెట్టడం జరిగిందని, వారు ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే జిల్లా నుంచి బహిష్కరిం చడం జరుగుతుందని హెచ్చరించారు. గ్రామాల్లో దాబాలు, హొటల్లు, పాన్ షాప్‌లలో అక్రమ మద్యం లభ్యం కాకుండా చూడాలని, జూదం, కోడిపందాలు, కాయిన్ గేమ్, బెట్టింగ్ మొదలైన చట్ట విరుద్ధ కార్య కలాపాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో పోలీసు పికెట్, పెట్రోలింగ్, చెక్ పోస్టలను ప్రణాళికతో ఏర్పాటు చేయడం జరుగుతుందని, అసాంఘిక కార్యక్రమాలను ప్రోత్సహించేవారు, ప్రజలను ఇబ్బంది పెట్టేవారిని గుర్తించి, వారి కట్టడి కి బైండ్ ఓవర్ చేయడం జరుగు తుందని అన్నారు. ఎస్.హెచ్.ఒ, ఇన్‌స్పెక్టర్లు గ్రామ స్థాయిలోని వివిధ వర్గాల ప్రజలతో సమావేశాలు నిర్వహించి, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, సెక్షన్ 144సిఆర్‌పిసి 30 పోలీస్ యాక్ట్, బౌండ్ డౌన్ గురించి వివరించి, చట్టాలను ఉల్లంఘించిన ఎడల ఉల్లంఘన (బాండ్ల జప్తు), వాటి పరిణామాలు, చట్టపరంగా తీసుకునే కఠిన చర్యల గురించి వివరించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. ప్రజలను రెచ్చగొట్టే సందేశాలు, నిరాధార ఆరోపణలు మొదలైన వాటిని సామాజిక మాధ్యమాల వేదికపై ప్రచారం చేయ కూడదని అలా చేసిన ఎడల కఠినమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. అనుమతి లేని ర్యాలీలు, ఊరేగింపులు, సమావేశాలు, బాణసంచా పేల్చడం నిషేధం అని, అలాంటివి ప్రోత్సహించి, నిర్వహించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయన్నారు. 2014– 2019, సాధారణ ఎన్నికలు, 2021 స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఎఫ్.ఐ.ఆర్, ఇతర రికార్డులలో మునుపటి ఎన్నికల నేరాలు, నిందితులను గుర్తించి, వారి ప్రస్తుత కార్యకలాపాలను నిఘా ఉంచి అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అభ్యర్థుల గెలుపు, ఓటములపై బెట్టింగ్‌లు నిర్వహించడం, పాల్గొనడం నేరమన్నారు. అటువంటి వారిపై నిఘా ఉంచడమే కాక చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని పోలీస్ అధికారులు, వారి సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, తమ తమ అధికార పరిధిపై పూర్తి నియంత్రణ కలిగి ఉండాలని, తమ పరిధిలోని లాడ్జీలు, చౌల్ట్రీలు, కల్యాణ మండపం మొదలైన చోట అపరిచిత వ్యక్తులు, అనుమానిత వ్యక్తులను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్‌లు, అనుమానాస్పద గ్రామాల్లో కార్డన్ మరియు సెర్చ్ ఆపరేషన్‌లు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణ రావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, డిటిసి డీఎస్పీ డి.రామ వర్మ, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ట్రైనీ డీఎస్పీ భవ్య, ఇనస్పెక్టర్ లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు కుమారస్వామి, గణేష్, సతీష్, మన్మధరావు, ఎస్సైలు రామారావు, రఘువర్మ, జిల్లా సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూముల మూడంచెల భద్రతపై సంతృప్తి

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన బీజేపీ అరకు పార్లమెంట్ రిప్రజెంటేటివ్ రవికుమార్ పెనుమాక

పాడేరు,మే19,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు స్థానిక డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన, అరకు పార్లమెంట్ నియోజకవర్గాల స్ట్రాంగ్ రూమ్‌లను బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా అరకు పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి రవికుమార్ పెనుమాక ఆదివారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల మూడంచెల భద్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికలు–2024 సజావుగా జరుగుటకు సహకరించిన జిల్లా ఎలక్షన్ అధికారి వారికి, రిటర్నింగ్ అధికారి వారికి అన్ని పార్టీల నాయకులకు ప్రతినిధులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. జూన్ 4వ తారీఖున జరుగబోవు కౌంటింగ్ ప్రక్రియతో బీజేపీ అరకు పార్లమెంట్ బీజేపీ పార్టీ అభ్యర్థి కొత్తపల్లి గీత,ఎన్డీయే అభ్యర్థులు అత్యధిక మెజారిటీతో గెలువబోతున్నారని గెలిచిన ఆనందాన్ని పంచుకునేందుకు పార్టీ తరపున నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆనాడు పాడేరు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని రవికుమార్ పిలుపునిచ్చారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



కశింకోట, మే 19, ప్రభాతవార్త

విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి సారధ్యంలో అనకాపల్లి జిల్లా అందత్వ నివారణ సంస్థ సౌజన్యంతో అనకాపల్లి జిల్లా హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మధు సత్యశ్రీ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం కసింకోట శివాలయం గవర్నమెంట్ హై స్కూల్‌లో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా ఏపీ స్టేట్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫౌండర్ సెక్రెటరీ ఎం.శ్యాంప్రసాద్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎస్వీ రమణ పాల్గొన్నారు. ముందుగా అతిథులు చేతుల మీదుగా మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు వృద్ధులు అధిక సంఖ్యలో ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ వైద్య శిబిరానికి 160 మంది రోగులు వచ్చారని వారందరికీ భోజన సౌకర్యం కూడా ఏర్పాటు చేశామని ప్రతినిధులు తెలిపారు. ఈ 160 మందిలోని 90 మందిని వెంటనే ఆపరేషన్‌కు తీసుకెళ్లారు. మిగతా వారికి మెడిసిన్ ద్వారా ట్రీట్మెంట్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పుట్ట మురళీకృష్ణ, రాజు, పుట్టా రవి, కలగా శివ నాయుడు, సురేష్, శంకర్ ఫౌండేషన్ ఇంచార్జ్ అరుణ్, స్టాఫ్ పాల్గొన్నారు.

# అనుమానం కలుగుతోంది...బలపడుతోంది...!

**అదితి గజపతి రాజు**

విజయనగరం, మే 19 ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం ఎమ్మార్వో కార్యాలయం నుంచి పోస్టల్ బ్యాలెట్లు తరలింపులో అధికారులు వ్యవహరించిన తీరుపై తమకు అనుమానం కలుగడమే కాకుండా బలపడుతోందని విజయనగరం ఎన్డీయే కూటమి అభ్యర్థిని పూసపాటి అదితి గజపతి రాజు పేర్కొన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయ ంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎమ్మార్వో కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ తెరిచే విషయమై కేవలం వైసీపీకే సమాచారం ఇచ్చి తమకు ఇవ్వకపోవడంలో ఆంతర్యం, అంతరార్థం ఏమిటని ప్రశ్నించారు. కేవలం ఎన్డీయే కూటమి అభ్యర్థులు, వారి జనరల్ ఏజెంట్లకే కాకుండా ఇతర అభ్యర్థులకు కూడా సమాచారం లేకపోవడం ఆశ్చర్యంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. నిబంధనలకు విరుద్ధంగా స్థానిక ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి అల్లుడు, నగర డిప్యూటీ మేయర్ శ్రావణి భర్త కౌషిక్ స్ట్రాంగ్ రూమ్‌లో ఉండడమే కాకుండా ఫోన్ కూడా మాట్లాడారని చెబుతూ వీటన్నింటినీ అవలోకిస్తే ఏదో జరిగి ఉంటుందని తమకు అనుమానం కలుగుతోందని అదితి అన్నారు.



తమ తరపున ఏజెంట్లుగా కౌషిక్, మామిడి అప్పల నాయుడు హాజరవుతారని ఎమ్మెల్యే కోలగట్ల రాసిన లెటర్‌ను విజయనగరం ఆర్వో ఇప్పుడు చూపిస్తున్నారని, ఇదే లెటర్ విషయమై పదహారో తేదీన ఎందుకు ప్రస్తావించలేదని, ఇదే లెటర్‌ను ఆరోజు ఎందుకు చూపించలేదని ఆమె ప్రశ్నించారు. దీనిని బట్టి ఈ లెటర్‌ను తర్వాత సృష్టించలేదని నమ్మకం ఏంటని కూడా ఆమె ప్రశ్నించారు. అంతేకాకుండా పోస్టల్ బ్యాలెట్ తరలింపు విషయం కేవలం వైసీపీకే సమాచారం ఇచ్చి అదే సమయంలో తమకు మాత్రం కలెక్టరేట్ ఆడిటోరియానికి రావాలని మెసేజ్ పంపడంలో ఆంతర్యం ఏమిటని అదితి నిలదీశారు. ఇంత జరిగిన తర్వాత కౌంటింగ్‌లో మరెన్ని జరుగుతాయో అనే సందేహం కలుగుతోందన్నారు. ఎవరినో టార్గెట్ చెయ్యాలనేది తమ అభిమతం కాదని ఆమె స్పష్టం చేస్తూ జరిగిన పరిణామాలన్నింటినీ ఎన్నికల సంఘానికి తెలియచేశామని, ఎన్నికల ప్రక్రియ అంతా పారదర్శకంగా జరగాలన్నదే తమ భావన అని పేర్కొన్నారు. పార్లమెంటు అభ్యర్థి కలిశెట్టి అప్పల నాయుడు మాట్లాడుతూ విజయనగరం ఎన్నికల అధికారులు అడ్డంగా దొరికిపోయి పొంతన లేని సమాధానాలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. అధికారులు మాట్లాడుతున్న తీరు అభ్యంతరకరంగా ఉందన్నారు. పదహారో తేదీన చూపించని లెటర్‌ను ఈరోజు చూపించడమేంటని ప్రశ్నించారు. జరిగిన పరిణామాలను పరిశీలిస్తే ఇదంతా దాడుగు మూతల వ్యవహారంలా ఉందని, దీన్ని ఇంతటితో వదిలేది లేదని న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. కూటమికి చెందిన పలువురు నాయకులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

# చరిత్ర పుటల్లో సజీవంగా నిలిచిన సుందరయ్య

సాలూరు, మే 19 ప్రభాతవార్త



అలనాటి రాజకీయాలపై ప్రజలను చైతన్యపరిచి వాటిని తిప్పి కొట్టడమే పుచ్చలపల్లి సుందరయ్య ధ్యేయమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎన్.వై.నాయుడు స్పష్టం చేశారు. ఆదివారం సుందరయ్య 39వ వర్థంతి సందర్భంలో ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నాయుడు మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య 1913 మే 1వ తేదీన భూస్వామ్య కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు పార్టీలో చేరిన తరువాత 1985 మే 19 భౌతికంగా అస్తమించిన నాటి వరకు పీడిత ప్రజల కోసం కమ్యూనిస్టు పార్టీ ఎదుగుదలకు కోసం దేశంలో ఎంతో కృషి చేశారన్నారు. అంతేకాకుండా ఆయన సునిసిత పరిశీలన, అధ్యయనాలకు ఆయన రచనలైన సాయుధ తెలంగాణ పోరాటం గుణపాఠాలు అభివర్ణించారు. అలాగే ప్రస్తుతం దేశంలో నెలకొన్న మత రాజకీయాలను ఎదుర్కొంటూ సామరస్య జీవనం కోసం ప్రజలను చైతన్యపరిచి మత రాజకీయాలను ఎదుర్కోవడమే సుందరయ్యకు మనమంతా నివాళులర్పించినట్లు అవుతుందని తెలిపారు. పట్టణ సీపీఎం నాయకులు రాముడు, సీత, స్వప్న, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవత పండుగ ప్రశాంతంగా నిర్వహించుకోవాలి : డిఎస్పీ

గుర్ల, మే 19 ప్రభావార్త :



మండలంలోని కెల్ల జరుగుతున్న అసిరి తల్లి గ్రామ దేవత పండుగ ప్రశాంతంగా నిర్వహించుకోవాలని బొబ్బిలి డిఎస్పీ చక్రవర్తి ముందుస్తు హెచ్చరించారు. ఆదివారం కెల్ల గ్రామంలో స్థానిక పెద్దలు, కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. సోమవారం నుంచి మూడు రోజులు పాటు జరుగుతనన అమ్మవారి పండుగలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మందుగుండు సామాగ్రి నిషేధ నాటకాలు తోవ లేకుండా అందరూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా పోలీసు అధికారులు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎలాంటి గొడవలు లేకుండా అందరూ సహకరించాలని లేదంటే పండుగకు సహకరించిన వారిపై కేసులు నమోదు చేయడం కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి చీపురుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ షణ్ముఖరావు, స్థానిక ఎస.ఐ బాస్కరరావు పాల్గొన్నారు.

# నేటి నుంచి దాడితల్లి అమ్మవారి జాతర

బొబ్బిలి, మే 19 ప్రభాతవార్త :



నేటి నుంచి బొబ్బిలి దాడితల్లి, పాతబొబ్బిలి సరేపొలమ్మ అమ్మవారి జాతర మూడు రోజులు పాటు నిర్వహిస్తారు. ఉత్తరాంధ్రలో పేరొందిన దాడితల్లి అమ్మవారు జాతర అంటే బొబ్బిలి రాజులు ఇలవేల్పు అని చెబుతారు. తొమ్మిది గ్రామాల మదన ఈగ్రామ దేవతపండుగ, ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భక్తులు అమ్మవారిని ధర్శించుకొనుటకు భక్తులు తండోపతండాలుగా వస్తారు. ఆదివారం దేశమ్మతల్లి పండుగతో ప్రారంభమై. సోమవారం తోలేళ్ళ సంబరాలు, మంగళవారం అమ్మవారి పాలధార, ఊయ్యాల కంభాలా ,అనంతరం అమ్మ గద్ది వద్ద నుండి మేళతాళాలతో అంగరంగ వైభవంగా సిరిమానోత్సవం పూజారి రధారోహనుడై బొబ్బిలి పురవీదులలో తిరుగుతాయని తెలియజేసారు. బొబ్బిలి నడి రోడ్డుపై ప్రభలు వచ్చి భక్తులకు దర్శనం ఇస్తాయి. 19 గ్రామాలప్రజలు మొక్కులుతీర్చు కొవడానికి తెగబడతారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అనుసరించి అసభ్య కరమైన, అల్లర్లులేపే ఏఒక్క ప్రోగ్రామ్ పెట్టకూడదని పోస్‌వారి ఆంక్షలతో కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు తప్పించవలసివచ్చిందని ఉత్సవ కమిటీ పెద్దలు తెలియజేసారు.

# సోంపురం అండర్ బ్రిడ్జిలో వర్షపునీరు

వేపాడ, మే 19 ప్రభాతవార్త :



రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షం నీరు చేరడంతో ప్రయాణీకులు అనేక అవస్థలు పడుతున్నా పట్టించుకునే నాదుడే కరువయ్యాడని మూడు మండలాల ప్రజలు ఆవేదన వ్యకం చేస్తున్నారు. వేపాడ, లక్కవరపుకోట మండలాలకు సరిహద్దులో ఉన్న సోంపురం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ఆదివారం మద్యాహ్నం బారీ వర్షం కురవడంతో వర్షపు నీరు బారీగా చేరింది. దీంతో ఎస్.కోట, ఎల్.కోట, వేపాడ మండలాలకు సంబంధించిన వాహన చోదకుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. రైల్వేగేటు వల్ల రాకపోకలకు గంటల సమయం పడుతున్న దృష్ట్యా రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించినప్పటికీ వర్షపు నీరు పోయే మార్గం లేక మూడు మండలాల ప్రయాణీకులకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ముఖ్యంగా ఈ బ్రిడ్జి దిగువ నుంచి అధికారులు, ప్రజాప్రతినిధులు తరుచుగా రాకపోకలు సాగిస్తున్నప్పటికీ వారు కీనసం పట్టించుకోకపోవడం విచారకరమని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి వర్షపు నీరు పోయే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మూడు మండలాల ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ కోదండ రామస్వామి వారి వార్షిక కల్యాణ మహోత్సవం

గరుగుబిల్లి, మే 19 ప్రభాతవార్త :



మండలంలోని తోటపల్లి శ్రీ కోదండ రామస్వామి వారి వార్షిక కల్యాణ మహోత్సవం వైశాఖ శుద్ధ ఏకాదశి నుంచి వైశాఖ శుద్ధ పౌర్ణమి వరకు జరుగుతుందని దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వి.వి .సూర్యనారాయణ తెలిపారు. పాంచాణిక దీక్షతో ఆలయ అర్చకులు వి.వి అప్పలచార్యులు వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం సాయంత్రం 5.30 గంటల నుంచి అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు.

# అబ్దుల్ కలామ్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు సాయం

లక్కవరపుకోట, మే 19 ప్రభాతవార్త :



మండలంలోని రంగరాయపురం కేంద్రంగా పని చేస్తున్న అబ్దుల్ కలాం హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి నెల సేవలో భాగంగా మే నెలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు ట్రస్టు అధ్యక్షుడు ఈశ్వర రాఘవ తెలిపారు. వీటిలో 30 వేల రూపాయలు ఖర్చుతో పేదలకు నిత్యావసరాలు అందించడంతో పాటు రంగరాయపురం దర్మవరం నరపాం గ్రామాలలో గల రోగులకు ఆర్థిక సహాయం సభ్యులు ద్వారా అందించినట్లు తెలిపారు. ట్రస్టు ముఖ్య సభ్యుడు కోమూరి తాతారావు పెద్దాయన తదితరులతో ఇతర సభ్యులు అందించిన ఆర్థిక సహాయంతో ఈ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

గజపతినగరం, మే 19 ప్రభాతవార్త



గజపతినగరంలోని జయంతి కాలనీలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు వి.లక్ష్మి, జిల్లా కమిటి సభ్యుడు జి.శ్రీనివాస్, సిఐటియు నాయకుడు కనకరాజు తదితరులు పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి మాట్లాడుతూ దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య దన్యుడని తెలిపారు. ఈ ఎన్నికల్లో ధన ప్రవాహం కుల మత రజకీయాలు విద్వేషాలు కొట్లాటలు నియంతృత్యవ పోకడలతో చూశామని అన్నారు. వీటికి భిన్నంగా ఏనాడో పార్లమెంటు,శాసనసభలో ప్రతిపక్ష నాయకుడుగా హుందాతనం ప్రజా సమస్యలపై గళమెత్తిన ప్రజానాయకుడుగా ఆదర్శజీవితం గడిపి రాజకీయాలు అంటే ప్రజలకు సేవ చేయడమే అని నిరూపించారు. అసెంబ్లీ పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్లి నిరాడంబరుడుకు నిలువుటద్దం మయ్యారని తెలిపారు. ఆయన ప్రజా జీవితం రాజకీయ జీవితం ఎప్పటికీ దిక్సూచి లాంటిదన్నారు. పాలకులు ప్రతిపక్ష నాయకులు నేర్చుకోవాల్సింది చాలా ఉన్నదని, తన జీవితాన్ని పేదలకు అంకితం చేసి తన యావదాస్థిని పేదలకు పంచి పెట్టిన ఉదారమూర్తి సుందరయ్య అని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కనకరాజు, శ్రీను, కోటి , ఏసు, భాస్కరరావు,దన్నాన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపైకి మురుగు నీరు కంపుకొడుతున్న మెంటాడ రోడ్డు

గజపతినగరం, మే 19 ప్రభాతవార్త



పురిటిపెంట పంచాయితీ పరిధిలోని మెంటాడ రోడ్డుపైకి మురుగు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతునానరు. గత కొద్ది రోజుల నుంచి ఇదే పరిస్థితి కొనసాగడంతో మెంటాడ రోడ్డు కంపు కొడుతున్నది. నిత్యం రద్దీగా ఉడే ఈ రోడ్డు పై నుంచి వందలాది వాహనాలు, పాదచార్లు రాకపోకలు సాగిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.పంచాయతీకి పది అడుగుల దూరంలో ఉన్న కాలువ నీరు రోడ్డుపై నుంచినిత్యం ప్రవహిస్తున్నా పంచాయితీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవుని ప్రజలు విమరి శ్సస్తున్నారు. ఈ రోడ్డుపై వ్యాపారాలు చేసుకుంటున్న దుకాణదారులు రోడ్డుపై కంపునకు తమ దుకాణాల్లో కూర్చోలేని పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. నిత్యం ఇదే రోడ్డుపై నుంచి గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల కోసం మెటీరియల్ తీసుకువెళ్లే లారీలు తిరగడంతో ఈ రోడ్డు పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారయింది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు పరిస్థితి తీవ్రతను గుర్తించి పరిష్కారం చూపాలని పంచాయతీ ప్రజలు, స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు

# నెల్లిమర్లలో ఘనంగా ఎయిడ్స్ దీప స్మృత్యంజలి దినం కార్యక్రమం

నెల్లిమర్ల, మే 19 ప్రభాతవార్త :



నెల్లిమర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 41వ అంతర్జాతీయ ఎయిడ్స్ దీప స్మృత్యంజలి దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. సిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్‌కుమార్ లాల్వాణి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా నెల్లిమర్ల మెయిన్‌రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి, ఎయిడ్స్‌తో మరణించిన వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరు అండగా ఉండాలని వారి పట్ల ప్రేమ, సంఘీభావం తెలియజేసి వారి బాధను నయం చేద్దామనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పునీతా పద్మావతి, ఐసిటిసి కౌన్సిలర్ ఎం.తవుడు, స్టాఫ్ నర్స్ భారతి,మిమ్స్ జనరల్‌ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ రాంబాబు,చైతన్యభారతి ఎన్‌జిఓ ప్రతినిదులు దుర్గ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందెం రాయుళ్లకు జైలు శిక్ష

నెల్లిమర్ల, మే 19 ప్రభాతవార్త :

మండలంలోని జగ్గరాజుపేటలో కోడిపందాలు ఆడించిన ఏడుగురు నిందితులకు మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కోక్కరికి 50 రూపాయిల జరిమానా విధిస్తూ విజయనగరం ప్రత్యేక జెఎఫ్‌సిఎం (ఎక్సైజ్) కోర్టు మేజిస్ట్రేట్ ఎం.శ్రీనివాసరావు తీర్పు చెప్పారని నెల్లిమర్ల ఎస్ఐ రామగణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9వ తేదీన జగ్గరాజుపేటలో ఆకస్మికంగా దాడి జరిపి ఏడుగురు నిందితులను పట్టుకుని కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించామని ఆయన వివరించారు.

# ఎస్‌బిఐలో చోరీ

రామభద్రపురం, మే 19 ప్రభాతవార్త :




మండల కేంద్రంలో గత ఐదేళ్ళ నుంచి ఉన్న ఎబిఐ సేవా కేంద్రంలో బారీ చోరీ జరిగింది. ఆదివారం కేంద్రం నిర్వహకులు పి.వి సత్యారావు గమనించి చోరీపై స్థానిక ఎస్.ఐ జ్ఞానప్రసాద్‌కు సమాచారం అందించారు. వెంటనే ఎస్.ఐ సిబ్బందితో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. జిల్లా కేంద్రం క్లూస్ టీమ్‌కు సమాచారం అందించారు. క్లూస్ టీం వచ్చి చోరీ ఏ విధంగా జరిగిందో పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఈ మేరకు ఎస్.బి.ఐ నిర్వాహకులు పి.వి. సత్యారావు ఎస్.ఐకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం మధ్యాహ్నం కేంద్ర క్లోజ్ చేసి భోజన విరామానికి వెళ్ళడం జరిగిందని సాయంత్రం అనివార్య కారణా వల్ల కేంద్రం తెరవ లేక పోయామని అప్పటికే ఉనన క్లోజింగ్ బ్యాలెన్స్‌తో పాటు వేరే కేంద్రంకు ఇవ్వాల్సిన మొత్తం 40 వేలు కూడా చోరీ జరిగిందని ఎస్.ఐ తెలిపారు. షట్టర్ తెరవ లేక గ్రీల్స్ తాళం పగుల కొట్టి లోనికి ప్రవేశించి లోపల తలుపులు తెరచి ప్రవేశించి చోరీ చేశారని వివరించారు. ఏటీఎం కార్డులు కూడా ఉపయోగించి నగుదు తీసే ప్రయత్నం చేశారు. అయితే ఒక కార్డులో డబ్బు ఉన్నప్పటికీ పిన్ నెంబర్ ఇన్ కరెక్ట్ అవ్వడం ఇంతో కార్డు పిన్ నెంబర్ కరెక్ట్ అయినప్పటికీ నగదు నిల్వలు లేకపోవడంతో వాటి నుంచి నగదు డ్రా అవ్వలేదన్నారు. ఈ మేరకు ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# శ్రీకాకుళం వార్త



# వీరఘట్టంలో ఈదురు గాలుల బీభత్సం

## నేలకొరిగిన భారీ వృక్షాలు -విరిగిపోయిన విద్యుత్ స్తంభాలు -వర్షపు నీటితో నిండిన వీరఘట్టం హైస్కూల్ గ్రౌండ్

వీరఘట్టం, మే 19, (ప్రభాతవార్త)



మండలంలో ఆదివారం వీచిన ఈదురు గాలుల బీభత్సానికి మండలం అంతా అతలాకుతలంగా మారింది. మూడున్నర గంటల ప్రాంతంలో ఒక్కసారిగా పెద్ద ఎత్తున ఉరుములు, మెరుపులతో పాటు ఈదురు గాలులు రావటంతో పాటు, వర్షం కూడా భారీగా పడడంతో ప్రజలు బయభ్రాంతులకు గురయ్యారు. దీని కారణంగా మండలంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. ఎక్కడికక్కడే వైర్లు తెగిపోయి నేలన పడ్డాయి. ఎంపీడీవో కార్యాలయం వద్ద, పెట్రోల్ బంక్ విశాఖ డైరీ సమీపంతో పాటు, పలు చోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీని కారణంగా కొంతవరకు ట్రాఫిక్ అంతరం ఏర్పడింది. అయితే ఈ విషయం తెలుసుకున్న ఎస్సై ఫక్రుద్దీన్ తన సిబ్బందిని వెంటబెట్టుకొని కూలిన చెట్ల వద్దకు వెళ్లి వెనువెంటనే వాటిని తొలగించే ఏర్పాట్లు చేసారు. అంతేకాకుండా ఎక్కడ ఎటువంటి ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా నివారించగలిగారు. అలాగే కంబర, కంబరవలస, చిట్టపుడివలస, నడుకూరు, విక్రమపురం, వీరఘట్టం కిమ్మి తదితర గ్రామాల్లో అరటి చెట్లు గాలులకు విరిగి నేలమట్టమయ్యాయి. భారీగా కురిసిన వానతో పాటు వడగల్లు కూడా పడ్డాయి. ఈ వర్షం కారణంగా వీరఘట్టం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో భారీ ఎత్తున వర్షపు నీరు చేరడంతో చిన్నపాటి చెరువుగా మారిపోయింది. అలాగే పలు కాలువలలో వరసపు నీరు కారణంగా అందులో ఉన్న చెత్త బయటకు రావడంతో పరిసరాలంతా చెత్త చెదారంతో దర్శనమిస్తున్నాయి. విద్యుత్ స్తంభాలు ఎక్కడెక్కడ నేలకొరిగాయని తన సిబ్బంది ద్వారా సమాచారం తెలుసుకొని ఏఈ బాలాజీ మురళి వెనువెంటనే రంగంలోకి దిగి విద్యుత్ శాఖ పనులను దగ్గరుండి చేయిస్తున్నారు.


# ఘనంగా ప్రారంభమైన శ్రీ త్రినాధస్వాముల మహోత్సవాలు

కోటబొమ్మాళి, మే 19,ప్రభాతవార్త

మండలం చౌదరి కొత్తూరు గ్రామంలో శ్రీ త్రినాధస్వాములు మహోత్సవములు ఆదివారం ఆలయ ధర్మకర్త రొక్కం సూర్యప్రకాష్ దొర ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ త్రినాధస్వాముల మహోత్సవములు ఆదివారం నుంచి మంగళవారం వరకు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుగుతాయని ఈ గ్రామంతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై త్రినాధస్వాములను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరుపుకుంటారని సూర్యప్రకాష్ తెలిపారు. ఈ మూడు రోజులు రొక్కం ఆనందరావు, రొక్కం ప్రకాశరావు, రొక్కం జగన్నాధరావు, నక్క తాతమ్మ, నక్క తాతయ్య, రొక్కం శ్రీధర్ రొక్కం తిరుపతిరావు, రొక్కం శ్రీరాములు ఆర్థిక సహాయంలో వివిధ సాంస్కృతి కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని ఆయన తెలిపారు.

# తోపులాటలో గాయపడిన వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, మే 19, ప్రభాతవార్త



మండలం చిన్నవెంకటాపురం గ్రామంలో ఈనెల 16వతేదీన జరిగిన తోపులాటలో గాయపడిన తోట మల్లేష్ (60) విశాఖపట్నం కెజీహెచ్‌లో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడని టెక్కలి రూరల్ సీఐ సూర్యచంద్రమౌళి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఈనెల 16న మండలం చిన్నవెంకటాపురం గ్రామంలో ప్రతీ ఏడాదిలాగే ఈ సంవత్సరం పాతపట్నం అమ్మవారికి మొక్కులు చెల్లించడానికి గ్రామస్తులందరూ కోళ్ళు, మేకలు పట్టుకొని గుడివద్దకు చేరుకున్నారని, అయితే మృతుడు తోట మల్లేసు కోడి పట్టుకొని మొక్కు చెల్లించానికి ముందుకు రావడంతో ఇదే గ్రామానికి చెందిన పూతి లక్ష్మణరావు, పూతి భాను చందర్, పూతి కర్రెన్న, పూతి రమణ అనే నలుగురు ప్రతి సంవత్సరం మా కుటుంబమే కదా అమ్మవారికి ముందుగా మొక్కలు చెల్లించేది, ఇప్పుడు నువ్వేంటి అందరికంటే ముందు మొక్కు చెల్లించడానికి వచ్చావు అని మల్లేసును ప్రశ్నించారు. దీంతో మల్లేష్‌వైపు నుంచి ఐదుగురు వ్యక్తులు, పూతి దానమ్మ వైపు నలుగురు వ్యక్తులు ఒకరినొకరు తోసుకోవడంతో మల్లేష్ కిందిపడి గాయపడ్డాడు. గాయపడిన మల్లేసును కోటబొమ్మాళి సామాజిక అసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్సకోసం శ్రీకాకుళం రిమ్స్‌కు వైద్యులు తరలించారు. అక్కడి మల్లేష్ పరిస్థితి విషమించటంతో అక్కడనుంచి విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మల్లేష్ మృతి చెందాడని ఘర్షణ పై ఇరువర్గాల ఇచ్చిన పిర్యాదులుపై ఎస్ఐ కేసు నమాదు చేసి ధర్యాప్తు చేస్తున్నామన్నారు. అయితే ఈ సంఘటనలో ఏ రాజకీయ ప్రమేయం లేదని, ఇరు వర్గాల వారు ఒకే కులస్తులు, దగ్గరి బంధువులు ఒకే గ్రామానికి చెందిన వారని, వీరికి పాత రాజకీయ కక్షలు ఏమీ లేవని, అమ్మవారి మొక్కుబడి విషయంలో ఒకరినొకరు తోసుకోవడం వలన జరిగిన సంఘటనే తప్ప ఇందులో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదని సీఐ తెలిపారు.

## రిగ్గింగ్‌ను అపాడనే అక్కసుతోనే మాదవ తండ్రిపై దాడి ..

మండలం నిమ్మాడ పంచాయతీ చిన్న వెంకటాపురం (బూత్ నెంబర్ 288)లో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరుపున బూత్ ఏజెంటుగా దేవాది మాధవరావు ఉండి అక్కడ రిగ్గింగ్ జరగకుండా అపాడనే అక్కసుతో గ్రామంలో జరిగిన అమ్మవారి మొక్కుల చెల్లింపుల వారాలలో అచ్చెన్నాయుడు నేతృత్వంలో టీడీపీ నాయకులు మాదవ తండ్రి తోట మల్లేశ్వరరావుపై అతి దారుణంగా హత్యయత్నం చేయడంతో ఆయన మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచారని టెక్కలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ తెలిపారు. ఈ హత్యకు కారణమైన అచ్చెన్నాయుడు అనుచరులు భానుచంద్ర, పి.లక్ష్మణరావు రమణ, కర్రెన్న ఇతర ముద్దాయిలను వెంటనే అరెస్టు చేయాలని దువ్వాడ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# జబ్బవాపు వ్యాధి సోకిన పశువులు బ్రతకటం కష్టం : పశువైద్యాధికారి డా.కిరణ్‌కుమార్

కోటబొమ్మాళి, మే 19, ప్రభాతవార్త



జబ్బవాపు వ్యాధి బారిన పడిన పశువులు బ్రతకటం కష్టమని అందుకే ప్రతీ పాడి రైతు తమ పశువులకు ఉచిత జబ్బవాపు నివారణ టీకాలు తప్పని సరిగా వేయించుకోవాలని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. మండలంలోగల కురుడు పంచాయితీ పరిధిలోగల పాకివలస మెండపేట గ్రామాల్లో 114 పశువులకు ఆదివారం ఉచిత జబ్బవాపు వ్యాధి నివారణ టీకాలు వేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఈ టీకాలు షెడ్యూల్ ప్రకారం వేయడం జరుగుతున్నది కావున రైతులందరూ పశు వైద్య సిబ్బందికి సహకరించి తమ పశువులకు టీకాలు వేసుకునే బాధ్యతను తీసుకొని సరైన కాలంలో సక్రమంగా వేయించుకోవాలని వ్యాధులు రాకుండా నివారించుకుంటారని ఆయన కోరారు. ఈ వ్యాధి బారిన పడిన పశువులు ఎక్కువగా మరణిస్తుంటాయి. ఎక్కువగా మూడు మాసాల నుంచి ఏడు మాసాలు దూడలు ఈ వ్యాధి బారిన పడి 90శాతం దూడలు మృతిచెందుతాయి. ఈ వ్యాధి సోకిన పశువులు మేత ఆపడం, లేవలేకపోవడం ఎక్కువగా వెనుక కాళ్ల కండరాలలో గాలి చేరి, కణజాలము కుళ్లుతుంది. దీనివలన అధికంగా 104-105 డిగ్రీల జ్వరం వచ్చి చనిపోతుంటాయి. కావున పాడిరైతులు తమ పశువులను ఈ ఉచిత టీకాలు వేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ కె.ముకుందరావు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

సంతబొమ్మాళి, మే 19, ప్రభాతవార్త



మండల కేంద్రం సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990నాటి పదో తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఒకరినొకరు ఆత్మీయంగా ఆలింగనం చేసుకుంటూ ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలాగే ఇదే బ్యాచ్ లోచదివి అసువులు బాసిన వారికి ఘనంగా నివాళులు అర్పించారు. వివాహం, ఉద్యోగ, వ్యాపార రీత్యా వేరు వేరు ప్రదేశాలలో ఉంటున్న ఈ బ్యాచ్ మీట్స్ అంతా స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ అపూర్వ కలియకలో ఆనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అప్పటి ఉపాధ్యాయులు విద్యార్థుల ఆహ్వానం మేరకు హాజరై పూర్వ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాటి విద్యార్థులు అందర్నీ గుర్తుపెట్టుకొని, ఉపాధ్యాయులను ఆహ్వానించి సన్మానించడం చాలా ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు డా.అంగూరు రామారావు ఆధ్వర్యంలో అప్పటి ఉపాధ్యాయులు బి.శ్రీరామమూర్తి, ఎస్.అప్పలరాజు, డి.సూర్యనారాయణ మాస్టారులను ఘనంగా సన్మానించారు. అలాగే సి హెచ్ ధనుంజయ, ఎస్.షణ్ముఖరావు, టి.జనార్ధనరావులను కూడా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తాండస శ్రీనివాస్ రావు కుసుమూరు లక్ష్మణ రావు, సిర్ల లక్ష్మి నారాయణ, కర్రి అప్పన్న, బొడ్డ ధర్మారావు సాహుకార చిట్టిబాబుతో పాటు 30మంది విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

20-5pg10.qxd:20-5pg10.qxd 1/1/02 5:48 AM Page 1



# పంజాబ్‌పై హైదరాబాద్ విక్టరీ



## ఆఖరి మ్యాచ్‌లో సత్తా చూపిన ఆరెంజ్ ఆర్మీ

### 19.1 ఓవర్లలో 4 వికెట్ల తేడాతో విజయం

### పాయింట్ల పట్టికలో 2వ స్థానానికి ఎగబాకిన సన్ రైజర్స్

**ఢిల్లీ:** పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఆఖరి కీలక మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు విక్టరీ సాధించింది. పంజాబ్ నిర్దేశించిన 215 పరుగుల లక్ష్యాన్ని 4 వికెట్ల తేడాతో 19.1 ఓవర్లలో సన్ రైజర్స్ ఛేదించింది. రాహుల్ త్రిపాఠి 33 పరుగులతో మెరుపు ఆరంభాన్ని ఇవ్వగా, అభిషేక్ శర్మ 66 పరుగులతో అర్థ సెంచరీతో ఆ జోరును అలాగే కొనసాగించాడు. వీరిద్దరకూ వెనుదిరిగాక నితీశ్‌రెడ్డి 37 పరుగులు, హెన్రిచ్ క్లాసెన్ 42 పరుగులు చేసి సూపర్ ఇన్నింగ్స్‌తో ఫినిషింగ్ టచ్ ఇచ్చి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ గెలుపుతో సన్ రైజర్స్ హైదరాబాద్ పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి చేరుకుంది. హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో పరుగుల వరద పారే పిచ్‌పై ఆదివారం టాస్ గెలిచిన పంజాబ్ బ్యాటర్లు నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసి సన్ రైజర్స్ ముందు భారీ లక్ష్యాన్ని ఉంచారు. 215 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. అర్షదీప్ సింగ్ వేసిన ఇన్నింగ్స్ తొలి బంతికే ట్రావిస్ హెడ్ ఒక బంతితో ఒక్క పరుగు కూడా చేయకుండా క్లీన్ బౌల్డ్ అయ్యాడు. ఆ తర్వాత రాహుల్ త్రిపాఠి 18 బంతుల్లో 33 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో కాసేపు మెరుపులు మెరిపించాడు. అనంతరం దూకుడుగా ఆడే ప్రయత్నంలో హార్షల్ పటేల్ బౌలింగ్‌లో త్రిపాఠి వెను తిరగ్గా, క్రీజులోకి వచ్చిన నితీశ్‌రెడ్డి 25 బంతుల్లో 37 పరుగులు, ఒక ఫోర్, 3 సిక్స్‌లతో నలకడగా ఆడాడు. అదే సమయంలో మరో ఎండ్‌లో అభిషేక్ 28 బంతుల్లో 66 పరుగులు, 5 ఫోర్లు, 6 సిక్స్‌లతో బౌండరీల వర్షం కురిపించాడు. అభిషేక్ కొట్టుడుకు మ్యాచ్ త్వరగా ముగిసేలా కనిపించింది. ఆ సమయంలో పార్ట్ టైమ్ బౌలర్ శశాంక్ సింగ్ దెబ్బకొట్టాడు. ప్రమాదకర అభిషేక్ 28 బంతుల్లో 66 పరుగులకు పెవిలియన్ చేర్చాడు. అయినప్పటికీ పంజాబ్‌కు ఊరట దక్క లేదు. క్రీజులోకి వచ్చిన క్లాసెన్ 26 బంతుల్లో 42 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో అలరించాడు. అయితే పంజాబ్‌బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షల్ పటేల్ రెండు వికెట్లు పడగొట్టగా, హర్‌ప్రీత్ బ్రార్, శశాంక్ సింగ్ చెరో వికెట్‌ను తమ ఖాతాలో వేసుకున్నారు. చివర్లో సన్ రైజర్స్ 19.1ఓవర్లలో 6వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేధించింది. అంతకు ముందు పంజాబ్ ఓపెనర్లు ప్రభ్ సిమ్రాన్ సింగ్ 69 పరుగులతో అర్థ సెంచరీ బాదగా, అథర్వ తైడే 46 పరుగులతో వీరవిహారం చేశారు. వీరి బాదుడుతో పవర్ ప్లేలో పంజాబ్ వికెట్ పడకుండా 61 పరుగులు కొట్టింది. అయితే ప్రభ్ సిమ్రాన్, అథర్వ తైడే జోడీని 97 వద్ద నటరాజన్ విడదీయడంతో హైదరాబాద్ జట్టు ఊపిరి పీల్చుకుంది. ఆ కాసేపటికే ప్రభ్ సిమ్రాన్ స్పిన్నర్ వియస్కాంత్ ఓవర్లో భారీ సిక్సర్‌తో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం రీలే రసువో 49 పరుగుల బౌండరీలతో ఉప్పల్ స్టేడియాన్ని హోరెత్తించాడు. అయితే స్వల్ప వ్యవధిలో ప్రభ్ సిమ్రాన్, రసువోతో పాటు, 2 పరుగులు చేసిన శశాంక్ సింగ్, 2 పరుగులు చేసిన అశుతష్ శర్మలు ఔట్ కావడంతో పంజాబ్ స్కోరు నెమ్మదించింది. కానీ నితీశ్ వేసిన 20వ ఓవర్లో జితేశ్ శర్మ 32 పరుగులతో నాటౌట్‌గా పంజాబ్ స్కోర్ 200 దాటించాడు.

ఆట



## థాయ్‌లాండ్ ఓపెన్ టైటిల్ భారత్ కైవసం

**ఢిల్లీ:** థాయ్‌లాండ్ ఓపెన్ ఫైనల్‌లో టైటిల్‌ను భారత్ కైవసం చేసుకుంది. థాయ్‌లాండ్ ఓపెన్ పురుషుల డబుల్స్ ఈవెంట్ ఫైనల్‌లో భారత్ స్టార్ షట్లర్ల జోడీ టైటిల్‌ను ముద్దాడింది. భారత్ షట్లర్లు సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం ఆదివారం థాయ్‌లాండ్ ఓపెన్ ఫైనల్స్‌లో విజయం సాధించారు. చైనీస్ జోడీ చెన్ బో యంగ్-లి యూతో జరిగిన థాయ్‌లాండ్ ఓపెన్ ఫైనల్స్‌లో సాత్విక్-చిరాగ్ జంట 21-15, 21-15 తేడాతో వరుస సెట్లలో అలవోకగా నెగ్గారు.

## భారత్ స్టార్ బాక్సర్ నిఖత్‌కు పసిడి పతకం



**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు ముందు భారత్ స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్, మీనాక్షి పసిడి పతకంతో మెరిశారు. ఎలోర్డా బాక్సింగ్ టోర్నీలో మహిళల విభాగంలో నిఖత్ తోపాటు, మీనాక్షి టైటిళ్లతో తళుక్కుమన్నారు. ఆస్తానాలో జరిగిన మహిళల 52 కిలోల ఫైనల్ బౌట్‌లో నిఖత్ జరీన్ 5-0తో కజకిస్థాన్‌కు చెందిన జాజిర ఉర్రబయేవాపై అద్భుత విజయం సాధించింది. ఆది నుండే తనదైన దూకుడు ప్రదర్శించిన ఈ ఇందూరు బాక్సర్ ప్రత్యర్థికి ఎక్కడా అవకాశం ఇవ్వకుండా ముందుకు సాగింది. పదునైన పంచల్‌లకు తోడు, జాబ్స్, హుక్స్‌తో రౌండ్ రౌండ్‌కు తన ఆధిక్యాన్ని పెంచుకుంటూ పోయింది. మరోవైపు 48 కిలోల తుది పోరులో మీనాక్షి 4-1తో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన రమనోవా సైదాహోన్‌పై గెలిచి పసిడి పతాకాన్ని ఖాతాలో వేసుకుంది. మిగిలిన బౌట్లలో 50 కిలోల విభాగంలో అనామిక, 60 కిలోల విభాగంలో మనీశ రజత పతకాలు సాధించారు. యైఫబాసింగ్, అభిషేక్, విశాల్, గౌరవ్ చాహాన్, సోను మంజు, షలకసింగ్, మోనిక కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. దీంతో భారత్ మొత్తంగా 12 పతకాలతో టోర్నీని ఘనంగా ముగించింది.

## ఫస్ట్ బ్యాచ్ 25న న్యూయార్క్ పయనం?

### మిగిలిన వారు ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్ తర్వాతే

# టి20 వరల్డ్ కప్‌కు టీమిండియా రెడీ



ఢిల్లీ: ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ 20 వరల్డ్ కప్-2024 టోర్నీ కోసం టీమిండియా సిద్ధమవుతోంది. జూన్ 2వ తేదీన ప్రారంభం అవుతున్న ఈ వరల్డ్ కప్ టోర్నీ 30 వరకూ అమెరికా, న్యూజిలాండ్‌లలో జరగనుంది. ఈ నేపథ్యంలో టీ 20 ప్రపంచ కప్ దగ్గర పడుతున్నందున ఇప్పటికే జట్లన్నీ తమ ప్రయాణానికి సంబంధించిన ఏర్పాట్లను చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా టీమిండియా జట్టు కూడా బయల్దేరేందుకు న్యూయార్క్ వెళ్లే ఏర్పాట్లలో తలమునకలై ఉంది. అయితే ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)-2024, సీజను 17 తుది దశకు చేరుకున్న పరిస్థితుల్లో టీమిండియా ప్లేయర్లు అందరూ ఒకే సారి వరల్డ్ కప్ వేదిక అయిన అమెరికా న్యూయార్క్ వెళ్లడం లేదు. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఎలిమినేట్ అయిన జట్లలోని టీ 20 వరల్డ్ కప్ టోర్నీకి ఎంపికైన ప్లేయర్లు మాత్రమే ఈ నెల 25వ తేదీన న్యూయార్క్ వెళ్లేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. మిగిలిన వారంతా ఈ నెల 26వ తేదీన ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్ మ్యాచ్ ఆడిన తర్వాత బయలు దేరనున్నారు. వాస్తవానికి ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించని జట్లలోని ఆటగాళ్లు ఈ నెల 21వ తేదీన న్యూయార్క్ వెళ్లాల్సి ఉంది. అయితే వారి ప్రయాణ షెడ్యూల్‌లో మార్పులు జరగడం వల్ల ఈ నెల 25న మొదటి బ్యాచ్ వెళుతోంది. వీరిలో కెప్టెన్ రోహిత్ శర్మ, హార్థిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్, అక్షర్ పటేల్, అర్షదీప్ సింగ్ తదితర కొంత మంది ప్లేయర్లు తమ సహాయక సిబ్బందతో కలిసి ఈ నెల 25న న్యూయార్క్‌కు బయలు దేరనున్నారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఫైనల్లో పాల్గొన్న జట్లలోని ప్లేయర్లు మాత్రం ఇక్కడే ఉండి ఈ నెల 27న న్యూయార్క్‌కు వెళ్లనున్నారు. అలాగే బంగ్లాదేశ్‌తో సన్నాహక మ్యాచ్‌కు ముందుకు కనీసం మూడు నుండి నాలుగు నాణ్యమైన నెట్ సెషన్లు జరగనున్నాయి. కాగా ఈ టోర్నీలో 20 దేశాలు తలపడనున్నాయి. ఈ 20 జట్లను నాలుగు గ్రూపులుగా విభజించి లీగ్ మ్యాచ్‌లను నిర్వహించనున్నారు. యూఎస్ఏ, కెనడా, యుగానా దేశాల జట్లు ఈ టీ 20 వరల్డ్ కప్ టోర్నీలో ఆడటం ఇదే మొదటి సారి. జూన్ 2 నుండి 30 తేదీ వరకూ టోర్నీ జరగనుంది. జూన్ 5న న్యూయార్క్ వేదికగా ఐర్లాండ్‌తో టీమిండియా తమ మొదటి మ్యాచ్ ఆడనుంది. ఆ తర్వాత జూన్ 9న జరిగే మ్యాచ్‌లో టీమిండియా పాకిస్థాన్‌తో ఢీ కొట్ట నుంది. ఇక భారత్ జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), హార్థిక్ పాండ్య (వైస్ కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ షమీ, సిరాజ్ ఉన్నారు.

# వాణిజ్యం

# మధ్యస్థాయి టెక్ కంపెనీలకు కష్టాలే..

**ముంబై, మే 19:** ఐటి రంగంలోని కంపెనీల భవితవ్యం పూర్తిగా మారిపోయింది. వ్యాపార మందగమనంతో పాటు మారిన క్లైయింట్ల ధోరణితో మధ్యస్థాయి టెక్ సేవల కంపెనీలకు కష్టాలు మొదలయ్యాయి. దీంతో ఆ సంస్థలో పనిచేస్తు న్న టెక్కీలు తమ ఉద్యోగ భద్రతపై ఆందోళన చెందుతున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మిడ్-టైర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీలు తమ రంగంలోని పెద్దసంస్థల కంటే ఎక్కువ నష్టాన్ని చవిచూశాయి. వాస్తవానికి సంఖ్యను తగ్గించుకుంటారు. ఇది తరచుగా పెద్ద ఐటి కంపెనీలకు సానుకూలంగా మారుతుంటుంది. ఇక్కడ కంపెనీలకు-క్లయింట్లకు మెరుగైన ధరలకు డీల్ చేసుకునేందుకు వెసులుబాటు కల్పిస్తుంది. ఇదే క్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఏఐ వంటి సాంకేతికతలపై ఖర్చు చేయడం వల్ల తక్కువ నిధులు కలిగి ఉంటే చిన్న కంపెనీలకు, అదనపు ఖర్చులకు దారితీశాయని నిపుణులుఅంటున్నారు. ప్రస్తుతం మిడ్‌టైర్ కేటగిరీకిందకు వచ్చే ఐటి సేవల కంపెనీలను



క్లయింట్లు వెండర్ కన్సాలిడేషన్ డీల్‌లు ఈ కంపెనీలు రాబడి వృద్ధిలో క్షీణతకు దారితీశాయి. దీనికి తోడు కీలక మార్కెట్లలో అనిశ్చిత స్థూల ఆర్థిక పరిస్థితుల కారణంగా క్లయింట్లు తక్కువ టెక్ ఖర్చు చేయడం గతకొన్ని త్రైమాసికాలుగా ఐటి కంపెనీలకు ఇబ్బందులను పెడుతోంది. పెద్ద కంపెనీలు తమ వెండర్లను తగ్గించిన సమయంలో మిడ్-టైర్ కంపెనీలపై భారం పడింది. ఇది పరోక్షంగా మార్జిన్‌లపై ఒత్తిడి తెచ్చింది. వాస్తవానికి ఐటి పరిశ్రమలో విక్రేత కన్సాలిడేషన్ ఒప్పందాల్లో క్లయింట్‌లు సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి సరఫరాదారుల పరిశీలిస్తే, ఎల్‌టిఐమైండ్‌ట్రీ, పెర్సి స్టెంట్ సిస్టమ్స్, ఎల్అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్, కోఫోర్జ్, కెపిఐటి టెక్నాలజీస్ ఉన్నాయి. ఈ కేటగిరీ లోని కంపెనీలుప్రధానంగా తమ వ్యాపారంలో కీలకమైన క్లయింట్లపైనే ఆధార పడతాయని అన్నారు. అందువల్ల తమ ఖాతాదారులకు ఏదైనా జరిగితే వాటి వ్యాపారం పూర్తిగా దెబ్బతింటుంది. పెద్దకంపెనీలు తమ వెండార్లను తగ్గించినప్పుడల్లా మధ్యస్థాయి కంపెనీలు ఎక్కువగా నష్టపోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో కంపెనీలు పునరుద్ధరణ చర్యలుచేపట్టి ఉద్యోగుల సంఖ్యలను, ఖర్చులను మదింపు చేసుకుంటుంటాయి. 2024 ఆర్థికసంవత్సరంలోచాలా మధ్యస్థాయి కంపెనీల ఆదాయ వృద్ధి భారీగా తగ్గినట్లు ఇటీవల కంపెనీల ఫలితాలు వెల్లడించాయి.

# ఆన్‌లైన్ బీమా ప్లాట్‌ఫామ్‌ల చీటింగ్

**న్యూఢిల్లీ, మే 19:** ఆన్‌లైన్ బీమా ప్లాట్‌ఫామ్‌లు పాలసీ సమయంలో మోసపూరిత పద్ధతులను విస్తృతంగా ఉపయోగిస్తున్నట్లు సర్వేలో వెల్లడైంది. దేశవ్యాప్తంగా 309 జిల్లాల్లో 36వేల మంది పాలసీదారులు ఈ సర్వేలో పాల్గొన్నారని సంస్థ తెలిపింది. ఇందులో 66 శాతం మంది పురుషులు కాగా, 34 శాతం మంది మహిళలు ఉన్నట్లు చెప్పింది. 49శాతం మంది టైర్ 1 సిటీ నుంచి 24శాతం మంది టైర్ 2 సిటీ, 27శాతం మంది టైర్ 3, 4 గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు సర్వేలో పాల్గొన్నట్లు తెలియచేసింది. వివరాలు కోరుతున్నాయి. ఆ సమాచారాన్ని దుర్వినియోగం చేస్తున్నాయి. 'జీవిత బీమా, ఆరోగ్య బీమా, మోటారు, ఆస్తి వంటి బీమా పాలసీను అమ్మేప్పుడు పాలసీదారులకు ఏజెంట్లు పూర్తి వివరాలు తెలియచేయడం లేదు. తమ టార్గెట్లు చేరుకోవాలనే ప్రయత్నంలో ఎక్కువ ఇన్సెంటివ్ ఉన్న వాటికే ఏజెంట్లు ప్రాధాన్యం ఇస్తున్నారు. అందులోని పరిమితులు, నిబంధనలను చెప్పడంలేదు. పాలసీదారులు కూడా ఆ 'టర్మ్స్ అండ్ కండిషన్' పత్రాలను పూర్తిగా చదవకుండానే పూర్తిగా ఏజెంట్‌ను నమ్మి బీమా తీసుకుంటున్నారు.





సర్వేలోని వివరాల ప్రకారం ఆన్‌లైన్ బీమాను కొనుగోలు చేసిన 61శాతం మంది 'సబ్‌స్క్రిప్షన్ ట్రాప్'లో పడుతున్నారు. తర్వాత తమ పాలసీని రద్దు చేసుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. 86శాతం బీమా ప్లాట్‌ఫారమ్‌లు తరచూ 'నగ్గింగ్' విధానాన్ని ఉపయోగిస్తున్నాయి. పాలసీని రద్దు చేయడానికి ప్రయత్నిస్తున్నప్పుడు సరైన పరిష్కారం చూపకుండా సందేశాలతో సమాధానమిస్తున్నాయి. 57శాతం మంది పాలసీదారుల నుంచి ఆన్‌లైన్ బీమా ప్లాట్‌ఫామ్‌లు అనవసరమైన వ్యక్తిగత ఏదైనా ఒక పాలసీ పరిమిత కాలంలో మాత్రమే అందుబాటులో ఉంటుందని వినియోగదారులకు తప్పుడు సమాచారం ఇస్తూ లేని అత్యవసరాన్ని సృష్టిస్తున్నారు' అని కూడా తెలిపింది. ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో బీమారెన్యువల్,రద్దుకు సంబంధించిన ఫిర్యాదులు అధికమవుతున్నాయని నివేదిక తెలిపింది. గత 9 నెలల్లో ఆన్‌లైన్ బీమా ప్లాట్‌ఫామ్‌లపై మిస్ సెల్లింగ్, మానిప్యులేటివ్ సెల్లింగ్ ఫిర్యాదులు ఎక్కువయ్యాయని సర్వే ద్వారా తెలిసింది.

# జూన్ నుంచి బ్రైట్‌కామ్ ట్రేడింగ్ బంద్..

**ముంబై, మే 19:** ఇటీవలకాలంలో స్టాక్‌మార్కెట్లోలోని ఇన్వెస్టర్లకు మోసాల నుంచి కాపాడేందుకు నియంత్రణ సంస్థలు కృషి చేస్తున్నాయి. ఈ క్రమంలో నిబంధనలు పాటించని కంపెనీలపై తమ కఠిన వైఖరిని కొనసాగిస్తున్నాయి. అయితే ఇవి కొంత మంది ఇన్వెస్టర్లను కష్టాల్లోని నెట్టేస్తున్నాయి. వాస్తవానికి నేషనల్ స్టాక్ ఎక్ఛేంజీ బ్రైట్‌కామ్ గ్రూప్ షేర్లను జెడ్ కేటగిరీ కిందకు చేర్చింది. అలాగే జూన్ 14 నుంచి కంపెనీ షేర్లలో ట్రేడింగ్ నిలిపివేస్తున్నట్లు ఎన్ఎస్ఇ ప్రకటించింది. అయితే 15 రోజుల తర్వాత ట్రేడింగ్ పునరుద్ధరించబడుతుందని వెల్లడించినప్పటికీ అవి జెడ్ కేటగిరీ కింద జరుగుతాయని పేర్కొంది. దీంతో కంపెనీ షేర్లు కేవలం వారంలో ఒక్కరోజు చొప్పున తర్వాత 6 నెలల పాటు ట్రేడింగ్ కొనసాగించనున్నాయి. వాస్తవానికి కంపెనీ ఎన్ఎస్ఇ రూల్స్ ప్రకారం వరుసగా రెండు త్రైమాసికాల్లో తమ ఆర్థిక ఫలితాలను ప్రకటించడంలో ఫెయిల్ కావడంతో కఠిన చర్యలు వచ్చాయి. ఇదే క్రమంలో కంపెనీ ప్రమోటర్ సురేష్ రెడ్డి షేర్ల అలాట్‌మెంట్ కేసులో ఉన్న తరుణంలో గందరగోళ పరిస్థితులు కంపెనీలో కొనసాగుతున్నాయి. దీంతో కంపెనీలో షేర్లు కలిగి ఉన్న దాదాపు 5.7 లక్షల మంది రిటైల్ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడి విలువను రోజురోజుకూకోల్పోతున్నారు. ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో ప్రస్తుతం షేర్ లోయర్ సర్క్యూట్ తాకుతూ ఇన్వెస్టర్ల సంపదను క్షీణింపజేస్తోంది. ఈ తరుణంలో ఎన్ఎస్ఇ చర్యల తర్వాత త్రైమాసిక ఫలితాలకు సంబంధించి బ్రైట్‌కామ్ గ్రూప్ ఒక వివరణను విడుదల చేసింది. జూన్ 11 నాటికి 2023-24 ఆర్థిక సంవత్సరం రెండవ, మూడవ త్రైమాసికానికి సంబంధించిన ఫలితాలను ప్రకటించేందుకు కృషి చేస్తున్నట్లు బ్రైట్‌కామ్ గ్రూప్ స్టాక్ ఎక్ఛేంజీలకు వివరణ ఇచ్చింది. దీనికోసం తమ బృందం శ్రద్ధగా పనిచేస్తోందని వెల్లడించింది. ఈ టైమ్‌లైన్‌లకు కట్టుబడి ఉండడం ద్వారా





ట్రేడింగ్ సస్పెన్షన్ నుంచి తప్పించుకోగలమనే నమ్మకం తమకు ఉందని గ్రూప్ తెలిపింది. వాస్తవానికి ఆగస్టు 2023లో బ్రైట్‌కామ్ గ్రూప్‌పై సెబి కఠినంగా వ్యవహరించింది. ఆ తర్వాత గ్రూప్ ఛైర్మన్ సురేష్ రెడ్డి, సిఎఫ్‌వో నారాయణ్‌రాజులను పదవుల నుంచి తొలగించారు. అదే సమయంలో బ్రైట్‌కామ్ గ్రూప్‌పై చర్యను సడలించడానికి సెబి నిరాకరించింది.

# స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కేంద్రం అలర్ట్

**ముంబై, మే 19:** దేశంలోని స్మార్ట్‌ఫోన్ యూజర్లకు ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ (సిఇఆర్టి-ఇన్) హెచ్చరిక జారీచేసింది. ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టంలోని లోపాల కారణంగా మీ ఫోన్ హ్యాకింగ్‌కు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొంది. ఈ లోపాలను ఆధారంగా చేసుకుని హ్యాకర్లు చాలా సులభంగా మీ ఫోన్‌ను తమ కంట్రోల్‌లోకి తీసుకోవచ్చని, ఫోన్‌లోని మీ వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించే అవకాశం ఉందని చెప్పింది. దీనిని అడ్డుకోవడానికి ఇండియన్ స్మార్ట్ ఆండ్రాయిడ్ యూజర్ల కోసం అప్‌డేట్ వెర్షన్‌ను రిలీజ్ చేసినట్లు తెలిపింది. వెంటనే మీ ఆండ్రాయిడ్ ఫోన్‌ను అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. దేశంలో చాలా వరకు స్మార్ట్‌ఫోన్లు ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌తోనే పని చేస్తున్నాయని సిఇఆర్టిఇన్ పేర్కొంది. ఇప్పటికే పాతవెర్షన్‌లోనే ఉన్న స్మార్ట్ ఫోన్లలోని హ్యాకర్లు సులభంగా ప్రవేశిస్తారని, యూజర్‌కు కోసం అప్ డేట్ వెర్షన్‌ను రిలీజ్ చేసినట్లు తెలిపింది. వెంటనే మీ ఆండ్రాయిడ్ ఫోన్‌ను అప్ డేట్ చేసుకోవాలని సూచించింది. దేశంలో చాలా వరకు స్మార్ట్‌ఫోన్లు ఆండ్రా



యిడ్ ఆపరేటింగ్ సిస్టమ్‌లోనే పని చేస్తున్నాయని సిఇఆర్టి-ఇన్ పేర్కొంది. ఇప్పటికే పాత వెర్షన్‌లోనే ఉన్న స్మార్ట్ ఫోన్‌లలోకి హ్యాకర్లు సులభంగా ప్రవేశిస్తారని, యూజర్‌కు తెలియకుండానే అందులోని విలువైన సమాచారాన్ని తస్కరిస్తారని చెప్పింది. ఫోటోలు, యూపీఐ వివరాలు, ఇతరత్రా సమాచారం దొంగిలించవచ్చని వివరించింది. ఆండ్రాయిడ్‌ఆపరేటింగ్ సిస్టంలోని పలు లోపాలను తాజాగా గుర్తించినట్లు తెలిపింది. ఇవి ఆండ్రాయిడ్ యూజర్ల ప్రైవసీకి ముప్పుగా పరిణమిస్తాయని చెప్పింది. అంతేకాకుండా హానికరమైన సాఫ్ట్‌వేర్‌ను మీ ఫోన్‌లో ఇన్ స్టాల్ చేసే అవకాశమూ లేకపోలేదని హెచ్చరించింది. ఆండ్రాయిడ్ 12, ఆండ్రాయిడ్ 12ఎల్, ఆండ్రాయిడ్ 13, ఆండ్రాయిడ్ 14 ఈ వెర్షన్లు వాడుతున్న స్మార్ట్‌ఫోన్ యూజర్లు అప్రమత్తంగా ఉండాలని, లేటెస్ట్ వెర్షన్‌తో అప్ డేట్ చేసుకోవాలని సిఇఆర్టి-ఇన్ సూచించింది.

# అనుభవం కంటే ఏఐ నైపుణ్యాలే మేలంటున్న బాస్‌లు

**ముంబై, మే 19:** భారత్‌లో దాదాపు 80శాతం కంపెనీల నాయకులు అను భవం కంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) నైపుణ్యాలు కలిగిన అభ్యర్థులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఒక నివే దిక పేర్కొంది. కంపెనీల ఉత్పా దకత, సామర్థ్యాలను పెంచడానికి జనరేటివ్ ఏఐ ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నట్లు వర్క్ ట్రెండ్ ఇండెక్స్ నివేదిక వెల్లడించింది. దాదాపు 75శాతం మంది భారతీయ కంపెనీల బాస్‌లు ఏఐ నైపుణ్యాలు లేని ప్రతిభావంతులను నియమించుకోవడానికి ఇష్టపడట్లేదు. అయితే ఇది గ్లోబల్‌గా చూసుకుంటే 66శాతం సగటు కంటే ఎక్కువగానే ఉందని డేటా తెలిపింది. 31 దేశాల్లోని 31వేల మంది వ్యక్తులు, లింక్డ్ఇన్‌లో లేబర్, హైరింగ్ ట్రెండ్‌ల పరిశో ధన సర్వే ఆధారంగా ఈ నివేదిక వచ్చింది. భారత్‌లో 92శాతం మంది నాలెడ్జ్ వర్కర్లు పనిలో ఏఐని





ఉపయోగిస్తుండగా, గ్లోబల్ వర్కర్లలో 75శాతం మంది మాత్రమే పనిలో ఏఐని వాడుతున్నారు. వర్క్ ట్రెండ్ ఇండెక్స్ నుంచి డేటా ప్రకారం, అన్ని పనుల్లో ఏఐ స్వీకరణ వేగవంతం అయింది. 2023 చివరి నాటికి, లింక్డ్ఇన్ సభ్యులలో వారి ప్రొఫైల్‌లకు కోపైలెట్, చాట్‌జిపిటి వంటి ఏఐ నైపుణ్యాలను జోడించడం ప్రపంచ వ్యాప్తంగా 142 రెట్లు పెరిగింది. అదే సమయంలో నాన్-టెక్నికల్ ప్రొఫెషనల్ తమ ఏఐ సామర్థ్యాలను పెంచుకోవడానికి లింక్డ్ఇన్ లెర్నింగ్ కోర్సులను ఉపయోగించడం 160 శాతం పెరిగింది. అభ్యర్థులు తమ సాధారణ స్కిల్స్‌తో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నైపుణ్యాలు కలిగి ఉన్నట్లయితే వేగంగా ఉద్యోగాలు పొందడానికి అవకాశం ఉందని నివేదిక తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.